తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292 పేజీలు : 10+4 వెల : 6.50




## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్

ఫిర్యాదు చేసేందుకు
**https://cms.rbi.org.in**
సందర్శించండి

## ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం

ఆర్‌బీఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థలో పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బీఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు

ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలా ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి

మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి అన్ని ఫిర్యాదులు విచారించబడతాయి

ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

**14448** కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.

మా యొక్క సమయాలు: జాతీయ సెలవు రోజులలో తప్ప వారంలో పని రోజులలో:
- ఉ 8:00 నుండి రా 10:00 వరకు, ఆంగ్లం మరియు హిందీ కోసం
- ఉ 9:30 నుండి సా 5:15 వరకు, 10 ప్రాంతీయ భాషల కోసం (అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబీ, తమిళం మరియు తెలుగు)




జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** సందర్శించండి/
అభిప్రాయాలను తెలియజేయడానికి **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి



మంగళవారం ఒడిశాలో జెండా ఊపి కొత్త 3 కొత్త రైళ్లను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# రాష్ట్ర తలరాత మార్చే ఎన్నికలు

≫ రోజులు వస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.400లకు గ్యాస్‌సిలిండర్, 18 యేండ్లు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెల నెల రూ.3 వేలు, రైతుబంధు రూ.16 వేలు, కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. అలాగే రూ.2వేల ఉన్న పెన్షన్‌ను దశల వారిగా రూ.5 వేలకు పెంచడం జరుగుతుందన్నారు. దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గత ఉప ఎన్నికల్లో మోసపూరిత మాటలు చెప్పి చేత గానీ హామీలు ఇచ్చి గెలిచారని పేర్కొన్నారు. రఘునందన్‌రావు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. బహిరంగ సభలో దుబ్బాక అభ ్యర్థి ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మార్పంటూ మభ్యపెడుతున్న కాంగ్రెస్

≫ పార్టీతీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఇక్కడి మెట్టప్రాంతానికి సాగునీటితో పాటు ఇరవైనాలుగు గంటల విద్యుత్‌ను అందించిన కెసిఆర్‌ను కాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టితే ఇక్కడ ప్రజలు ఆగ కావడం పక్కా అని ప్రజలను హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆరు సూత్రాల గ్యారంటీ పథకం అంటూ అమాయక ప్రజలను నట్టేట ముంచేందుకు పన్నాగం పన్నిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలను గంగలో కలపడం ఖాయమని మంపడిపడ్డారు.గత కొద్ది కాలం క్రితం ఇలాగే మోసపోయిన కర్యాణటక రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ముంచిన తీరును ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కర్ణాటక రాష్ట్రంలో దగా పడిన ప్రజలకు కేవలం నాలుగుగంటల కరెంట్‌ను మాత్రమే ఇస్తూ మోసం చేసి అక్కడి రైతాంగం ఉసురు పోసుకుంటున్నారని హరీష్‌రావు మండిపడ్డారు.ఇలాంటి పరిస్థితిని తెలంగాణలో రాకుండా చూసుకోవాల్సి న బాధ్యత ఇక్కడి ప్రజలపైనే ఉందన్నారు.అలాగే రైతాంత శ్రేయస్సు కోసం కెసిఆర్ రూపొందించిన ధరణి పోర్టల్‌ను కాంగ్రెస్ పార్టీ బంగాళాఖాతంలో వేసి భూమాత అనేదాన్ని తీసుకువస్తామని ప్రకటిస్తున్నారని దీంతో అన్నదాతలు ఆగం కాక తప్పదని హెచ్చరించారు.ధరణిని తీసేస్తే ఇక రైతులను ప్రజలను మింగే రాబంధులు వచ్చి పీక్కుతింటాయని తహసీల్ వ్యవస్థ తీరును చెపుతూ వివరించారు.దీంతో రైతుబంధుకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతాయని హరీష్‌రావు ప్రజలను హెచ్చరించారు.ఈ సందర్భంగా ముందుగా రోడ్‌షో పూర్తి చేసుకున్న హరీష్‌రావు కోహెడ రోడ్‌షో అనంతరం కార్నర్ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రమంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించేలా ఉన్న తప్పుడు ప్రచారంపై నిప్పులు చెరిగారు.కాంగ్రెస్ అభ్యర్థి కరీంనగర్‌లో పోటీ చేసి ఓటమి చెందాడని అక్కడ స్థానికంగా చెల్లని నాణెం ఇక్కడ ఎలా చెల్లుతుందని హరీష్‌రావు ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్‌తో పాటు పార్టీ ఇంచార్జి ఇనుగాల పెద్దిరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఇక అక్కన్నపేట మండలానికి చెందిన విషయంలో మాట్లాడుతూ మండలంలోని మెజార్టీ సాధించిన మండలంలో ఇక్కడి ప్రజల కోరిక మేరకు ఇక్కడ నుండి అక్కన్నపేట మండలాన్ని తాను దత్తత తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటిసి భూక్య మంగశ్రీనివాస్,మాజీ జడ్పీటిసిసభ్యులు మాలోతు భీలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల కుప్పలా తెలంగాణం

≫ ధరలు తగ్గించినా కేసీఆర్ పెట్రోల్ మీద వ్యాట్ తగ్గించకుండా బీజేపిపై బురద జల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బనం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్దిని విపక్ష నేతలు సైతం కొనియాడుతున్నారని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో దేశ ఆర్ధిక వ్యవస్థ దెబ్బ తినకుండా భవిష్యత్తులో రాష్ట్రాలపై భారం పడకుండా కేంద్రం ప్రభుత్వాన్ని నడిపిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పాలసీ వల్ల హైదరాబాద్‌కు మంచి కంపెనీలు వస్తున్నాయని రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే బీజేపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. హైదరాబాద్ నీళ్ళు, నిధులు, నియామకాలే ప్రధాన అంశంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పాటు అయినా తెలంగాణ ఇప్పుడుపూర్తిగా రుణాల మయమ యింది. తెలంగాణాలో ఆర్థిక వ్యవస్థ సరిగా లేదని రాబోయే తరాల ప్రజలపై రుణభారం మోపుతున్నారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గొప్పదిగా చెబుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతున్నాయని తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన దళిత బందుపథకం ఎంతో గొప్పదని చెప్పారు. అధికారంలోకి రాగానే దళిత వ్యక్తిని సీఎం చేస్తానన్నారు. చేయలేదు ఎస్సీ అయినా తాడికొండ రాజయ్యను డిప్యూటి సీఎం చేసి ఎంతో గొప్పగా చెప్పారని ఆ పదవి నుంచి ఆరు నెలల్లోనే ఆయనను తొలగించారన్నారు. రూ. 3,3వందల కోట్లు బీసీల అభివృద్ధి కోసం వినియోగిస్తామని చెప్పి కేవలం రూ.77కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఆ నిధులన్ని ఎందుకోసం వాడారో తెలియదన్నారు. తెలంగాణలో 11 యూనివర్సిటీల పరిధిలో 2వేల పోస్టులు కాలీగా ఉన్నాయని దేశ వ్యాప్తంగా 72 శాతం అక్షరాస్యత ఉంటే తెలంగాణలో 68శాతం ఉందన్నారు. జాతీయ సగటు కన్నా ఇది తక్కువే అని తెలంగాణ ప్రభుత్వం విద్యకు సరియైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని పేర్కొన్నారు.రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నిరుద్యోగ బృతి ఇస్తామని అలాగే వదిలేశారన్నారు. అనంతరం జూబ్లిహిల్స్ నియోజక వర్గం బీజేపి అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించేందుకు నియోజకవర్గంలో పర్యటించారు.

# ప్రధాని మోడీ 25,26,27 తేదీల్లో తెలంగాణ పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్21:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రదానమంత్రి నరేంద్రమోడీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 25న మహేశ్వరం,కామారెడ్డి సభల్లో పాల్గొననున్నారు. 26న తూప్రాన్,నిర్మల్, 27న మహబూబాబాద్,కరీంనగర్ ప్రచార సభల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో జరిగే రోడ్‌షోకు హాజరవుతారు. ప్రధాని మోడీతో ప్రచార సభల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారని బిజెపి వర్గాలు తెలిపాయి.

# నేడు సూర్యాపేటలో మాయావతి ప్రచారం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) అధినేత్రి మాయావతి ప్రచారంలో పాల్గొననున్నారు. నేడు(బుధవారం) సూర్యాపేటలో పర్యటించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. నేడు మధ్యాహ్నం సూర్యాపేటకు చేరుకొని సాయంత్రం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఎస్‌పీ 111 స్థానాలకు పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్‌పీ పోటీ చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారంలో మాయావతి పాల్గొనలేదు. అయితే ప్రచారానికి మరో వారం రోజులే సమయం ఉండటంతో రాష్ట్రంలో పర్యటించాలని మాయావతిని తెలంగాణ పార్టీ నేతలు కోరడంతో నేడు సూర్యాపేటలో జరిగే ప్రచారంలో పాల్గొనడానికి అంగీకరించినట్టు తెలిసింది.

# ప్రాణం ఉండగా మోటార్లకు మీటర్లు పెట్టం

≫ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కూడా జాప్యం చేయగా తీవ్ర స్థాయిలో ఉద్యమించి తెలంగాణను సాధించుకుని పదేళ్ల కాలంలో అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రభాగంలో నిలిపామన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో సమర్ధవంతమైన వ్యక్తులకు అభివృద్ధి చేసిన అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని, రాయేదో రత్నమేదో గుర్తించాలని ఆయన సూచించారు. పార్టీల చరిత్ర వైఖరిని పరిశీలించి ఏది న్యాయమో ఆలోచించి ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అభ్యర్థుల గుణగణాలను కూడా పరిశీలించాలన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యను అధిగమించామని 1100 యూనిట్లు కలిగిన తలసరి విద్యుత్‌ను 2200 యూనిట్లకు పెంచుకున్నామన్నారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల గురించి కాంగ్రెస్ నాయకులు ఏనాడూ ఆలోచించలేదన్నారు. పైగా రైతుబంధును నిలిపివేయాలంటూ మోకాలడ్డుతున్న కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రైతులు చిరునవ్వుతో ఉన్నారన్నారు. మేథోమథనం చేసి రాష్ట్రాన్ని బాగు చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నీటి తీరువాను రద్దు చేశామన్నారు. ఏడాదిలో పది నెలల పాటు కాలువలు నిండుగా పారుతున్నాయన్నారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ దారిన పడుతుంటే మోకాలడ్డే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ప్రజలంతా అవస్థల పాలవుతారన్నారు. తలసరి ఆదాయాన్ని రూ. 3.18 లక్షలకు పెంచుకుని దేశంలో అగ్రభాగాన నిలిపామన్నారు. రూ.30 వేల కోట్లతో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రూపుదిద్దుకుంటుందన్నారు. బిజెపికి ఓట్లు వేస్తే మోరీలో వేసినట్లేనన్నారు. నవోదయ పాఠశాలలు, మెడికల్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయలేదని విమర్శించారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అధికారంలోకి రాగానే గిరిజన బంధును కూడా ప్రవేశపెడతామన్నారు. ధాన్యం దిగుబడిలో తెలంగాణ పంజాబ్ రాష్ట్రాన్ని అధిగమించిందన్నారు. తెలంగాణలో నీటి తిప్పలు తప్పాయన్నారు. ఆటో రిక్షా కార్మికులకు పన్నులు రద్దు చేశామని అధికారంలోకి వచ్చిన తరువాత ఫిట్‌నెస్, పర్మిట్‌కు సంబంధించి చెల్లించే రూ. 1200లను కూడా రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సారి గతంలో కంటే 4-5 సీట్లు ఎక్కువగానే గెలుచుకుంటామని కెసిఆర్ స్పష్టం చేశారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో రూ.751 కోట్ల ఆస్తులు సీజ్

≫ ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90.25 కోట్లను వసూలు చేసుకునే హక్కును కేవలం రూ.50లక్షలు చెల్లించడం ద్వారా సొంతం చేసుకోవాలని సోనియా,రాహుల్ తదితరులు కుట్ర పన్నినట్లు బిజెపినేత సుబ్రమణ్యస్వామి 2013లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. నేషనల్‌హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో నెహ్రూ ప్రారంభించారు. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) అనే సంస్థ నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురించేది. హెరాల్డ్ పత్రికను కొనుగోలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ నిధులను దుర్వినియోగం చేశారనేది ప్రధాన ఆరోపణ.




మంగళవారం జైపూర్‌లో రాజస్థాన్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ తదితరులు

# నిరంకుశ పాలనకు గోరీ కడతాం

≫ నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని బిజనపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణలకు మద్దతుగా నిర్వహించిన విజయభేరి భారీ బహిరంగ సభలకు టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగిన తర్వాత మొట్టమొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు ఈ పాలమూరు ముద్దుబిడ్డ అని, 75 సంవత్సరాల తర్వాత ఈ పాలమూరులో పుట్టిన నల్లమల్ల ప్రాంత ముద్దుబిడ్డగా నన్ను సోనియమ్మ పీసీసీ అధ్యక్ష పదవిని చిన్న వయస్సులోనే ఇచ్చి అవకాశం కల్పించారని, పాలమూరు బిడ్డగా ఈ అవకాశాన్ని ఇచ్చిన నాకు ఈ ప్రాంత వాసులు పెద్ద మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రాంత బిడ్డలకు ఎంతో మందికి అవకాశమిచ్చారు, మీ బిడ్డగా నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలమూరును పసిడి పంటలతో, పచ్చని పర్లతోని ప్రశాంత వాతావరణంలో ప్రపంచపటంలో నిలబెట్టే బాధ్యత నేను తీసుకున్నానన్నారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన నన్ను కాంగ్రెస్ పార్టీలో ఉద్దండులు ఉన్న పార్టీలో నాకు టీపీసీసీ అధ్యక్షునిగా అవకాశం రావడం ఎంతో అరుదు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగం, నీళ్లు, నిధులు, నియామకాలు జరగలేదు కానీ 18వేల వైన్స్ షాపులు, 30వేల బెల్ట్ షాపులు వచ్చాయని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబంలో వచ్చిన ఉద్యోగాలను తొలగిస్తే తప్ప తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు రావని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని చెంచు పెంటల్లో జీవిస్తున్న ప్రజలకు ఒక్క డబుల్ బెడ్‌రూం కూడా అందలేదని, అచ్చంపేట ప్రాంతాన్ని నిర్వీర్యం చేస్తూ దాడులు, దోపిడిలకు పాల్పడుతున్నారు తప్ప మరోక్కటి కాదని, జీవనం కోసం అల్లాడుతున్న చెంచు పెంటల సమస్యల పరిష్కారానికి ఎన్నడు కూడా కృషి చేయని సీఎం కేసీఆర్ అచ్చంపేట ప్రాంతానికి ముఖ్యమంత్రి కాదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి పక్షపాతం చూపిస్తూ ఉత్తర తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి పరిచి ఈ ప్రాంతంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ అచ్చంపేట ప్రాంతాన్ని ఆగం పట్టించారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తన అనుచరులతో కలిసి ప్రజా ప్రతినిధులను, ప్రజలపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ అందిన కాడికి దోచుకుంటూ ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రజలపై దాడి చేసిన రౌడీమూకలను రానున్న ఈ ఎన్నికల్లో అచ్చంపేటలో బొంద పెడుతామని ఆయన దుయ్యబట్టారు. అచ్చంపేట నియోజకవర్గంలో డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను, నాగర్‌కరూ ్నల్ నియోజకవర్గంలో డాక్టర్ రాజేష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యకర్తలు అనుకున్నది సాధించాలంటే ఇదే ఉత్సాహంతో నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సాధ్యమవుతుందని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీటిని అందించాల్సి న బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కూడా ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ తెలంగాణను మాగాణిగా మారుస్తామని ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప ఎక్కడ అమలైందని ప్రశ్నించారు. పాలమూరు జిల్లా ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వచ్చిన కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి పంపిస్తే పాలమూరుకే పంగనామం పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. పాలమూరు సస్యశ్యామలం చేస్తానని వాగ్దానాలు చేయడానికి సమయం దొరికింది కానీ పాలమూరు వలసలను నివారించడానికి 100 కోట్ల నిధులు తీసుకొచ్చి తన నియోజకవర్గాల్లో అభివృద్ధి పర్చుకున్నారే తప్ప పాలమూరు వలసలను ఆపలేదని ఆయన గుర్తు చేశారు. విజయభేరి బహిరంగ సభకు విచ్చేసిన రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అమ్రాబాద్ జెడ్పీటీసీ అనురాధ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి రాజేష్‌రెడ్డిలు శాలువాలతో సన్మానించారు. అదే విధంగా గొల్లకుర్మల ఆచారం ప్రకారం రేవంత్‌రెడ్డికి గొంగడి, గొర్రె పిల్లను బహుకరించి, రైతు బిడ్డకు నాగలిని అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణరావు, టీజేఎసీ చైర్మన్ కోదండరాం, మాజీ ఎంపీ మందా జగన్నాథ్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణిరెడ్డి, అచ్చంపేట మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, అమ్రాబాద్ జెడ్పీటీసీ చిక్కుడు అనురాధ వంశీకృష్ణ, ఉప్పునుంతల ఎంపీపీ అరుణ నర్సింహ్మారెడ్డి, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ సుమిత్ర హారిచరణ్‌రెడ్డి, అడ్వకేట్ రాజేందర్, నాయకులు డాక్టర్ మోపతయ్య, మంత్రునాయక్, కాశన్నయాదవ్, చారకొండ వెంకటేష్, కపిలవాయి చంద్రమోహన్, పండిత్‌రావు, పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, పరుశరాములు, రమేష్‌గౌడ్, జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
దశమి రా.11.04, పూర్వాభాద్ర
సా.6.37, వ.రా.3.40-5.11,
దు.ఉ.11.30-12.15, అనురాధ కార్తె
శుభసమయం ఉ.6.15-6.45,
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిర్మాణ వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యావేక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధిక్యం కలిగి ఉంటారు.

**వృషభం :** విదేశాలలో స్థిరపడిన ఆత్మీయ వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి.

**మిథునం :** నూతన వ్యాపారానికి ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం :** నిరాధారమైనటువంటి పుకార్లను ఏమాత్రం నమ్మరు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**సింహం :** లక్ష్య సాధన దిశగా పట్టుదలతో ముందుకు సాగుతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలను ఇతరులకు అప్పగిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలం.

**తుల :** స్వల్పమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులను చక్కబెట్టుకోగలుగుతారు.

**వృశ్చికం :** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు.

**ధనుస్సు :** న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. వస్తువుల మరమ్మత్తుల సూచన.

**మకరం :** ఇతరుల బాధ్యతను కూడా మీరే నిర్వహించవలసి వస్తుంది. వాహన యోగం.

**కుంభం :** ఎదుటివారి లోపాలను ఎత్తి చూపి, మీలోని లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** స్వలాభం లేకుండా ఏపనీ చేయరు. పరిస్థితులు అందుకు కారణం అవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పవన్ ప్రచారం

≫ 111 సీట్లలో బీజేపీ పోటీ చేస్తుంది. ఈ నేపథ్యంలో జనసేన తరపున పార్టీ అధినేత తమ అభ్యర్థులతోపాటు.. బీజేపీ అభ్యర్థుల విజయం కోసం నేటి(బుధవారం) నుంచి రాష్ట్రంలో ప్రచారం చేపట్టనున్నారు. నేడు మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్‌లో జరిగే సభలో బీజేపీ అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించనున్నారు. రేపు(గురువారం) ఉదయం 11 గంటలకు కొత్తగూడెంలో తమ పార్టీ అభ్యర్థి లక్కినేని సురేందర్ రావు తరపున ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట బీజేపీ అభ్యర్థి తరపున.. ఆ తరువాత సాయంత్రం 4.30 గంటలకు దుబ్బాకలో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తరపున ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 25న తాండూర్‌లో తమ పార్టీ అభ్యర్థి నేమూరి శంకర్‌గౌడ్ తరపున ప్రచారం చేయనున్నట్టు తెలుస్తోంది.25న తాండూరు పట్టణంలోని ఇందిరా చౌక్‌లో జనసేన-బీజేపీ నిర్వహించే బహిరంగ సభ కోసం జనసేన పార్టీ అభ్యర్థి ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది.

# 'చేయి' కలిపిన కటకం

≫ కరీనంగర్ ఎమ్మెల్యేగా సంజయ్‌విచార్ మంచ్ నుంచి ఎన్నికైనారు. సంజయ్ విచార్ మంచ్‌నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అనంతరం ఆయన కెడిసిసిబి చైర్మన్‌గా పనిచేశారు.కాంగ్రెస్ పార్టీలో అనేక హోదాలు అనుభవించి టిఆర్ఎస్ పార్టీఆవిర్భావంతో అందులో పనిచేశారు.2005లోతిరిగి కాంగ్రెస్ లో చేరినారు. మృత్యుంజయం రెండు న్నరేళ్ళక్రితం బిజెపిలో చేరినారు.ఇపుడు తాజాగా కాంగ్రెస్‌లో చేరినారు. ఈ సందర్భంగా మృత్యుంజయం మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతో పెకలించాల్సి న సమయం ఆసన్నమైనది అన్నారు. ఎన్నికల తరువాత ఒక్క రోజు కూడా ఆయనను ముఖ్యమంత్రిగా వుంచకూడదు అని అన్నారు. ప్రజలు కెసిఆర్‌ను బిఆర్ఎస్‌ను చీత్కరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొని రావాలి. సమాజంలోని ప్రతివర్గం ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకోవడంలేదు. తెలంగాణద్రోహి కెసిఆర్. ఆయన దళితులను ద్రోహం చేశారు. హామీలే నెరవేర్చకుండా కెసిఆర్ అవినీతి సామ్రాట్ అయ్యారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అవినీతి ఆయన చేశారు. ప్రధాని మోది,అమిత్‌షా కెసిఆర్ అవినీతి గురించి చెప్పుతారు కానీ చర్యలుతీసుకోరు అని మృత్యుంజయం అన్నారు. రేవంత్ నేతృత్వం లో కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వస్తుంది. బిఆర్ఎస్ బిజెపి రెండు ఒక్కటే వాటి ప్రభుత్వాలను కూలగొట్టేశక్తి ఒక్క కాంగ్రెస్‌కు మాత్రమే ఉంది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166693
2nd Prize Rs.7000/- 49084
3rd Prize Rs.3500/-
07617 16524 30080 57914 66315
66973 68639 72367 81071 97847
4th Prize Rs.200/-
0000 0244 1437 1903 3076 3095 3376
5595 6111 6760
5th Prize Rs.100/-
0921 1541 2726 3699 5156 6695 7109
7238 9133 9655
6th Prize Rs.50/-
0351 1399 2556 3385 6036 7585 8867
0353 1467 2561 3618 6115 7675 8919
0397 1648 2576 3858 6293 7678 9354
0488 1693 2662 3872 6516 7720 9397
0530 1724 2669 3956 6545 7972 9486
0601 1737 2782 4099 6701 7977 9490
0756 1754 2783 4135 6719 7989 9552
0888 1823 2909 4670 6776 8072 9666
0902 1837 2916 4705 6787 8115 9677
0947 1987 3024 4834 6838 8238 9925
1161 2193 3041 4939 6933 8294
1335 2274 3059 5237 7141 8301
1363 2276 3249 5452 7243 8666
1384 2322 3326 5707 7462 8738
1393 2479 3336 5767 7575 8824

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 213564
2nd Prize Rs.7000/- 38761
3rd Prize Rs.3500/-
13321 28351 33295 33809 39933
43687 44592 45740 52760 62386
4th Prize Rs.200/-
2411 6733 6947 7151 7699 7919 9298
9354 9494 9886
5th Prize Rs.100/-
0098 0727 1093 3720 3823 4427 6434
7672 7807 9051
6th Prize Rs.50/-
0065 1511 2649 4536 5780 7137 9229
0236 1523 2882 4550 5940 7221 9304
0286 1605 3006 4559 6111 7398 9506
0463 1767 3080 4588 6181 7631 9527
0555 1796 3299 4591 6229 7707 9634
0606 1808 3520 4646 6351 7817 9696
0748 1948 3554 4730 6509 7905 9813
0808 1995 3641 4834 6576 7997 9858
0839 2053 3693 4961 6632 8126 9961
0970 2165 3873 4991 6667 8137 9974
0985 2234 3934 5026 6811 8242
1013 2502 3967 5090 6905 8366
1210 2589 3981 5235 6932 8528
1331 2591 4058 5356 7094 8552
1446 2644 4530 5464 7124 8959

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 328475
2nd Prize Rs.7000/- 96927
3rd Prize Rs.3500/-
11140 11871 18089 31304 37605
54483 67214 71875 85958 94475
4th Prize Rs.200/-
0438 0957 2773 4690 6341 7190 7523
8248 9143 9325
5th Prize Rs.100/-
0482 1268 1874 2908 3087 3169 3658
4358 4593 9867
6th Prize Rs.50/-
0083 1861 3165 4507 5928 7612 9122
0195 1878 3197 4622 6182 7709 9146
0233 2000 3252 4663 6267 7887 9307
0251 2004 3266 4695 6270 7952 9359
0365 2028 3427 4792 6272 8005 9418
0622 2557 3490 4795 6466 8039 9450
0638 2682 3672 4881 6534 8088 9586
0653 2729 3674 5125 6565 8120 9753
0743 2735 3725 5141 6573 8439 9793
1386 2740 3744 5283 6607 8523 9850
1410 2923 3997 5547 6826 8639
1489 2935 4076 5663 6886 8797
1511 2988 4236 5705 6994 8939
1583 3057 4334 5730 7450 8955
1757 3146 4492 5876 7532 8979

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 856842
2nd Prize Rs.7000/- 57251
3rd Prize Rs.3500/-
20600 33859 34186 38501 44079
51106 61913 67892 69319 70505
4th Prize Rs.200/-
1019 1040 2762 3632 4617 4897 5527
6830 9327 9793
5th Prize Rs.100/-
0181 0857 2233 3272 4714 5312 7701
8154 8497 9851
6th Prize Rs.50/-
0332 2212 3571 4997 6102 7356 8915
0633 2234 3615 5034 6416 7392 8972
0682 2239 3624 5221 6488 7418 9178
0733 2302 3666 5298 6528 7626 9203
0861 2313 3751 5317 6610 7996 9344
1039 2412 3869 5389 6853 8196 9594
1153 2438 3933 5424 6881 8259 9651
1155 2490 4047 5437 6972 8321 9687
1246 2569 4167 5473 6979 8377 9707
1385 2664 4333 5707 7040 8512 9715
1501 2733 4376 5730 7051 8514
1559 2773 4496 5738 7076 8526
1646 3451 4548 5753 7084 8577
1941 3527 4581 5874 7124 8630
2200 3529 4929 6022 7235 8790

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 563649
2nd Prize Rs.7000/- 23051
3rd Prize Rs.3500/-
01365 05751 23691 45592 50504
51934 55463 79168 82444 99610
4th Prize Rs.200/-
1463 2430 3121 3503 3754 5233 6145
7001 7654 8784
5th Prize Rs.100/-
1890 2457 4987 5621 5702 6018 6974
8237 8646 8812
6th Prize Rs.50/-
0090 1677 2764 4681 6008 7479 9158
0250 1734 2769 4690 6300 7766 9237
0398 1750 2869 4697 6336 7806 9298
0437 1788 3173 4832 6387 7852 9312
0472 1848 3373 4983 6459 8072 9348
0481 1960 3396 5020 6485 8192 9568
0560 1981 3406 5028 6637 8197 9691
0626 2132 3890 5087 6774 8250 9704
0796 2186 3978 5210 6863 8318 9831
1058 2265 4224 5375 6941 8459 9974
1212 2321 4248 5451 6992 8466
1317 2402 4469 5537 7063 8598
1402 2494 4529 5748 7180 8702
1418 2581 4591 5749 7337 8737
1541 2753 4629 5920 7371 8751

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 187141
2nd Prize Rs.7000/- 99640
3rd Prize Rs.3500/-
01989 07046 26168 27898 29839
39559 42010 43778 55020 97661
4th Prize Rs.200/-
0557 2280 2334 3390 4229 6147 7275
7865 8358 9097
5th Prize Rs.100/-
0338 0673 1680 1976 3874 4421 5304
6047 6563 7555
6th Prize Rs.50/-
0060 1262 2377 4208 5429 7438 8834
0115 1279 2470 4380 5447 7493 8884
0174 1414 2507 4419 5521 7542 9086
0194 1441 2895 4508 5525 7601 9158
0218 1552 3130 4514 5672 7673 9276
0279 1554 3201 4542 6023 7964 9380
0323 1710 3210 4779 6052 8004 9558
0349 1742 3453 4815 6369 8041 9620
0358 1753 3500 4837 6784 8077 9718
0397 1769 3610 4867 6819 8176 9911
0548 1806 3747 5053 6893 8190
0632 1995 3760 5093 6918 8255
0767 2075 3957 5200 7047 8338
1236 2111 4110 5343 7083 8377
1251 2149 4194 5398 7122 8824

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 539186
2nd Prize Rs.7000/- 31986
3rd Prize Rs.3500/-
00771 13565 17481 26361 49396
53653 72348 74659 79146 98931
4th Prize Rs.200/-
1714 2390 4026 4159 4738 4783 6224
6669 6780 8653
5th Prize Rs.100/-
1938 2181 3938 5186 5366 5491 8028
8639 8873 8876
6th Prize Rs.50/-
0011 2292 3912 5326 7019 8410 9083
0062 2339 3914 5379 7094 8429 9093
0218 2467 4111 5601 7116 8624 9134
0402 2468 4147 5654 7195 8655 9163
0504 2511 4268 5687 7258 8696 9197
0669 2518 4401 6062 7371 8728 9288
0802 2539 4424 6143 7454 8733 9325
0872 2542 4474 6459 7463 8819 9535
0891 2840 4590 6588 7526 8836 9567
1012 2918 4638 6700 7626 8851 9877
1053 3070 4696 6743 7674 8882
1434 3376 4828 6830 7881 8894
1536 3542 4865 6888 8070 8909
2128 3559 4974 6920 8080 8939
2219 3900 5183 6995 8320 9009

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 379557
2nd Prize Rs.7000/- 54166
3rd Prize Rs.3500/-
25203 30479 30690 33906 34623
44085 50995 51121 88611 88684
4th Prize Rs.200/-
5298 5773 6025 7275 7852 8515 8824
8911 9218 9779
5th Prize Rs.100/-
0236 1490 2717 3825 4494 5656 6482
6529 8092 8477
6th Prize Rs.50/-
0043 2255 3974 5135 6558 8244 9193
0428 2368 4034 5344 6563 8377 9228
0579 2389 4056 5833 6593 8509 9339
0620 2439 4141 5850 6821 8522 9427
0828 2573 4170 5934 6890 8624 9429
0940 2728 4719 6049 6959 8666 9579
1013 2729 4746 6066 7077 8732 9582
1109 2895 4873 6080 7107 8811 9593
1131 3202 4909 6126 7220 8937 9798
1188 3363 4973 6175 7347 8974 9919
1321 3721 5015 6247 7604 9017
1392 3768 5043 6447 7625 9022
1943 3803 5061 6488 7853 9053
1997 3836 5070 6521 8034 9063
2236 3880 5090 6532 8235 9104

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 739769
2nd Prize Rs.7000/- 45738
3rd Prize Rs.3500/-
03329 03454 13959 22879 26882
32064 41339 50231 78495 84533
4th Prize Rs.200/-
0741 0780 1882 1947 3800 6783 7065
7945 8337 8453
5th Prize Rs.100/-
0412 0694 1316 1763 2231 3869 5717
6916 8863 9697
6th Prize Rs.50/-
0066 1984 3332 4713 6134 7655 8908
0148 2015 3348 4980 6153 7701 8910
0455 2066 3430 5135 6247 7708 9085
0572 2100 3485 5310 6265 7791 9088
0608 2108 3507 5354 6323 7928 9221
0763 2161 3583 5585 6346 7952 9355
0859 2207 3641 5598 6355 8119 9488
0943 2420 3881 5780 6553 8395 9507
1039 2551 3902 5929 6615 8450 9672
1083 2647 4071 5946 6774 8493 9837
1210 2851 4075 5965 6943 8511
1400 2948 4332 6024 7056 8528
1503 3012 4358 6028 7151 8628
1532 3040 4424 6076 7217 8790
1566 3206 4464 6115 7450 8832

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 265471
2nd Prize Rs.7000/- 67429
3rd Prize Rs.3500/-
04660 05043 07866 09273 14703
15324 16082 45544 49478 60004
4th Prize Rs.200/-
0365 1027 3556 4395 5568 5676 5922
6196 6303 7812
5th Prize Rs.100/-
0433 0622 0957 1332 4326 5496 6531
8517 8829 9701
6th Prize Rs.50/-
0035 1572 2573 4178 5911 7660 9240
0093 1635 2595 4282 5919 7684 9488
0143 1877 2830 4285 6159 7728 9546
0295 1892 2864 4870 6231 7839 9580
0435 1980 3024 4936 6232 7843 9645
0574 2047 3205 4950 6454 7921 9647
0652 2067 3256 4993 6474 7964 9729
0761 2118 3317 5180 6570 8257 9837
0943 2337 3358 5213 6713 8682 9855
0980 2375 3360 5250 6794 8738 9895
1175 2377 3398 5294 6796 8918
1224 2455 3541 5423 6951 8963
1322 2513 3565 5610 7127 9071
1366 2515 3836 5691 7260 9207
1524 2555 4131 5811 7367 9231

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 657557
2nd Prize Rs.7000/- 79815
3rd Prize Rs.3500/-
15236 29785 45962 47294 57490
68063 72257 85572 89365 96501
4th Prize Rs.200/-
1545 3481 3642 5196 5956 6488 6511
6801 8574 8699
5th Prize Rs.100/-
0292 1088 1842 3031 4138 5559 5739
6140 6160 6438
6th Prize Rs.50/-
0064 1930 2988 4134 5959 7570 9182
0173 1940 3228 4202 5984 7828 9482
0297 1985 3246 4229 6002 8012 9634
0415 1986 3265 4339 6311 8048 9688
0416 1989 3326 4353 6690 8126 9811
0530 1993 3461 4380 6827 8157 9824
0606 2024 3659 4567 6939 8221 9871
0961 2149 3661 4591 6941 8327 9875
1003 2161 3744 4650 6959 8604 9965
1087 2363 3838 5056 7027 8702 9976
1248 2477 4048 5144 7103 8749
1405 2611 4050 5462 7211 8763
1437 2688 4079 5616 7227 8766
1560 2820 4095 5837 7387 8807
1724 2871 4115 5935 7426 9038

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 424986
2nd Prize Rs.7000/- 12232
3rd Prize Rs.3500/-
14784 26983 35746 47127 57852
63474 73471 88523 95789 97528
4th Prize Rs.200/-
0639 1806 1937 2182 2222 4980 5269
5893 9020 9825
5th Prize Rs.100/-
1337 1472 1620 1656 3291 6421 6538
7810 7972 9235
6th Prize Rs.50/-
0002 1291 3371 4850 6095 7768 9078
0005 1306 3382 4923 6124 7829 9144
0138 1343 3443 4981 6315 7949 9229
0507 1381 3534 5005 6424 7959 9292
0608 1538 3594 5275 6456 8042 9330
0691 1650 3595 5360 6549 8052 9363
0730 1845 3612 5381 6654 8189 9418
0838 2113 3967 5450 6686 8240 9518
0936 2323 4223 5470 6786 8313 9775
1049 2548 4239 5471 7002 8442 9861
1088 2633 4257 5678 7093 8539
1184 2729 4286 5785 7100 8598
1220 2737 4452 5898 7524 8778
1230 2846 4688 5917 7544 8866
1275 3184 4751 6092 7708 9043

పామెల్ (గత వారం రోజుల పై విశ్లేషణ)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292 పేజీలు : 10+4 వెల : 6.50



రాష్ట్రంలో 25 నుంచి ప్రధాని మోడీ ప్రచారం 2లో

అసెంబ్లీ అభ్యర్థుల్లో పలువురు నేరచరితులే 6లో


పోల్ పోరు

## నేడు అలంపూర్, నల్లగొండకు ఖర్గే



**హైదరాబాద్,నవంబర్ 21,ప్రభాతవార్త:** అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే బుధవారం అలంపూర్, నల్లగొండ బహిరంగసభల్లో పాల్గొంటారు. ఉదయం 12గంటలకు హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి అలం పూర్ వెళ్ళుతారు. అక్కడ బహిరంగసభలో ప్రజలనుద్ధేశించి మాట్లాడుతారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు నల్ల గొండ సభలో ఆయన పాల్గొంటారు. ఎన్నికల ప్రచారం కోసం మంగళవారం సాయంత్రం ఆరుగంటలకు ఖర్గే హైదరాబాద్ వచ్చారు. ఆయనను బేగంపేట విమానశ్రయంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి,ఎఐసిసి ఇంచార్జ్ మానిక్‌రావుఠాక్రే, బోసురాజు,మల్లు రవి తదితరులు సాదరంగా ఆహ్వానించారు.

## నేడు వరంగల్, రేపు కొత్తగూడెంలో పవన్ ప్రచారం



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్టంలో బీజేపీ, జనసేనపొత్తుతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా జనసేన అధినేత నేటి(బుధవారం) నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన 8సీట్లకు పోటీచేస్తున్న విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా ≫2

## మళ్లీ 'చేయి' కలిపిన కటకం

**హైదరాబాద్,నవంబర్ 21,ప్రభాతవార్త:** ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ థాక్రే సమక్షంలో కాంగ్రెస్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బిజెపి నేత మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుజయం మంగళవారం గాంధీభవన్‌లో చేరినారు. ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి, ఎన్నికల పరిశీలకులు బోసురాజు, వి.హనుమంతరావు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు ముచ్చటగా మూడోసారి కటకం మృత్యుజయం కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా హాజరైనారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా 1990 దశకంలో ఆయన పనిచేశారు. సంజయ్ విచార్‌మంచ్ ద్వారా మృత్యుంజయం రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఆయన ≫2

# అప్పుల కుప్పలా తెలంగాణం

### ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం

### కాళేశ్వరం పిల్లర్లు కుంగుతున్నాయి

### బిసి నిధులు ఏమయ్యాయో తెలీదు


### రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలు ఖాళీ

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



మంగళవారం హైదరాబాద్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), నవంబర్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆర్థికలోటును దాచిపెడుతుందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మంగళవారం వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్‌నగర్ చౌరస్తాలో నిర్వహించిన మీట్‌ది గ్రీట్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణాను రెవెన్యూ లోటుకు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్‌కె దక్కుతుందని అన్నారు. ద్రవ్యోల్బనాన్ని కట్టడి చేసేందుకు కేంద్రం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని మండిపడ్డారు. బంగారు తెలంగాణాను కేసీఆర్ అప్పుల పాలు చేశారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఒక్క ప్రాజెక్టు కూడా సరిగ్గా పూర్తిచేయలేదని విమర్శించారు. దళితుడిని సిఎం చేస్తానన్న హామీ ఎటుపోయిందని ప్రశ్నించారు. తొమ్మిదన్నర ఏళ్ళ అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని నిర్మలా సీతారామన్ మండిపడ్డారు. కుటంబ పాలన అవినీతికి పాల్పడిన ప్రభుత్వం మనకు కావాలా అని నిలదీశారు. బీఆర్ఎస్ ప్రజలకు పనికొచ్చే పనులు చేయడం లేదని అన్నారు. కేంద్రం పెట్రోల్ ≫2



సభలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

## ప్రాణం ఉండగా మోటార్లకు మీటర్లు పెట్టం

### మీటర్ల సాకుతో రుణం ఎగ్గొడుతున్నారు..

### రైతులకు అన్యాయం జరగనివ్వం

### గిరిజన బంధు ప్రవేశపెడతాం

### రాయేదో, రత్నమేదో గుర్తించండి

### ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్



సూర్యాపేటలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు

**సూర్యాపేట /మధిర /వైరా /మరిపెడ, ప్రభాతవార్త:** వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందన్న కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో కలపాలని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టలేదని తెలంగాణ రాష్ట్రానికి అదనపు రుణ పరిమితికి అవకాశం ఇవ్వలేదన్నారు. రైతులకు అన్యాయం చేసే సమస్యే లేదన్నారు.. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టనని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సూర్యాపేట, మధిర, వైరా, మరిపెడ నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు. ఆరు దశాబ్దాల కాంగ్రెస్‌పాలనలో తాగు,సాగు నీటి సమస్యతో రైతులు అల్లాడిపోయారని, కరెంట్ సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అయ్యారన్నారు. గందరగోళ పరిస్థితుల్లో ఉన్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కుతుందని సీఎం స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలకులు ≫2

# రాష్ట్ర తలరాత మార్చే ఎన్నికలు

### ఓటు అనే వజ్రాయుధంతో కాంగ్రెస్, బిజెపికి బుద్ధి చెప్పండి

### ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి

### దౌల్తాబాద్‌లో మంత్రి కెటిఆర్



మంగళవారం దౌల్తాబాద్‌లో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి(దౌల్తాబాద్):** ఢిల్లీ నుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన షేర్‌ఖాన్లు..తీస్‌మాన్‌కాన్లు వస్తున్నారు..ఓటు అనే వజ్రాయుధంతో రెండు పార్టీలకు బుద్ధిచెప్పి డిపాజిట్లు గల్లంతు చేయాలని మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా దౌలా_బాద్ మండల కేంద్రంలో మంగళవారం రోడ్ షో నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. చాక్లెట్లు, పిప్పరమేట్ల లాగా కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని అడుగుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇస్తే 55 యేండ్లు చావకొట్టారని అవేదన వ్యక్తం చేశారు. ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్‌కు కర్ణాటక, బిజెపికి గుజరాత్ నుంచి డబ్బులు సంచులు వస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో తప్పు చేస్తే మరో 55 యేండ్లు వెనక్కుపోతామన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం ఎన్నో కష్టాలు పడ్డామన్నారు. మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి, రైతుబంధు దుబార ఖర్చని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ధరణి ఒద్దని భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ధరణి తీసివేస్తే దళారుల రాజ్యం వస్తుందన్నారు. సిఎం కెసిఅర్ 24 గంటల కరెంటు ఇస్తేంటే ఎక్కడ ఇసు_న్నారని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు..దుబ్బాక నియోజకవర్గంలో ఏ గ్రామానికి ఎప్పుడైనా వచ్చి కరెంటు వైర్లు పట్టుకుంటే తెలుస్తుంది కరెంటు వస్తుందో లేదోనని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీకి, రేవంత్‌రెడ్డికి ఎద్దు, ఎవసం తెలియదు కానీ క్లబ్‌లు, పబ్బులు, విందులు, చిందులు తెలుసునని చురకలు అంటించారు. బిఅర్ఎస్ అధికారంలోకి వస్తే అసైన్డ్ భూములు లాక్కుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిఅర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములపై జనవరిలో యాజమాన్యం హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ తలరాతను మార్చుకునే ఎన్నికలని..అగమగమై ఓట్లు వేయొద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ చీకటి ≫2



అచ్చంపేటలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## నిరంకుశ పాలనకు గోరీ కడతాం

### రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తెస్తాం

### 10 యేళ్లలో ప్రాజెక్టులు పూర్తికాలేదు

### పాలమూరులో పసిడి పంటలు పండిస్తాం

### డిసెంబర్ 9న అంతా ఎల్బీస్టేడియంకు రండి.. ఇదే నా ఆహ్వానం: నాగర్‌కర్నూలులో పిసిసి చీఫ్ రేవంత్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 21 ప్రభాతవార్త:** 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనను కళ్లకు కట్టే విధంగా రాజ్యమేలుతున్న కల్వకుంట్ల కుటుంబ నిరంకుశ పాలనకు గోరి కట్టి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఎన్నోఆశలతో తెలంగాణ రాష్ట్రానికి ఆత్మబలిదానం చేసిన విద్యార్థి, యువకులు, ఉద్యోగుల ఆశయాలను నేరవేర్చాలంటే ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబ హస్తాల్లో బంధీ అయిన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి పరిచి సుస్థిరమైన పాలన కొనసాగించేందుకు డిసెంబర్ 9న ఎల్బీనగర్ స్టేడియంలో జరిగే ప్రమాణ స్వీకారానికి ఇదే ఉత్సాహంతో నాఆత్మీయ ప్రజలురావాలని ఆయనపిలుపునిచ్చారు. మంగళవారం ≫2

## సోనియా, రాహుల్‌కు షాక్



### నేషనల్ హెరాల్డ్ కేసులో రూ.751 కోట్ల ఆస్తులు సీజ్

### ఢిల్లీ, ముంబయి, లక్నోలోని ఆస్తులు జప్తు చేసినట్లు వెల్లడించిన ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్21:** ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ హెరాల్డ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీని విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కీలక విషయాన్ని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో పాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ఢిల్లీ,ముంబాయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21 కోట్లు కలిగి ఉందని తెలిపింది.మ మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా,రాహుల్‌గాంధీలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్‌కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. కాగా, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేషన్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా,రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్యసంస్థ.యంగ్ ఇండియన్‌లో ≫2



6లో

## కాంగ్రెస్ అభ్యర్థులు వివేక్, వినోద్ ఇళ్లు, కార్యాలయాల్లో ఐటి సోదాలు

# మార్పంటూ మభ్యపెడుతున్న కాంగ్రెస్

### ఆగమై దగాపడొద్దు..

### 50 యేండ్లు నమ్మాం, ఇంకెలా నమ్ముతాం?

### మమ్మల్ని నమ్మి, ఓటెయ్యండి

### హుస్నాబాద్ రోడ్‌షోలో మంత్రి హరీష్



మంగళవారం హుస్నాబాద్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి హరీష్

**హుస్నాబాద్,నవంబరు21,ప్రభాతవార్త:** గతపదేళ్ళుగా ఇక్కడ మమ్మల్ని నమ్మిన మీకు చెప్పిదంతా దాదాపు చేశాం..కొన్ని పనులు మిగిలితే మిగలొచ్చు కానీ అవి కూడా పూర్తి చేస్తాం అయినా ఇటీవల ఇంతకాలం ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మార్పు పేరుతో ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకునేందుకు యత్నిస్తోందని ప్రజలు వారి మాయలో పడి మోసపోవద్దని గత యాభై ఏళ్ళుగా వారు మనల్ని మోసం చేసింది ఇక చాలని ఈ ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం ప్రజలు నేర్పాలని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ,అక్కన్నపేట,హుస్నాబాద్ పట్టణంతో పాటు ఉమ్మడి జిల్లాలోని చిగురుమామిడి మండలంలో హరీష్‌రావు రోడ్‌షో నిర్వహించి ఈ మారు కూడా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెట్టాలని ప్రజలను వేడుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి హరీష్‌రావు మాట్లాడుతూ ఈ మారు మార్పు పేరుతో ప్రజలను ఆగం చేస్తూ మాయ చేస్తున్న కాంగ్రెస్ ≫2

వార్త

అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.

- ఎథెల్ ఆర్ ఏజ్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

భాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టంజరిగినా ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ ఖర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిమొఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలుతెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసం తమ దగ్గరికి వస్తున్న వివిధ పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం కొంతవరకుఉన్నా ఇప్పుడు పెరిగిందనేచెప్పొచ్చు. ప్రచారాలకు వస్తున్న నాయకులను కొన్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. గతఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. సమస్యల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నల నుండి నేతలు నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చినపంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్‌యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యంపొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో రబీసీజన్ ఆరంభంకాబోతున్నది. పంటకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరోకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా ఈ నకిలీవిత్తనాలవ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరాచేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాదికోట్ల రూపాయలువిలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికివిఘాతం కలిగించే హెర్బిసైట్ టాలరెంట్ (హెచ్‌టి)విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతు లు కలుపును నియంత్రించేందుకు గ్లైకోసెట్ అనేఅత్యంత విషపూరిత రసాయనాన్నిపిచికారీ చేస్తారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టి పత్తి మొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్ని వాడితే పర్యావరణం దెబ్బతిని మానవజీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమ తించడం లేదు. అయినా లేబుళ్లను మార్చి రకరకాల పేర్లతో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులకు అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులులాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు ఇతరరాష్ట్రాల నుంచి తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలులేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం ఇక్కడా అక్కడాఅనికాదు. తెలుగురాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా అధికారులకు స్పష్టంగాతెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సాగు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు చేరుకున్నట్లు సమాచారం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీవ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఆ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారిసంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

గతాన్ని సమీక్షించుకోనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



షెల్లీ

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దిగజారుతున్న రాజకీయాలు!

తెలంగాణ ఎన్నికల తీరుతెన్నులు ఈ రోజుల్లో చూస్తుంటే రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని ఊహించలేదు. ఎవరు ఏపార్టీనుండి ఎప్పుడు బయటికిపోతారో, ఎప్పుడు ఇతర పార్టీలో రాత్రికిరాత్రి చేరతారో అంతా రాజకీయ మాయలాగుంది. ఏ పార్టీకి నైతిక, రాజకీయ విలువలు లేవు. అంతా వ్యాపారం. పదవీ వ్యామోహం, మోసపూరిత ఆలోచనలు అధికార పార్టీవారు నయానా భయానా అధికార అండదండలతో అందరిని దగ్గరికి రప్పించుకుంటుంది. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే పదవి తప్పకుండా ఇస్తామని ఆశలు పెడుతూ ఇతర పార్టీ వారిని ఆకర్షిస్తుంది. ఇకపోతే ప్రజలు కూడా తెలివి మీరి డబ్బుకు దాసోహం. రాజకీయ సమావేశాలు ఎక్కడ చూసినా విపరీత జనం. అన్ని పార్టీల వారికి అంతులేని జనం. ప్రజలు కండువాలు మార్చి దినసరి డబ్బుతో అందరిని తృప్తి పరుస్తున్నారు. రోజు కూలి కంటే ఎక్కువ డబ్బు వస్తుందని ప్రజలు విపరీతంగా సమావేశాలకు హాజరువుతున్నారు. డబ్బు, ఉచిత భోజనం, మద్యం. ఇంకా ఏమి కావాలి? గొప్ప అవకాశం ప్రజలకు. మరి పోలీసు వారు పట్టుకునే డబ్బు, మద్యం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చింది. కేవలం ఎన్నికలకు సంబంధం లేని డబ్బును, నగలను పట్టుకొని ఘనకార్యం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రగల్భాలు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

ప్రతీ నెలా మూడో శుక్రవారం ఆర్డీఐడేగా పరిగణించి, దరఖాస్తులను అప్పీళ్లను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ఇటీవల మీడియాతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అవుతున్నదీ లేనిదీ అలాగే ఆర్టీఐ డే సెక్షన్ 4(1)బి అమలు, మొదలగు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు ఇబ్బడి ముబ్బడిగా ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

నేటి విద్యార్థిలోకం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం వహిస్తోంది. పుస్తక పఠనం వల్ల ఎన్నోతెలియని విషయాలు తెలుస్తాయి. ప్రతీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ గ్రంథాలయాలు విధిగా ఉండాలి. ఒక పీరియడ్ పుస్తక పఠనపీరియడ్‌గా ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలుచదువుకోనేలా ఉపాధ్యాయులు చూడాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### వాట్సాప్ గ్రూపుల ప్రయోజనం

జాతి, మత విభేదాలు, ప్రాంతీయాభిమానాలు విస్మరించి అందరూ ఒకే మానవజాతికి చెందినవారమని, అందరూ భారతీయులని భావించాలనే ప్రబోధాలు సర్వత్రా వినబడతాయి. నాయకులు వేదికపై ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. సంకుచిత భావాలు ఉండరాదని వాట్సాప్ గ్రూపులలో కులమత సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు పుట్టడం మంచి శుభపరిణామమే! జాతి సమైక్యతను కోరేవారు ఈ గ్రూపులలో ఉన్నారు. అయితే తమ అభివృద్ధికి పాటుపడినట్లే తమ వాట్సాప్ గ్రూపు అభివృద్ధికి కూడా అన్ని విధాలా కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను చూడగలం. సమాజంలో జరిగే అన్ని మంచి విషయాలనుగ్రూపులోని వారందరికీ తెలియచేసి, సభ్యులను చైతన్య పరచాలి. ఈవాట్సాప్ గ్రూపులద్వారా ఇతరులతోవిరోధం పెట్టుకోకుండా స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంగ్రెస్ సత్తా చాటేనా?

ఇప్పుడే కాదు గతంలోనూ కాంగ్రెస్‌పార్టీ అపజయాలను చవి చూసింది. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికలలో అయితే మరింత దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది. అయితే ఈ పరాజయం ఉత్తరభారతంలోనే కావటం గమనార్హం. దక్షిణ భారతంలో మాత్రం ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గరి చేసింది. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో 42/42 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది కాంగ్రెస్‌పార్టీ. 1980లో జరిగిన ఎన్నికలలో మరోసారి తెలుగుప్రజల ప్రేమాభినాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. 1991 తర్వాత ఎన్నికలలో గెలిచిఅధికారాన్ని అందుకోలేకపోయినా అత్యధికలోక్‌సభ స్థానాలను గెలుచుకుని తెలుగునాట తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అలానే ఈ మధ్య కర్ణాటక శాసనసభ ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకుంది. తమకు మంచిచేసినవారిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### సింహం నవ్వుతుంది

తమ నాయకుడు సింహం అని సింహంలా బతుకుతున్నారని, సింహాన్ని ఎవరూ ఏమీ చేయలేరని, సింహంతో పోలుస్తూ మాట్లాడుతుంటారు. సింహం ఒక జంతువు. అడవిలో ఉండేది. క్రూరమైనది. జాలి, దయ, లేనిది. జింకలు, దుప్పిలు, గుర్రాలను చంపి తినేది. మనుషులని ఒక జంతువులా అదీ క్రూర జంతువుతో పోల్చడమేంటి? అంత కన్నా తమ నాయకుడు హుందాగా, ఎవరికి తలవంచకుండా గొప్పగా బతుకుతున్నారని అంటే బావుంటుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ప్రధాన పార్టీలకు గల్ఫ్ గుబులు!

**గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీలేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి గ్రామాలలో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు. ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధాన పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన పరిస్థితి. తమ హక్కులు, సంక్షేమం కోసం గల్ఫ్‌కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్‌పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉంది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కెసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలీకులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్‌బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టివేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ. 5లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపచేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ, దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్‌గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం



గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ) గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు. ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఓమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఒ లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో, కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్‌ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ డయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరి నొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ) చొప్పదండి (ఎస్సీ) బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతోపాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్ధిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటుబ్యాంకు ఎవరి వైపు మొగ్గుచూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ●

# 'సోషల్ ఫార్మసీ'ని అభివృద్ధి చేయాలి..



డాక్టర్ రాపోలు సత్యనారాయణ

చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్‌లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్ట్‌లు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్ట్‌లు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటారు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరగవచ్చు. రోగి భద్రతయే చికిత్స బృందానికి ప్రథమ ప్రాధాన్యత. 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్‌లో రాసినట్లు వాడుకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నారు. వైద్యశాలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు రోగులు తాము ఇంతకుముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున జరుగుతున్నాయి. ప్రిస్క్రిప్షన్‌ను సమీక్ష చేయడం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (201న) రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ ( 2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగుపడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగుపడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్‌కు ప్రాధాన్యత పెరిగింది. మనదేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్ట్‌ల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నాయి. విషాదం ఏమిటంటే అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా ' జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్ష్యూర్ పేషంట్ సేఫ్టీ' అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్ట్‌లు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐపిఎ 1939లో ఏర్పాటు అయింది. ఫార్మ




సిస్ట్‌ల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. సరైన మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. ప్రభుత్వం 1940లో డ్రగ్స్ చట్టం, 1948లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడ్డాయి. దేశంలో ఫార్మసిస్టల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఫార్మసిస్ట్‌ల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలు నెలకొల్పడానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్, ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నారు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్న విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచనందున డి ఫార్మ్‌ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచడానికి ఫార్మ్ డి కోర్సు ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్ట్‌ల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టంచేసి 75ఏళ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయడానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెరమీదికి తెచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐపిఎ ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌరసమాజం పరిష్కారమార్గాలు వెతుకవలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్ట్‌లు క్రియాశీలకంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్స్ నెలకొల్పాలి. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలి. ఔషధాలు ఉన్నా అన్ని చోట్లా ఫార్మసిస్ట్‌లను నియమించాలి. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలి. వినియోగదారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్‌ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలి. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్ట్‌లను నియమించుకొని క్లయింట్‌లకు నాణ్యమైన సేవలు అందించాలి. ఫార్మసిస్ట్‌లు స్వయంఉపాధి మార్గాలు అన్వేషించాలి. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలి. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సిలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటులోనికి తేవాలి. సోషియల్ ఫార్మసీవైపు ఫార్మసిస్ట్‌లు ఇంతవరకు రాలేదు. కెరీర్‌గా ఎన్నుకొనతగిన మంచి భవిష్యత్తు ఉన్నరంగంసోసియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్ట్‌లు ప్రజలమన్నన పొందగలరు. ●

# ఎన్నికల హామీలకు ఓటర్లు మొగ్గుచూపేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలకు భౌతికంగా ఓట్లు పడుతాయా అన్న వేల ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఆకర్షణీయమైన వాగ్దానాలకు హామీలకు ఓటర్లు ఎలా మొగ్గ చూపుతారన్న భావన సహంగా అందరిలో కలుగుతోంది. నిర్దిష్టమైన, నిర్ణాయాత్మకమైన కార్యాచరణ లేకుండా ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసేందుకే ఎన్నికల ప్రణాళికరూపొందించి ప్రచారంనిర్వహిస్తూ ప్రజలముందు ఉంచిన ప్రధాన రాజకీయ పార్టీలు తమవైపు ఓటర్లు మొగ్గ చూపుతారన్న భావనతో ఉన్నాయి. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజలు ఎలా అర్థం చేసుకుంటున్నారు. అమలు అవుతాయా? ఎన్నికల్లో గెలిస్తే ఎప్పటిలాగా అమలు చేస్తారన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలపట్ల ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వేల కోట్లు ఖర్చు అవుతుంది. కాగా ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఎస్‌బి, సిపియం పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు వేలకోట్లు కావల్సివస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పథకాలు అమలు చేయాలంటే ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి తెస్తారు? ఎలా నిధులు సమకూర్చుకుంటాయో అన్నఅంశాన్ని రాజకీయ పక్షాలు మచ్చుకైనా వెల్లడించలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలకు బిఆర్‌యస్, ప్రభుత్వం నెలనెలా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఒక్క రైతుబంధు పథకం అమలుకోసం లక్ష కోట్లపైగా వెచ్చించింది. ఆసరా పెన్షన్ కోసం యేడాదికి దాదాపు 10వేల కోట్లుపైగా ఖర్చు చేస్తోంది. నెలనెలకు పెన్షన్ల కోసం 900 కోట్ల రూపాయలు అవసరం అవుతోంది. రైతుబీమా కోసం ప్రభుత్వం దాదాపు 600 కోట్లు ప్రిమియం చెల్లిస్తోంది. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మీ, కెసిఆర్ కిట్టు పథకంకింద ఆడశిశువు పుడితేరూ.13వేలు, మగశిశువు పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వంచెల్లిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు, పథకాలు అమలు కోసం ప్రతి నెలా20వేల కోట్ల నుంచి 25వేల కోట్లరూపాయలు అవసరం అవుతోంది. ఇప్పటికే రూపాయలు నాలుగు లక్షలకోట్లు అప్పులు అయ్యాయి. కాగా కొత్తగా వికలాంగులకు ఆరువేలు, పెన్షన్లు ఆసరా పెన్షన్లు కింద ఐదువేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రైతుబంధు పథకంకింద ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య పథకానికి రూ.15 లక్షలు ఇలా బిఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా ఇచ్చిన 11పథకాలు అమలు చేయాలంటే అధిక ఆర్థికభారం పడక తప్పదు. ఇప్పటికే ఎఫ్ఆర్‌బిఎం తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. పాత కొత్తపథకాలకు కలిపి వేలకోట్లు రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. కొత్తపథకాలు అమలు చేస్తుందా? ఓట్ల కోసం అన్ని ఓటర్లు పెదవివిరుస్తున్నారు. బిఆర్ఎస్ హామీల వర్షం కురిపించగా తాము ఏమన్నా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల





ప్రణాళికల్లో పలు హామీలు వాగ్దానాలు ఇచ్చింది. కొత్తగా ఏ ప్రభుత్వంవచ్చినా పథకాలు అమలు చేయాలంటే తలనొప్పే. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు వివరిస్తున్నా ఓట్లు పడతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇంటి స్థలం ఉంటే రూ.5 లక్షలు, రైతు భరోసా, కూలీలకు యేడాదికి రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, యువత కోసం కింద ప్రతివిద్యార్థికి రూ. 5లక్షలు, చేయూత కింద ప్రతినెలా పెన్షన్ రూ.4000, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కావాలంటే వేల కోట్లు అవసరం అవుతోంది. ఇవికాక మైనార్టీల సంక్షేమం కోసం రూ.4000వేల కోట్లు, బి.సి డిక్లరేషన్ ప్రకటించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ హామీల పరంపరం కురిపించింది. సిపిఐ కూడా అనేక హామీలను ఇచ్చింది. ఆచితూచి ఎన్నికల ప్రణాళికలో హామీలు వాగ్దానాలను ఆపార్టీ ఇచ్చింది. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యవైద్యంఉచితం, కేరళ తరహాలో 13రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ, పేద కుటుంబాలకు సగం ధరకు గ్యాస్ సిలెండర్లు, సొంత స్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని సిపిఐ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. సిపిఎం సైతం రైతులకు, వ్యవసాయ కూలీలకు అసఘంటిత శ్రామికులకు, ఇళ్ల నిర్మాణం కోసం రైతులకు పరిహారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి పలుపథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయదుంధుభి మోగించడానికి ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల హామీల వర్షం కురిపించాయి. కాని కింది వర్గాలను ఎలా ఆదుకుంటారు. సామాజిక సమన్యాయం ఎలా కల్పిస్తామన్న అంశాలతో భరోసా ఇవ్వలేకపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిట్లో వెనుకబడి బతుకుబండి లాగుతున్న సామాజిక వర్గాల ఆర్థికఅభ్యున్నతి సంక్షేమం కోసం ఏంచేస్తారో ఆయా పార్టీలు స్పష్టంగా ప్రకటించలేకపోయాయి. ఎస్సీ జాబితాలోని 50 సామాజిక వర్గాలు, బిసి జాబితాలోని 106 సామాజిక వర్గాలు, ఎస్టీ జాబితాలోని 30సామాజిక వర్గాల సంక్షేమంకోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకహామీలు ఆయా రాజకీయ పార్టీలు ఇవ్వలేదని కొన్నివర్గాలు బాహాటంగా వ్యక్తంచేస్తున్నాయి. అసంఘటిత శ్రామిక వర్గం, శ్రామిక మహిళలు, గుత్తికోయలు, కోయాలు, గొండులు, ఆదివాసీలు, రెల్లిబెండ్ల, బ్యాగరకీ, కాటికాపరులు, చిందులు, వంటి సామాజిక వర్గాల ఊసేలేదని ఆయా పార్టీలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగులకు చేయూత ఉద్యోగాలు, ఉపాధికల్పన ఎప్పటిలాగే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న అంశాలపై ఆయా పార్టీలకు స్పష్టత లోపించిందని ఓటర్లు ముఖ్యంగా యువ ఓటర్లు నిరసనగళం వినిపిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు ఓటర్లు ఎలా ప్రభావితం అవుతారు. ఏ పార్టీకి బాసటగా నిలుస్తారు. ఓటర్ల ఆలోచన మనోగతం ఎలా ఉంటుందో నిజంగా అంతుబట్టని ప్రశ్న. ఉదయం ఒకపార్టీ జెండా, మధ్యాహ్నం మరో పార్టీ జెండా, సాయంత్రం ఇంకొకపార్టీ జెండా మోస్తూ జై కొడుతున్న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అని ఆయా రాజకీయ పార్టీలకు వెలుగునీడలా భయం వెంటాడుతుంది.

# ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం



## హమాస్ అధిపతి హనియే

**గాజా,నవంబరు 21 :** ఉత్తర గాజాలో ఆసుపత్రులను హమాస్ తమ స్థావరాలుగా ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ సమయంలో సంధి గురించి హమాస్ అధిపతి స్పందించారు. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య భీకర పోరు నేపథ్యంలో రెండింటి మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి వెలువడిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపిన హమాస్ మిలిటెంట్లు రెండు వందల మందికి పైగా తమచెరలో బంధించారు. వారి విడుదల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోపక్క వారిని విడిచిపెట్టేవరకూ దాడులు ఆపమంటూ గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు అమెరికా వెల్లడించింది. 'గతంలో కంటే దగ్గరగా ఉన్నాం' అని ఒప్పందాన్ని ఉద్దేశించి అగ్రదేశం స్పందిచింది. ఈ నేపథ్యంలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి కూడా ఇదే తరహా స్పందన వెలువడింది. 'ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం' అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాజావైపు నుంచి హమాస్ రెండు రాకెట్లను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఆ రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని తెలిపింది. ఈక్రమంలో ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు వినిపించాయి.

మరోపక్క ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు.. బందీల కుటుంబాలతో మాట్లాడారు. 'బందీలను విడిపించే వరకు మేం వెనక్కితగ్గం. అది ప్రభుత్వం బాధ్యత.వారి విడుదల పవిత్రమైన, అత్యున్నత మిషన్' అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ దానిని వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

**గాజా పాలనాబాధ్యతలు పాలస్తీనా అథారిటీకే!: బైడెన్ వ్యాఖ్య**

ఇన్నాళ్లూ గాజాస్ట్రిప్‌లో హమాస్ పాలన ఉండేది. కానీ.. యుద్ధం మొదలైన తర్వాతి నుంచి హమాస్ కథ కంచికి చేరడంతో, గాజా పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. మొదట్లో.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని బట్టి చూస్తే, అదే ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. గతంలోనూ గాజాను పాలించిన చరిత్ర ఇజ్రాయెల్‌కు ఉంది కాబట్టి, ఈ యుద్ధం తర్వాత అది తిరిగి ఆ ప్రాంతాన్ని పాలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. తమకు గాజాను పాలించే ఆసక్తి ఏమాత్రంలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చి చెప్పారు. మరి.. అలాంటప్పుడు గాజా పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయి? అనే మిస్టరీగా మారింది.

తాజాగా ఈ మిస్టరీకి తెరదించుతూ.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వెస్ట్‌బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. తాము శాంతి కోసం తపిస్తున్నామని.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను ఒకే పాలన ఛత్రం కిందకు తీసుకురావాలని అన్నారు. అలా జరిగితే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారంపై ముందడుగు వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీని మరింత బలోపేతం చేయాలన్నారు. అయితే.. గాజా నుంచి పాలస్తీనా వాసుల్ని బలవంతంగా పంపించకూడదని సూచించారు. దురాక్రమణలు మళ్లీఉండకూదని.. పరోక్షంగా ఇజ్రాయెల్ ఆ ప్రాంతాన్ని ఆక్రమించకూడదని తెలిపారు. గాజాలో ఎలాంటిఅవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బెంజిమన్ మాత్రం జోబైడెన్ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. యుద్ధం ముగించిన తర్వాత గాజాను పాలించే సామర్థ్యం పాలస్తీనా అథారిటీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.



# జమిలితో అందరికీ ప్రయోజనమే

## - రామ్‌నాథ్ కోవింద్

**రాయ్‌బరేలి,నవంబరు 21 :** ఒకే దేశం-ఒకే ఎన్నికలతో ఆదా అయ్యే డబ్బును దేశంలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దాని వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌థ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడి యాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం -ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకే దేశం -ఒకే ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలుచేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి.

ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకేదేశం -ఒకే ఎన్నికపై అధ్య యనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి కోవింద్ ఛైర్మన్‌గా వ్యవరిస్తుండగా .. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాంనబీ అజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైరనమన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్ళు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను,ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

**పాట్నా, నవంబర్ 21:** బీహార్‌లో మాధేపురా డీఎం కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. కాగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఫుల్‌పరాస్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదయింది. డీఎం కారు మాధేపురా వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో వాహనం అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన పనిచేస్తున్న కూలీలను కారు ఢీకొట్టింది. వారిలో ఓ కూలీ, మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన అనంతరం డీఎం డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. దీంతో ఆగ్రహించి స్థానికులు కారును ధ్వంసంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డీఎం సిబ్బంది బైక్‌పై పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం మొదట మహిళను ఆమెబిడ్డను ఢీకొట్టిందని, తరువాత అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టిందని అక్కడి వారు చెప్పారు. కూలీలు రాజస్థాన్ వాసులని, గాయపడిన వారిని చికిత్స కోసం దర్భంగా మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 27 యేళ్ల గురియాదేవి, ఆమె 7 యేళ్లకూతురు, డీఎంసిహెచ్ కార్మికుడు రాజస్థాన్‌కు చెందిన అశోక్‌సింగ్‌గా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని, బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు..

# ఆ స్థానంలో విదేశాంగమంత్రి



**న్యూఢిల్లీ,నవంబరు 21 :** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ ప్లస్ సమావేశానికి హాజరు కాకూడదని మోడీ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ వివాదంలో ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ప్రకటించినా గాజాలో అమాయకులు మరణాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. నేడు జరుగనున్న సదస్సుకు నరేంద్ర మోడీ గైర్హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధంపై చర్చించనున్నారు. ప్రధాని తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ నిరాకరించారు.

ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్‌నుగైర్హాజరైంది. ఇక బ్రిక్స్‌లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగంగానే ఇజ్రాయెల్‌ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్‌అవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ ఆపాలని ఐరాసా భద్రతా మండలి తీర్మానం కోసం ఒత్తిడి చేసేందకు ఈ సమావేశం జరుగనుంది. ఇక గాజా మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామం కోసం అంతర్జాతీ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఐరాసాలో నేడు భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి,శాంతియుత పరిస్థతులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాడ్ చేసింది. ఈసంక్షోభంలో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. హమాస్ రాజకీయ విభాగానికి అధికారి హనియే కూడా ఈ డీల్‌కు అంత్యత దగ్గర్లో ఉన్నామని ప్రకటించారు.

# రామ మందిర ప్రారంభోత్సవం వేళ..

# అయోధ్యలో 'టెంట్ సిటీ'లు



**లక్నో,నవంబరు 21 :** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున తరలివచ్చే భక్తులు వసతి సౌకర్యార్థం 'టెంట్ సిటీ'లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిరం ప్రారంభోత్సవానికి ముహూర్తం సమీపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 22న నిర్వహించు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి తాత్కాలిక వసతి కల్పించేందుకుగానూ డేరాలతో 'టెంట్ సిటీ' లుఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య అభివృద్ధి ప్రాదికార సంస్థల ఆధ్వర్యంలో ఇక్కడి మాజా గుప్తర్ ఘాట్,బాగ్ బీజేసీ, బ్రహ్మకుండ్ తదితర చోట్ల తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 'మాజా గుప్తర్ ఘాట్ వద్ద 20 ఎకరాల్లో 25 వేలమందికి, బ్రహ్మకుండ్ వద్ద 30వేల మందికి,బాగ్ బీజేపీ వద్ద 25వేల మందికి వసతి కల్పిస్తాం. కార్ సేవక్ పురం, మణిరాం దాస్ కంటోన్మెంట్ తదితర చోట్ల కూడా ఇటువంటి వసతి ఏర్పాటు చేస్తాం అని వివరించారు. శీతాకాలంలో ఈ వేడుక నిర్వహిస్తు నేపథ్యంలో ..చలి బారి నుండి భక్తులకు ఉపశమనం కల్పించే విధంగా ఈ టెంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పరుపులు, దుప్పట్ల ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయన్నారు. ఆహార నిల్వల ఏర్పాట్లు, వైద్య శిబిరాల వంటివి ఉంటాయని చెప్పారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలకు అనుగుణంగా ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటికే ఆహ్వానం అందిన విషయం తెలిసిందే.

# అయోధ్యలో పూజారి పదవికి దరఖాస్తులు

## 20 పోస్టులకు 3 వేల అప్లికేషన్లు

**లక్నో, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అర్చకుల పోస్టులకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. 20 పోస్టులకు దాదాపు 3 వేల దరఖాస్తులు వచ్చాయని రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. వీరిలో 200 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి అంతిమంగా 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 200 మందికి అయోధ్యలోని విహెచ్‌పి ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను పూజారులుగా నియమిస్తారు. అలాగే వీరికి ఆరునెలల శిక్షణ అనంతరం వివిధ పోస్టుల్లో నియమిస్తారు. అయితే ఈ పోస్టులకు ఎంపిక కాని అభ్యర్థులకు సైతం ట్రైనింగ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. భవిష్యత్తులో అర్చక పోస్టుల ఖాళీలు ఏర్పడిన వారికే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్సాస్‌లో నైట్‌క్లబ్‌పై విరుచుకుపడిన మెరైన్స్

**టెక్సాస్, నవంబరు 21:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న ఆస్టిన్ నైట్‌క్లబ్‌లో ఘర్షణ చోటుచేసుకున్నది. మెరైన్ దళాలు, సాధారణ పౌరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. సిక్త్ స్ట్రీట్‌లో ఉన్న వూడూ రూమ్ నైట్‌క్లబ్ వద్ద ఓ మెరైన్ ఫోన్‌ను తీసి ఓ మహిళ రోడ్డుపై విసిరేసింది. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో వైట్ హుడీ దుస్తులు వేసుకున్న ఓ వ్యక్తి.. మెరైన్స్‌పై పంచ్‌లు విసిరాడు. దీంతో రెండు గ్రూపుల్లోని వ్యక్తులు ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఓ వ్యక్తిని కిందపడేసి మరీ మెరైన్స్ దాడి చేశారు. ఆ తర్వాత స్థానిక పోలీసులు వచ్చి ఆ గొడవను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# 26/11 ముంబయి పేలుళ్లకు 15యేళ్లు

## 'లష్కరే'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్



**న్యూఢిల్లీ,నవంబరు 21 :** పాక్ కేంద్రంగా పని చేస్తున్న లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థ జాబితాలో ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. ముంబయి పేలుళ్లకు 15 యేళ్ల పూర్తికావొస్తున్న వేళ.. ఇజ్రయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15యేళ్లు కావస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన 'లష్కరే తోయిబా'ను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీనికోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ ..ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్రసంస్థ. భారత పౌరులతోపాటు వందలాది మందిని పొట్టన బెట్టుకుంది. 2008 నవంబర్ 26 ఈ ఉగ్రసంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెలోలన ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. అని ఇజ్రాయెల్‌ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్‌ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్‌నుకోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే .. లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పని చేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొలాబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్‌హౌస్.. ఇలా వరుసగా 12చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదాపు 60గంటలపాటుట సాగిన మారణ హోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో భారతీయులతోపాటు 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.

# చరిత్ర పుస్తకాల్లో రామాయణ, భారత పాఠాలు

## ఎన్‌సిఇఆర్‌టి కీలక సిఫార్సులు

**లక్నో,నవంబరు 21 :** సాంఘిక శాస్త్రంలోని చరిత్ర అంశాన్ని నాలుగు భాగాలుగా విభజించాలని ఎన్‌సిఇఆర్‌టి సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో క్లాసిక్ పీరియడ్ కింద రామాయణ, మహాభారతాలను భోధించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేర్పుల విషయంలో నేషనల్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కమిటీ కీలక సిఫార్సు చేసింది. చరిత్ర పుస్తకాల్లో రామాయణం మహాభారతం వంటి ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు తరగతి గదుల్లోని గోడలపై రాజ్యాంగ పీఠికను స్థానిక భాషల్లో రాయాలని ఎన్‌సీ ఈ ఆర్‌టీ కమిటీ సూచించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాంఘికశాస్త్రానికి సంబంధించి ఎన్‌సిఇఆర్‌టి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ.. ఈ సబ్జెక్టులోని పాఠ్యాంశాల్లో పలు మార్పులను ప్రతిపాదించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 'ప్రస్తుతం సాంఘిక శాస్త్రంలో ఉన్న చరిత్రను ప్రాచీన,మధ్య ఆధునిక యుగాలు'గా విభజించారు. అయితే, మన చరిత్రను నాలుగు భాగాలుగా విభజించాలని ప్యానెల్ సిఫార్సు చేసింది. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం..ఇలా నాలుగు భాగాలుగా వర్గీకరించి చరిత్రను బోధించాలి. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు,పురాణాలు చేర్చాలి. రాముడంటే ఎవరు? ఆయన ఉద్దేశాలు ఏంటి? అనేది విద్యార్థులు తెలుసుకోవాలి. ఇతిహాసాలు గురించి విద్యార్థులు కొంతవరకైన తెలుసుకోగలగాలి' అని ఈ కమిటీ ఛైర్మన్ సీఐ ఐజాక్ వెల్లడించారు.చరిత్ర పుస్తకాల్లో భారతీయు రాజుల పాలనకు మరింత ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. సుభాష్ చంద్రబోస్‌వంటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి పాఠాల్లో చేర్చాలని పేర్కొంది.

# సింగపూర్‌లో దోషిగా తేలిన భారతీయ జైలు వార్డెన్

**సింగపూర్, నవంబరు 21:** సింగపూర్‌లో ఉన్న భారతీయ సంతతికి చెందిన జైలు వార్డెన్ ఓ కేసులో దోషిగా తేలారు. ఖైదీని మరో జైలుకు తరలించేందుకు అతను ఓ ఖైదీ నుంచి రూ. 83 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 56 యేళ్ల కోబి కృష్ణ అయ్యవూ అనే వ్యక్తిపై విచారణ చేపట్టారు. జైలు వ్యవస్థకు చెందిన సిస్టమ్‌కు యాక్టివేట్ చేసేందుకు అతడు తన తోటి ఉద్యోగుల్ని రెచ్చగొట్టినట్లు తేలింది. జనవరిలో దోషి కృష్ణకు చెందిన తుది తీర్పును జడ్డి వెలువరించనున్నారు. కోబిపై మొత్తం పది నేరాభియోగాలు నమోదు అయ్యాయి. ఖైదీ చాంగ్ కెంగ్ చయ్ నుంచి అతను లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2015 సెప్టెంబరు నుంచి 2016 మార్చి వరకు అతను లంచం తీసుకున్నాడు. కారు లోను ఇన్‌స్టాల్‌మెంట్, ఇంటి నిర్మాణం, బర్త్‌డే సెలబ్రేషన్స్ కోసం అతను ఆ లంచాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. చాంగ్ అనే ఖైదీకి 2005లో 20 యేళ్ల జైలుశిక్ష పడింది. గర్ల్‌ఫ్రెండ్ కుమారుడిని వేధించిన కేసులో అతను శిక్ష అనుభవిస్తున్నాడు.

**IN THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, AT HYDERABAD**
1st Floor, Triveni Complex, Abids, Hyderabad

**O.A.No.629 of 2023**

**Between**
**M/s. City Union Bank Ltd.,**
**Rep. by its Branch Manager,**
D.No.1-55/3/2, Plot No.23, Madeenaguda, Near Miyapur Police Station,
Miyapur, Hyderabad - 500050. **... Applicant**

and

**M/s. Dr. Macs Bio Pharma Pvt. Ltd.,** Rep. by its Managing Director,
Plot No.32/A, Western Hills, Opp. JNTU, Kukatpally,
Hyderabad - 500085 **& Others** **.... Defendants**

**SUBSTITUTED SERVICE OF SUMMONS UNDER RULE 23 (Viii) OF DRT (PROCEDURE) RULES, 1993**

To
**D1.** **M/s. Dr. Macs Bio Pharma Pvt. Ltd.,** Rep. by its Managing Director, Plot No.32/A, Western Hills, Opp. JNTU, Kukatpally, Hyderabad - 500085.
**D2.** **Smt. Murugulla Sobha,** W/o. M. Adharvana Chari, Aged : 51 Years, Female, 2-22-311/32A, Western Hills, JNTU Road, Opp. : JNTU, Kukatpally, Hyderabad - 500085.
**D3.** **Sri. Murugulla Adharvana Chari,** S/o. Narasimham, Aged : 55 Years, Male, 2-22-311/32A, Western Hills, JNTU Road, Opp. : JNTU, Kukatpally, Hyderabad - 500085.

**PAPER PUBLICATION OF SUMMONS**

Whereas, **O.A.No.629/2023** was listed before the Hon'ble Presiding Officer / Registrar on **22-12-2023.**

Whereas, this Hon'ble Tribunal is pleased to issue Summons / Notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of Debts of **Rs.22,39,840.09 Pa.** (application along with copies of documents etc. annexed).

In Accordance with Sub-section (4) of Section 19 of the Act, you, the Defendant are directed as under :

(i) to show cause within Thirty Days of the Service of Summons as to why Relief prayed for should not be granted;

(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under Serial Number 3A of the Original Application;

(iii) you are restrained from dealing with or Disposing of Secured Assets or such other assets and properties disclosed under Serial Number 3A of the Original Application, pending hearing and disposal of the application for attachment of properties;

(iv) you shall not transfer by way of Sale, Lease or Otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under Serial Number 3A of the Original Application without the prior approval of the Tribunal;

(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Registrar,** on **22-12-2023 at 10.30 a.m.** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date **16-11-2023.**

**DEBTS RECOVERY TRIBUNAL-II,**
Signature of the Officer Authorised to Issue Summons, Hyderabad

## సోనియా, ఇందిరాగాంధీలను విమర్శిస్తే సహించం

### కాంగ్రెస్ సీనియర్ నేత విహెచ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** సోనియాగాంధీ, ఇందిరాగాంధీని విమర్శిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటం కాంగ్రెస్ శ్రేణులు సహించరని అడ్డగోలుగా మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగంవాటిల్లకుండా బాధ్యతతో ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హెచ్చరించారు. గాంధీ భవన్‌లో విలేఖరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ నిన్నటి వరకు సోనియాగాంధీని మాత్రమే కెసిఆర్ తిట్టేవారు గరీబీహఠావో అని పేదలను ఆదుకున్న స్వర్గీయ ప్రధాని ఇందిరను తిడుతున్నాడు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండురూపాయల కిలో బియ్యం పథకాన్ని ఉదహరిస్తూ ఇందిర పాలనలో ఆకలిచావులు వుండేవని అందుకే ఎన్టీర్ రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చాడని చరిత్రను కెసిఆర్ వక్రీకరణ చేస్తున్నాడని ఆరోపించారు. ఇందిరాగాంధీని విమర్శిస్తే తెలంగాణలో ఏ ఒక్క మహిళ మీకు ఓటు వేయరు మీకు ఓటమి భయం పట్టుకొంది. అందుకే ఇందిరా గాంధీని విమర్శిస్తున్నావు. సోనియా గాంధీ, ఇందిరాగాంధీలను విమర్శిస్తే తెలంగాణ మహిళలు తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు. సోనియా, ఇందిరలపై విమర్శలు మానుకోవాలని కెసిఆర్‌కు హితవు చెప్పారు. అఃలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదేశం మేరకు రేపటి నుంచి 15 నియోజకవర్గాలలో ప్రచారం చేస్తాను.

## పార్లమెంటులో బిసి బిల్లు సాధించడమే అంతిమ లక్ష్యం

### ఎంపి ఆర్ కృష్ణయ్య

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి బీసీలకు చేస్తామని చెప్పడం తాము స్వాగతిస్తున్నామని.. కానీ పార్లమెంటులో బీసీ బిల్లు సాధించడమే తమ అంతిమ లక్ష్యమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తెలి పారు.
మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీజేపీ బీసీలకు సీఎం పదవి ప్రక టించడంతోనే సరిపెట్టడం కాదని.. పార్ల మెంటులో బీసీ బిల్లు పెడితే పార్లమెంట్‌లో చట్టసభల్లో బీసీలకు 50 శాతం అసెంబ్లీ, పార్ల మెంటు స్థానాలు రిజర్వు అవుతాయని దాంతో బీసీలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉంటా రన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులు తమిళనాడులో స్టాలిన్, బి హార్‌లో నితిష్‌కుమార్, కర్ణాటకలో సిద్ధరామయ్య, మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాట్‌లు బీసీ బిల్లుపై సానుకూలంగా ఉన్నారని అన్నారు.

# అసెంబ్లీ అభ్యర్థుల్లో పలువురు నేర చరితులే

## బిఆర్ఎస్‌లో 48 శాతం, కాంగ్రెస్‌లో 71 శాతం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి పోటీచేస్తున్న బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీ అభ్యర్థుల్లో అనేకులు నేర చరితులేనని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో నేర చరితులకు ప్రజలు ఓటు వేయవద్దని, మంచి గుణగణాలు కలిగి, ప్రజా సేవ చేసేవారికే ఓటు వే యాలని ఆయన కోరారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు గెలుగు గుర్రాల వేటలో నేర చరితులకు పెద్ద పీట వేయడం బాధాకరమని అన్నారు. అధికార బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న వారిలో 48 శాతం మంది అభ్యర్థులపై క్రిమినల్ కేసులున్నాయని, బిజెపి తరపున ఎన్నికల బరిలో వున్న వారిలో 70 శాతం మందిపై ఇదే తరహా కేసులున్నాయని ఆయన తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ వరకు వస్తే 71 శాతం అభ్యర్థులపై క్రిమినల్ కేసులుండగా బిఆర్ఎస్‌కు మిత్ర పక్షంగా వున్న మజ్లిస్ తరపున పోటీచేస్తున్న వారిలో 50 శాతం మందిపై నేరచరిత్ర వుందని ఆయన తెలిపారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు ప్రధాన పార్టీల తరపున 360 మంది అభ్యర్థులు బరిలో వున్నారని, వీరిలో 226 మందికి నేర చరిత్ర వుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ కేసులతో పాటు ఉద్యమం సందర్భంలో మరికొన్ని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినందుకు మరికొన్ని వేరుగా నమోద య్యాయని ఆయన వివరించారు. ఎన్నికల్లో పోటీచేస్తున్న సగం మంది అభ్యర్థులపై భూ ఆక్రమణలు, బెదిరింపులు, ఇతర నేరాలకు సంబంధించిన కేసులున్నాయని ఆ యన తెలిపారు. వీరిలో అత్యధికంగా పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై 89, బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్‌పై 89 కేసులున్నాయని ఆయన తెలిపారు. వీరి తరువాత బిజెపి నాయకుడు బండి సంజయ్‌పై 59, ఖానాపూర్ కాం గ్రెస్ అభ్యర్థి వెడ్మ బొజ్జుపై 52, ఈటెల రాజేందర్‌పై 44 కేసులున్నాయని ఆయన తెలిపారు.

## తెలంగాణలో మూడు రోజులు వర్షాలు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలోని పలు ప్రాంతాల్ల మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళా ఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలు స్థిరంగా కొనసాగుతున్నాయని తెలిపింది.
వీటి ప్రభావంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరికొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే వీలుందని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు. ముఖ్యంగా ఈశాన్య దిశ నుండి వీస్తున్న కింది స్థాయి గాలుల కారణంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉష్ణోగ్రతలు తగ్గినట్లు తెలియచేసింది.

## సివిల్ జడ్జీల ఫలితాలు విడుదల

### డిసెంబర్ 1న ఇంటర్వ్యూలు

### హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 30 న నిర్వహించిన సివిల్ జడ్జీలు (డైరెక్ట్ రిక్రూట్ మెంట్) పోస్టుల రాత పరీక్ష ఫలి తాలు విడుదలయ్యాయి. డిసెంబర్ 1న సా యంత్రం 4.45 గంటలకు ఓరల్ ఇంట ర్వ్యూలు నిర్వహించనున్నట్లు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ మంగళవారం తెలిపారు. కాల్‌లెటర్లు అభ్యర్థులకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. రెండు ఫొటో లతోపాటు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంట ర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

## రాజకీయాలకు అతీతంగా బిసి అభ్యర్థులను గెలిపించుకుందాం

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంఘాల సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), నవంబరు 21, ప్రభాతవార్త:** రాజకీయాలకు అతీతంగా బీసీల ఓట్లు బీసీ అభ్యర్థులకు వేసి, బీసీ అభ్యర్థులందరినీ గెలిపించుకుందామని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ బీసీ సంఘాలు, బీసీ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ రెండు, మూడు దశాబ్దాలుగా చేస్తున్న రాజకీయ పోరాటానికి స్పందించి, బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని ప్రకటించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల గురించి మేనిఫెస్టోలో చేర్చలేదని, ఇటువంటి పరిస్థితుల్లో బీసీల మద్దతు ఎవరికి ఇవ్వాలనే చర్చ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సమావేశంలో జరిగిందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రధాన పార్టీలలో ఉన్న బీసీ అభ్యర్థులకే మద్దతు పలకాలని బీసీ సంక్షేమ సంఘం, బీసీ కుల సంఘాల జేఏసీ సంయుక్తంగా రాకీయ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అన్ని పార్టీల కన్నా బీసీ సీఎం నినాదంతో బీజేపీ ముందు వరుసలో ఉందని, బీజేపీ నిర్ణయాన్ని బీసీలందరూ స్వాగతించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంఘాల నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దుర్గయ్య గౌడ్, తాటికొండ విక్రంగౌడ్, కనకాల శ్యాంకుర్మా, సింగం నగేశ్‌గౌడ్, సదా నందం, జాజుల లింగంగౌడ్, గొడుగు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం తాండూరులో పోలీసులు పట్టుకున్న నగదు

## తాండూరులో రూ.40లక్షల నగదు పట్టివేత

**తాండూరు, నవంబరు 21, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో పోలీసులు రూ.40లక్షల నగదును పట్టుకున్నారు. పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై నగదును తీసుకువెళ్తుండగా పోలీసులు తనిఖీ చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. పెద్దేముల్ మండలం మారెపల్లిలోని సుమిత్రాకాటన్ మిల్లుకు చెందిన వినయ్ గార్గ్, వీరారెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు రెండు బ్యాగుల్లో రూ.40లక్షల నగదును తీసుకువెళ్తుండగా పోలీసులు అనుమానంతో బైక్‌ను ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద రూ.40 లక్షల నగదు కనిపించడంతో స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కాగా నగదును వారు ఎక్కడికి తరలిస్తున్నారనే విషయంపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదును స్క్రీనింగ్ కమిటీ సభ్యులకు అప్పగిస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

## రేపటి వరకు ఎంఇడి, ఎంపిఇడి కౌన్సెలింగ్

### 24, 25 తేదీల్లో వెబ్ ఆప్షన్లు

### సిపిజిఇటి కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023కు సంబంధించి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌కు 23 వరకు అవకాశం కల్పించారు. దరఖాస్తులను ఈ నెల 23 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24, 25 తేదిల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ నెల 25న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేపడతారు. సీటు పొందిన వారు ఈ నెల 28 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించినట్టు ప్రకటనలో తెలిపారు.

## కామారెడ్డిలో కెసిఆర్, సిరిసిల్లలో కెటిఆర్ ఓడిపోతున్నారు

### టిపిసిసి ఎస్‌టి సెల్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కామారెడ్డిలో మున్సిపల్‌శాఖ మంత్రి కెటిఆర్ సిరిసిల్లలో ఓడిపోవడం ఖాయమని కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి, టికాంగ్రెస్ ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అబద్దాలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చినారని ఆయన అన్నారు.
కాంగ్రెస్ 85సీట్లు గెలుచుకోబోతున్నదని అని ఆయన అన్నారు. గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని కెసిఆర్ గతంలలో నమ్మబలికారని దుయ్య బట్టారు. ప్రజలు వన్‌సైడ్‌గా కెసిఆర్‌ను ఓడించాలని నిర్ణయించుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం తప్పదు. కాంగ్రెస్ హయాంలో 24లక్షల మందికి పోడు భూములు ఇచ్చాం కెసిఆర్ ఎంతమందికి ఇచ్చారో వివరించాలని డిమాండ్ చేశారు. నియమాకలు చేయకుండా కెటిఆర్ సిగ్గులేకుండా నిరుద్యోగులతో మీటింగ్ పెట్టారు. కెసిఆర్ పాలనలో అన్నివర్గాలకు అన్యాయం జరిగింది.



మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి కోళ్ల ఫారంలో మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

## రూ.19 లక్షల విలువైన మద్యం సీజ్

### మాజీ సర్పంచ్‌సహా ముగ్గురిపై కేసు నమోదు

**తలకొండపల్లి, నవంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండడంతో రోజురోజుకు ఆయా పార్టీల నాయకులు మద్యం, డబ్బులతో పట్టుబడుతున్నారని ఎలక్షన్ స్పెషల్ అడిషనల్ డిసిపి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు, తలకొండపల్లి ఎస్సై శ్రీనుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి నరసింహారెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లిలో మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డికి చెందిన కోళ్ల ఫారంలో అక్రమంగా మద్యాన్ని నిల్వ చేసినట్లు తమకు విశ్వసనీయ సమాచారం అందిందన్నారు. దాంతో పోలీస్ బృందంతో వెళ్లి పరిశీలించగా మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి కోళ్ల ఫారంలో 1760 లీటర్ల లిక్కర్,9792 బాటిల్స్‌తో అక్రమంగా నిల్వ చేశారని వాటిని వెంబడే పట్టుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.మొత్తం మద్యం బాటిళ్ల నిల్ల 19.38 లక్షల రూపాయల విలువ లిక్కర్‌ను అక్రమంగా దాచి పెట్టడంతో మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డితో పాటు యాదయ్య,రాజు ,లక్ష్మారెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా అక్రమంగా మద్యాన్ని దాచిన తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీను, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివాదిగా న్యాయాధికారిని పెడతారా?

### యువ న్యాయవాదులకు శిక్షణ అవసరం

### బార్ అసోసియేషన్ లేదా కౌన్సిల్ చొరవ చూపాలి

### హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్ అరాధే

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** పిటిషన్‌లో ప్రతివాదిగా న్యాయా ధికారిని పెడతారా? ఇదేం పద్ధతి... ఓ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన ఇది. సోమవారం ఉన్నత న్యాయస్థానంలో ఒక ఎగ్జిక్యూషన్ పిటిషన్ (ఇపి) విచారణ సందర్భంగా ప్రతివాదిగా సీనియర్ సివిల్ జడ్జిని చేర్చిన విషయం చీఫ్ జస్టిస్ గమనించి ఆశ్చర్యపోయారు.
అలా ఎందుకు చేర్చాల్సి వచ్చిందో పిటిషనర్ న్యాయవాదిని అడగ్గా బదులిచ్చేందుకు నీళ్ల నమిలారు. సివిల్ జడ్జిని ప్రతివాదిగా చేర్చడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ జడ్జికి నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పిటిషన్ ఎలా ఫైల్ చేయాలో తెలియక న్యాయాధికారిని ప్రతివాదిగా చేర్చారని తెలుసుకున్న సీజే న్యాయవాద వృత్తిలోని వచ్చిన యువ న్యాయవాదులకు శిక్షణ అవసరమని అన్నారు. కర్ణాటక హైకోర్టులో తాను న్యాయమూర్తిగా ఉన్నప్పుడు శిక్షణా తరగతులు నిర్వహించామని ఇక్కడ కూడా అలాంటి కార్యక్రమాన్ని చేపట్టాల్సిన ఆదేశించారు. బేసిక్ ఫౌండేషన్ ప్రోగ్రాం చేపట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ చైర్మన్‌కు సూచించారు.
పిటిషన్ ఎలా రూపొందించాలి...ఎలా రాయాలి...ప్రార్థన ఎలా ఉండాలి? అనే విషయాలపై స్వల్పకాలిక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల కనీస అవగాహన ఏర్పడుతుందని సీజే తెలిపారు.

## కెటిఆర్-గోరెటి వెంకన్న ఇంటర్వ్యూ నిర్వాహకుడిపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** అమరవీరుల స్మారకం ప్రాంగణంలో ఇటీవల కెటిఆర్, గోరెటి వెంకన్న నిర్వహించిన ఇంటర్వ్యూపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ప్రభుత్వానికి చెందిన భవనం లో ఇంటర్వ్యూ నిర్వహించారని, కాంగ్రెస్ నాయకుడు నిరంజన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేశారు. దీంతో సీఈవో వికాస్‌రాజ్ ఈ ఫిర్యాదును హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారికి పంపించారు. సంబంధిత రిటర్నింగ్ అధికారికి ఈ ఫిర్యాదు చేరగా... పరిశీలించారు. అనంతరం తగిన చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి సైఫాబాద్ పోలీసులకు సూచించారు. ఈ విషయంలో పోలీసులు దర్యాప్తులో అనుమతి లేకుండా ఇంటర్వ్యూ చేసినట్లు గుర్తించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు అనుమతి లేకుండా ఇంటర్వ్యూ చేసినందుకు నిర్వాహకుడిపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రదేశంలో ఇంటర్వ్యూతోపాటు డ్రోన్ ఎగురవేసినట్లు పోలీసులు తేల్చారు. దీంతో డ్రోన్ ఎగురవేసిన నిర్వాహకుడు ఎవరనే వివరాలను పోలీసులు సేకరించే పనిలో ఉన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు నాయకులు ప్రభుత్వ సంస్థలను వారి కార్యకలాపాల కోసం వినియోగించుకోరాదని పోలీసులు తెలిపారు.

**టిహబ్‌లో యువతతో కెటిఆర్ సమావేశం-ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు**

మరోవైపు ఎన్నికల సమయంలో అధికార భవనాలను వాడుకుని దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు,మంత్రి కల్వకుంట్ల తారక రామా రావుపై ఫిర్యాదు చేసింది. దీంతో ఎన్నికల కమి షన్ దర్యాప్తు చేసింది. అధికారులు తెలిపిన వివ రాల ప్రకారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో యు వతతో మంత్రి కెటిఆర్ సమావేశం నిర్వహిం చారని... ప్రచారం కోసం టీహబ్‌ను వాడు కున్నా రని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ కెటిఆర్‌పై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. అధికార హోదాను దుర్వినియోగం చేసినందుకు కెటిఆర్‌పై తగిన చర్యలు తీసుకో వాలని కోరింది. దీంతోపాటు రాజకీయ కార్య క్రమాలు నిర్వహించకుండా ప్రభుత్వ సంస్థలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది.

## మహేష్ కన్వీనర్‌గా కాంగ్రెస్ మిత్రపక్షాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మిత్రపక్షాల సమన్వయ కమిటీ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ కన్వీనర్‌గా ఏర్పాటైంది.
కమిటీలో మిత్రపక్ష పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ,టిజెఎస్ నాయకులకు స్థానం కల్పించారు. కాంగ్రెస్ పార్టీనుంచి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, జాతీయకిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, సిపిఐ నుంచి జాతీయ ఉపాధ్యక్షుడు చాడవెంకటరెడ్డి, బాలమల్లేశం, ఈటి నర్సింహా, టిజెఎస్ నుంచి అధ్యక్షుడు కోదండరామ్, ప్రొ.విశ్వేశర్‌రావు, బక్రుద్దీన్ తదితరులు ఉన్నారు.

## లాసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తుకు రేపటి వరకు అవకాశం

### 23 వరకు దరఖాస్తుల స్వీకరణ, 30న సీట్ల కేటాయింపు

### అందుబాటులో 8,000 సీట్లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ నోటిఫికేషన్ ఈ నెల 11న జారీ చేసిన విషయం తెలిసిందే. నోటిఫికేషన్‌లో భాగంగా ఈ నెల 21 వరకు దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. అదికాస్త ఈ నెల 23 వరకు పొడిగించినట్టు కౌన్సెలింగ్ అధికారులు తెలిపారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. నోటఫికేషన్ ఈ నెల 11న వెలువడిన అనంతరం 21 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అయితే అభ్యర్థుల నుంచి దరఖాస్తు గడువు పొడిగించాలని విజ్ఞప్తుల రావడంతో గడువును 23 వరకు పొడిగించినట్టు తెలుస్తోంది. 24న అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటి స్తారు. 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించారు. 30న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు డిసెంబర్ 1 నుంచి నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 22 కాలేజీల్లో 4790 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో రాష్ట్రంలో 17 కాలేజీల్లో 930 సీట్లు అందబాటులో ఉన్నాయి.

## కాంగ్రెస్ అభ్యర్థులు వినోద్, వివేక్ ఇళ్లు, కార్యాలయాల్లో ఐటి సోదాలు

● హైదరాబాద్, బెల్లంపల్లి, చెన్నూరులో తనిఖీలు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ ఐటి అధికారుల దాడుల పరంపర కొనసాగుతూనే వుంది. ఇ ప్పటి వరకు కాంగ్రెస్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేసిన ఐటి అధికారులు తాజాగా మంగళవారం నాడు కాంగ్రెస్ అభ్యర్థులుగా బెల్లంపల్లి, చెన్నూరు నియోజికవర్గాల నుంచి పోటీచేస్తున్న గడ్డం వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామిల ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లోని వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి ఇళ్లు, కార్యాలయాలతో పాటు బెల్లంపల్లి, చెన్నూరులలో ఎన్నికల సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న కార్యాలయా లలోనూ ఈ దాడులు జరిగాయి. తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో ఐటి అధికారులు పలు బృందాలుగా ఏర్పడి హైదరాబాద్‌లోని వినోద్ వెంకటస్వామి, వి వేక్ వెంకట స్వామి ఇళ్లు, కార్యాలయాలకు సాయుధ పోలీసు గస్తీతో వచ్చారు. అనంతరం తాము ఎందుకు వచ్చిందో చెబుతూ ఇళ్లు, కార్యాలయాలలో ఆరు గంటల పాటు తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పత్రాలను జప్తు చేశారు. ఈ నెల 13వ తేదీన హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో గల వివేక్ వెంకట స్వామి కి చెందిన విశాఖ ఇండస్ట్రీస్ నుంచి బషీర్‌బాగ్‌లో గల విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే మరో కంపెనీ ఖాతాకు ఎనిమిది కోట్ల రూపాయల నగదు బ దిలీ అయ్యింది, ఈ నగదు బేగంపేట్‌లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులో గల విశాఖ ఇండ స్ట్రీస్ ఖాతా నుంచి బషీర్‌బాగ్‌లో గల విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లి మిటెడ్‌కు చెందిన ఐడిబిఐ బ్యాంకు ఖాతాకు బదిలీ అయ్యింది. కాగా ఈ నగదు అక్రమంగా బదిలీ జరిగిందని, ఎన్నికల ఖర్చు కోసమే వీటిని బదలాయించారనే అభియోగంతో నగర పోలీసులు జప్తు చేయడం సంచలనం రేపింది. ఈ విషయాన్ని ఈ నెల 19వ తేదీ వరకు పోలీసులు గోప్యంగా వుంచి, నగదు జప్తు విషయాన్ని అదే రోజున మీడియాకు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ఇలా ఒక సంస్థకు చెందిన ఎనిమిది కోట్ల రూపాయలను అక్రమ బదలాయింపు అభియోగం కింద పోలీసులు జప్తు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇదే సమయంలో రెండు బ్యాంకు ఖాతాలను కూడా పోలీసులు జప్తు చేశారు. దీనిపై పోలీసులు ఆదివారం నాడు ఈడీతో పాటు ఐటి అధికారులకు కూడా సమాచారం అందించారు. ఈ సమాచారం ఆధారంగా మంగళవారం నాడు ఐటి అధికారులు వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామి ఇళ్లతో పాటు కార్యాలయాలపై దాడులు చేశారని తెలిసింది. కాగా ఐటి దాడుల సమయంలో ఐటి అధికారులు వినోద్, వివేక్ ఇళ్లు, కార్యాలయాల నుంచి పత్రాలు మాత్రమే తీసుకువెళ్లారు. ఎలాంటి నగలు, నగదును తీసుకుపోలేదని సమాచారం. మరోవైపు వినోద్ వెంకటస్వామి, వివేక్ వెంకటస్వామిలను టార్గెట్ చేసిన ఐటి అధికారులు హైదరాబాద్, బెల్లంపల్లి, చెన్నూరులలో గల వారి అనుచరుల ఇళ్లపైనా దాడులు నిర్వహించి సోదాలు చేయడం కలకలం రేపింది. ఐటి అధికారుల సోదాల సందర్భంగా హైదరాబాద్‌తో పాటు బెల్లంపల్లి, చెన్నూరులలో కాంగ్రెస్ కార్యకర్తలు ఐటి అధికారుల తీరును నిరసిస్తూ ఆందోళన చేబట్టారు.

# బిఆర్‌ఎస్‌ను పాతేద్దాం..

## కెసిఆర్ అవినీతితోనే కాళేశ్వరం కూలింది

### విజయభేరి సభల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి పాతేద్దామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, వనపర్తి విజయభేరి సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పాలమూరు ఎంపీగా కేసీఆర్‌ను గెలిపించినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టేనన్నారు. ఇందిరమ్మ పాలనతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. బడి, గుడి, ఉద్యోగం సాగునీరుఅందుతుందని కాంగ్రెస్ వస్తేనే పేదల బతుకులు మారుతాయన్నారు. బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటేనని, సామాన్యుల నడ్డి విరిచేలా నిర్ణయాలు ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ కేసీఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే బాగుపడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన బడుల్లోనే చదివి ఆ పార్టీనే విమర్శిస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో కట్టిన ప్రాజెక్టులు ఒక్కటీ చెక్కు చెదరలేదన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఎందుకు కూలుతున్నాయో చెప్పాలన్నారు. బంగారు తెలంగాణ కాదని, ఎమ్మెల్యేలు మంత్రులు వసూళ్లతో కమీషన్ల తెలంగాణగా మారిందన్నారు. ఇందరిమ్మ రాజ్యం కావాల, కమీషన్ల అవినీతి రాజ్యం కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. పాలమూరు బిడ్డగా జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసే అవకాశందక్కిందని, అలాగే ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాలు గెలిపించి తన గౌరవాన్ని కాపాడాలని కోరారు. రాష్ట్రంలో 100సీట్లు తీసుకొచ్చే బాధ్యత తన భుజాలమీద వేసుకుంటానన్నారు. డిసెంబర్ 9నాడు కాంగ్రెస్ జెండా ఎగురవేసి దొరలరాజ్యాన్ని బొందపెడ్తామన్నారు. ఇందరిమ్మ రాజ్యంలో ఏం చేశారని ప్రశ్నిస్తున్న కేసీఆర్‌కు నాగార్జున సాగర్, శ్రీశైలం, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్,బీమా, కల్వకుర్తి, జూరాల, శ్రీరాంసాగర్, దేవాదులా, ఎల్లంపల్లి ప్రాజెక్టులు కట్టి 70లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కేసీఆర్ సొంతూరు చింతమడకలో గుడి, బడి, రోడ్డు వేసింది ఇందరిమ్మ సర్కారే అనే స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో మెట్రో, హైటెక్ సిటీ, ఎయిరపోర్ట్ నిర్మించింది కాంగ్రెస్ పార్టేనని చెప్పారు.

# ఓటింగ్‌కు భాగ్యనగర్ దూరం

## 40 నుండి 55 శాతం మధ్యే పోలింగ్

## ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపని విద్యావంతులు

## ఆందోళనలో ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీలు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలకు నిలయమైన భాగ్యనగరం హైదరాబాద్‌లో ఓటింగ్‌లో మాత్రం వెనకబడిపోతోంది. ఓట్లు వేయాలనే తప్పన కరువైంది. ఈ మహా నగరంలో విద్యాధికులు అధికంగా ఉన్నా, వారిలో అత్యధికులు ఓట్లు వేసేందుకు ముందుకు రావడం లేదు. ఫలితంగా రాష్ట్ర రాజధానిలోని అసెంబ్లీ నియోజకవర్గాలు చారిత్రాత్మకంగా తక్కువ ఓటింగ్‌కు ప్రసిద్ధి చెందాయి. గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 అర్బన్ స్థానాల్లో చాలా వరకూ గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 40 నుండి 55 మధ్య ఓటింగ్ నమోదవుతోంది. తెలంగాణలో ఈ నెల 30వ తేదీన ఒకే విడతగా అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనుంది. అయితే హైదరాబాద్‌లో మాత్రం తక్కువ ఓటింగ్ జరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘం మళ్లీ ఆందోళన చెందుతోంది. పోలింగ్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, కార్మికులు, ఇతర వర్గాలకు చెందిన అందరూ ఓట్లు వేసేందుకు వీలుగా 30వ తేదీన వేతనంతో కూడిన సెలవు ప్రకటించింది. అయితే పట్టణ ఓటర్లు మాత్రం తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కంటే సెలవును ఇతర వాటికే ఎక్కువ ఉపయోగిస్తుండటం విశేషం. ఇందు వల్లే ఇక్కడ 40 నుండి 55 శాతం వరకూ మాత్రమే ఓటింగ్ శాతం ఉంటోంది. 2009 2014, 2018లో తెలంగాణలో జరిగిన ఎన్నికల పోలింగ్‌ను పరిశీలిస్తే హైదరాబాద్ లోని చాలా అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఓటిం గ్ శాతం తగ్గుముఖం పట్టింది. ఇందులో హైదరాబాద్ జిల్లాలోని 15 స్థానాలతో పాటు, రెండు పక్క జిల్లాల్లోని మరో 9 పట్టణ స్థానాలు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ రీజియన్‌లో అత్యధిక ఓటర్లు ఉన్న అసెంబ్లీ స్థానం శేర్‌లింగంపల్లి కాగా, అతి తక్కువ ఓటర్లు ఉన్న సీటు చార్మినార్. 2009 ఎన్నికలతో పోలిస్తే 2018 ఎన్నికల్లో ఈ ప్రాంతంలోని 24 స్థానాల్లో ఓటింగ్ 17 శాతానికి పడిపోయింది.

2014 ఎన్నికలతో పోలిస్తే వీటిలో 13 స్థానాల్లో 2018లో పోలింగ్ శాతం తగ్గింది. రాష్ట్ర వ్యాప్తంగా 2009, 2014, 2018 అసెంబీన ఎన్నికలకు వరుసగా 72.72 శాతం, 74.2 శాతం, 73.74 శాతం చొప్పున ఓటింగ్ నమోదైంది. ఇదే సమయంలో హైదరాబాద్ పరిధిలోని అత్యధిక నియోజకవర్గాల్లో మాత్రం 50 శాతం దాటడం లేదు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం నమోదువుతుండగా, హైదరాబాద్‌లో మాత్రం తక్కువగా ఉండటం అటు ఎన్నికల సంఘంలోనూ, ఇటు రాజకీయ పార్టీల్లోనూ ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. విద్యావంతులు సోషల్ మీడియాలో చురుగ్గా ఉన్నా, ఓటింగ్‌కు మాత్రం దూరంగా ఉండటం గమనార్హం. పోలింగ్ రోజున సినిమాలు, షికార్లు, పార్కులు తదితర వాటికి వెళతారు తప్ప ఓట్లు వేసేందుకు క్యూలో మాత్రం నిలబడరనే వాదన ఉంది. పట్టణంలోని మురికివాడల్లో నివసించే వారు మాత్రం ఓట్లు వేసేందుకు వస్తున్నారని కాని, కాలనీలు, అపార్ట్‌మెంట్లు వంటి వాటిల్లో ఉండే వారు మాత్రం ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ రోజున బయటకు వచ్చి హైదరాబాద్ ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేస్తోంది. ఇది మన రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కు, విధి అని, ఇందులో అందరూ పాల్గొనాలని సూచించింది. ప్రజాస్వామ్య పండగ ఇది అని, ఈ స్ఫూర్తితో మనమంతా ఇందులో పాల్గొనాలని ఎన్నికల సంఘం చెబుతోంది.



తరగతి గదిలోనే కొట్టుకుంటున్న విద్యార్థులు

# ఒంగోలు రిమ్స్‌లో స్టూడెంట్ల బాహాబాహీ

## రెండు వర్గాల మధ్య యుద్ధకాండ

## ఒకరిపై ఒకరు ఫిర్యాదు

### ఘటనపై విచారణకు అధికారులు ఆదేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యవిద్యార్థుల పిడిగుద్దుల యుద్ధం కొనసాగింది. తరగతి గదిలోని ఇరు వర్గాలు బాహాబాహీకి దిగి తీవ్ర స్థాయిలో వివాదానికి తెరతీశారు. దేవాలయం లాంటి తరగతి గదిలోనే వీధిరౌడిల్లా వ్యవహరించి ఘర్షణకు దిగారు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఉద్రిక్త వాతావరణంతో ఏం జరుగుతుందోనన్న భయానక వాతావరణంలో విద్యార్థులు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. గతంలో రెండు వర్గాల మధ్య ఇదే రీతిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ వెంకటరమణ సమగ్ర విచారణ చేసి ఒక వర్గం విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేశారు. మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి హాస్టల్ మెస్ విషయంలో కొంతమంది కాంట్రాక్టర్ ద్వారా నడపాలని, మరికొంత మంది విద్యార్థుల ద్వారా నడపాలని పంతానికి దిగారు. కొంతమంది మద్యం తాగి వచ్చి తరచు వివాదాలు దిగుతున్నందున ఆగష్టు నెలలో ఈ విషయంపై సమగ్ర విచారణచేసి ప్రిన్సిపాల్ కొంత మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరిగింది. తరచు ఘర్షణలకు దిగుతున్న కొంత మంది మూడో సంవత్సరం విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపించివేశారు. ప్రవేటు హాస్టల్‌లో ఉంటూ ఆ వర్గం విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ ఉన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో లేకుండా బయటకు పంపించేందుకు కారణమైన కొంత మంది విద్యార్థులపై అక్కసు పెంచుకున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో సెమినార్ జరుగు తుండగా ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు హేళన చేసుకోవడం జరిగింది. ఈ విషయం మరింత ఘర్షణకు దారి తీసింది. కళాశాల అధ్యాపకులు క్లాస్ నుంచి వెళ్లిపోయిన తరువాత తరగతి గదిలోనే ఒకరిపై ఒకరు కాళ్లు చేతులతో దాడి చేసుకున్నారు. ఈవ్యవహారం ప్రిన్సిపాల్‌కుతెలియడంతో ఇరు వర్గాలను పిలిపించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. ఆ గొడవలో ఇరు వర్గాలకు చెందిన ఇరువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**ఘటనపై డిఎస్పీ సమగ్ర విచారణ**

ఒంగోలు రిమ్స్ కళాశాల మెడికల్ విద్యార్థుల ఘర్షణపై ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి సమగ్ర విచారణ చేపట్టారు. ఘర్షణకు బాధ్యులైన విద్యార్థులను పిలిపించి విచారించారు. సోదరభావంతో మెలగాల్సిన విద్యార్థులు ఘర్షణకు దిగి వీధిరౌడిల్లా వ్యవహరించడం ఏమిటంటూ విద్యార్థులను హెచ్చరించారు. ఈ వివాదానికి బాధ్యులైన విద్యార్థులపై ప్రిన్సిపాల్ వెంకటరమణ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వ్యవహారంలో ఇరువురు విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తలకు దారి తీయడం, విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడం జరిగింది. ఈ వ్యవహారంపై మరింత సమగ్ర విచారణ చేసి బాధ్యులైన విద్యార్థులపై సత్వరమే చర్యలు తీసుకొని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. కళాశాల యాజమాన్యం తొలుత గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యవహారం ఇంత వరకు దారితీసేది కాదని వారు పేర్కొన్నారు. మరో సంవత్సరకాలం తరువాత వైద్య వృత్తి చేపట్టనున్నట్లు ఈ విద్యార్థులు ఈ దాడులకు పాల్పడి కేసులు నమోదు కావడం బాధాకరమని పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మధ్య నెలకొన్న వివా దాన్ని చక్కదిద్ది తిరిగి మంచి వాతావరణాన్ని నెల కొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# చెలి



# నికారాగువా సుందరికి విశ్వకిరీటం

జీవితంలో ఒడిదొడుకులు సహజం ఎదురొడ్డి పోరవాలను అనుకూల దృక్పథంతో అడుగు ముందుకు వేయాలంటే మనసును అర్థం చేసుకోవడం ముఖ్యమంటోంది కొత్త విశ్వసుందరి షెనిస్ పలాసియోస్, ప్రపంచ వ్యాప్తంగా 90 దేశాలకు పైగా సుందరాంగిణుల్ని వెనక్కి నెట్టి తాజాగా ఈ ఏటి మిస్ యూనివర్స్‌గా అవతరించిందీ. నికరాగ్వా భామ. తద్వారా తన దేశానికి తొలి విశ్వ సుందరి కిరీటాన్ని అం. ఘనతనూ తన సొంతం చేసుకుంది. వృత్తిరీత్యా జర్నలిస్ట్ అయిన ఈ ముద్దుగుమ్మ అసలు అందాల పోటీలల వైపు ఎలా వచ్చిందో తెలుసుకుందాం రండి.

**మనసు సమస్య తెలుసుకొని...**

షెన్నిస్ నికరాగ్వా రాజధాని మనగ్వాలో జన్మించింది. ఆమెకు చిన్న వయసు నుంచి అందాల పోటీల్లో పాల్గొనాలని కల కాలేజీలో ఉన్నప్పుడే క్యాంపస్‌లో నిర్వహించిన పలు అందాల పోటీల్లో పాల్గొని కిరీటాలు గెలుచుకుంది. 'సెంట్రల్ అమెరికన్ యూనివర్సటీ'లో మాస్ కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ పూర్తిచేసిన షెన్నిస్. ఈ యూనివర్సిటీలో చదువుకునే సమయంలోనే ఉన్నట్లుండి తీవ్రమైన ఒత్తిడిలోకి వెళ్లపోయేది. దీన్నుంచి బయటపడేందుకు జీవనశైలిలో పలు మార్పులు చేర్పులు చేసుకున్న ఆమె. ఇలాంటి మానసిక వ్యాధులున్న వారిలో అవగాహన కల్పించాలనుకుంది. ఈ ఆలోచనతోనే ఒక ప్రాజెక్ట్‌ని ప్రారభించింది ఈ క్రమంలోనే మానసిక సమస్యలపై ఉన్న మూసధోరణుల్ని బద్దలుకొట్టి ప్రతి ఒక్కరినీ పాటిజిటివి దిశగా నడిపిస్తుంది షెన్నిస్.

**కిరీటాల వేట !** చదువు పూర్తయ్యాక జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించింది షెన్నిస్. అక్కడి ఓ స్థానిక మీడియా సంస్థలో ప్రొడ్యూసర్‌గా, ఎడిటర్‌గా పనిచేసింది. మోడలింగ్‌ను తన ప్రవృత్తిగా మార్చుకుంది. ఈ క్రమంలోనే పలు ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ బ్రాండ్లకు మోడలింగ్ చేసిన ఈ బ్యూటీ.. 2016లో మిస్ 'టీన్ నికరాగ్వా టైటిల్ గెలిచి.. అందాల కిరీటాల వేల ప్రారంభించింది. ఆ మరుసటి ఏడాది టీన్‌మిస్ యూనివర్స్ పోటీల్లో టాప్-10లో నిలిచిన షెన్నిస్. ఆపై మిస్ వరల్డ్ నికరాగ్వా-2020గా అవతరించింది. ఇక ఇదే పోటీల్లో ప్రపంచవేదికపై తన దేశం తరపున పాల్గొన్న ఆమె.. టాప్-40లో చోటుదరిక్కించుకుంది. ఈ ఏడాది జరిగిని ఇస్ నికరాగ్వా. 2023 పోటీల్లో కిరీటం నెగ్గిన ఈ ముద్దుగుమ్మ ఈ అందాల పోటీ వేదికపైన మానసిక ఆరోగ్యంపై అందరిలో అవగాహన పెంచే ప్రయత్నం చేసింది. సమాజ శ్రేయస్సు కోసం ఆమె చూపిన ఈ చొరవే విశ్వవేదికపై పోటీ పడేందుకు మార్గం సుగమనం చేసిదని చెప్పచ్చు.

**ఆ జవాబుకు ఫిదా !** ఇక తాజాగా సెంట్రల్ అమెరికాలో జరిగిన 'విశ్వ సుందరి' పోటీల్లో తన దేశం తరఫున పాల్గొని ఈ ఏడాది కిరీటాన్ని ఎగరేసుకు పోయింది షెన్నిస్. తద్వారా తన దేశానికి తొలి విశ్వసుందరి కిరీటం అందించిన అరుదైన ఘనతను సొంతం చేసుకుందామె. ప్రపంచ వ్యాప్తంగా 90కి పైగా అందాల రాణులు ఈపోటీ నిలవగా.. వారందరినీ వెనక్కి నెట్టి కిరీటం తలపై అలకంరించుకుంది నికర్వా బ్యూటీ. అయితే ఈ విజయంతో తన అందం సౌందర్యమే కాదు ఫైనల్ రౌండ్‌లో తాను చెప్పిన సమాధానం కూడా కీలకంగా మారిందని చెప్పచ్చు. తుది రౌండ్లో న్యాయనిర్ణేతలు అడిగిన 'అవకాశమొస్తే ఏడాది పాటు ఎవరిలా ఉండడానికి ఇష్టపడతారు?' అన్న ప్రశ్నకు తనదైన రీతిలో సమాధానమిచ్చిందీ అందాల భామ. ఏడాది పాటు మరొకరిలా ఉండే అవకాశమొస్తే.. 18వ శతాబ్దానికి చెందిన బ్రిటిష్ తత్వవేత్త మేరీ వోల్‌స్టోన్‌క్రాఫ్ట్‌లా ఉండానలుకుంటా. తను మహిళల హక్కులు, వారి అభ్యున్నతి కోసం పోరాడిన స్త్రీవాది. మూసధోరణులు బద్దలుకొట్టి వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించేలా ఎంతోమంది మహిళలకు అవకాశాలు కల్పించారామె. స్త్రీలు తలచుకుంటే ఎక్కడైనా విధులు నిర్వర్తించగల సమర్థులు అని ఆమె నిరూపించారు. ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో తమదైన ముద్ర వేయగలుగుతున్నారంటే ఆమె చూపిన మార్గం కూడా ఓ కారణమే! అందుకే నేనూ ఆమె బాటలో నడవాలనుకుంటున్నా. మహిళలకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేలా నా వంతుగా కృషి చేయాలనుకుంన్నా.. అంటూ తన సమాధానంతో న్యాయనిర్ణేతల్నే కాదు.. అక్కడున్న వారందరినీ మెప్పించింది షెన్నిస్. తనను తాను బలమైన మహిళగా చెప్పుకునే ఈ ముద్దుగుమ్మకు సూర్యాస్తమయిమన్నా, తన కుటుంబం పెంపుడు జంతులన్నా ప్రాణమట! ఇక చదువుకునే రోజుల్లో వాలీబాల్ బాగా ఆడేదాన్నంటోన్న ఈ చక్కనమ్మ.. ఈ క్రీడలో పలుమార్లు తన జట్టునూ గెలిపించానంటోంది. ❑

# నొప్పులు తగ్గించే చుక్కకూర !



పప్పులో వేసినా, పచ్చడి చేసినా చుక్కకూర రుచి పుల్లపుల్లగా భలే నోరూరిస్తుంది. పోషకలు పుష్కలంగా దొరికే ఆకుకూర ఇది. మరి దీన్ని తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం...

నెలసరి సమయంలో జీర్ణక్రియ మందకొడిగా ఉంటుంది. ఇలాంటప్పుడు చుక్కకూర తినడం మంచిది. ఇందులో ఉండే పీచు అరుగుదల బాగుండేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం, గ్యాస్ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. నెలసరి నొప్పుల నుంచీ ఉపశమనం లభిస్తుంది.

- చుక్కకూరలో ఉండే విటమిన్ సి వ్యాధినిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. తెల్ల రక్తకణాలు వృద్ధి చెందుతాయి. అలానే ఇందులోని విటమిన్ ఏ దృష్టి లోపాలు రాకుండా చూస్తుంది. పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది.
- ఈ ఆకుకూరలో ఉండే ఫెవనాయిడ్లు కొన్ని రకాల క్యాన్సర్ కారకాలను నిరోధిస్తాయి. యాంటీ కాన్సిడెంట్లు శరీరంలోని కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అంతేకాదు. కలెస్ట్రాల్‌ని తగ్గించి, గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తపోటుని తగ్గిస్తాయి. ❑



# తగ్గాలంటే నిలబడాలి

గంటల తరబడి కూర్చోవడం వల్ల శరీరంలో కెలోరీలు పోగవుతాయి. కేవలం నిల్చవడం ద్వారానే వాటిని కరిగించేయొచ్చు. ఎక్కువసేపు నిల బడితే ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. దీంతో గ్లూకోజ్ రక్తంలోనే ఉండి, కణాల ను చేరదు. తద్వారా చెడుకొలె స్టరాల్ తగ్గడంతో పాటు బరువుఅదుపులో ఉంటుందట. ఇంకా.. ఎక్కువ సేపు నిలబడటం దీర్ఘకాలిక వ్యాధులను దరిచేరనీయదు. ఇన్సులిన్ ఉత్పత్తిని మెరుగుపరిచి మెటబాలిజం సరిగా జరిగేలా ప్రోత్సహిస్తుంది. ఈ భంగిమ శరీరం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండేలా చేస్తుందట. ఫలితంగా కెలోరీలు ఎక్కువగా ఖర్చువుతాయట. అంతేకాదు మధుమేహం, గుండెనొప్పి వంటివాటినీ దూరంగా ఉంచుతుందని చెబుతున్నారు. వీలున్నప్పుడల్లా నిల్చోండి మరి. ❑

# గులాబీతో అందం

ఇంట్లో ఉండి అందాన్ని మెరుగుపరుచుకోవడానికి సులువుగా ఉపయోగించుకునే వాటిలో గులాబీలా ఉంటాయి. వాటిని ఎలా వాడుకోవాలి? వాటితో ప్రయోజనాలు ఏంటో తెలుసుకుంది.

- రసాయనాలు వాడని గులాబీ రేకల్ని గుప్పెడు తీసుకోవాలి. వాటిని మెత్తగా నూరి, చెంచా పంచదార, కాస్త తేనె, చెంచా పాలపొడి కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని మృదువుగా రుద్దితే.. మృతకణాలు తొలగిపోయి చర్మం మృదువుగా మారుతుంది.
- కొన్ని రోజూ పూలరేకలు, గుప్పెడు తులసి ఆకుల్ని ఓ పెద్ద చెంబు నీళ్లలో వేసి మరిగించాలి. ఈ నీటితో ముఖం తరచూ కడుక్కుంటే ముఖంపై మెటిమలు తగ్గుతాయి.
- నాలుగైదు గులాబీల పూల రేకలు, పావు కప్పు పెసర సిండి, చెంచా వట్టివేళ్లపొడి, చెంచా పాలు తీసుకుని ముఖానికి పూత వేయాలి. ❑

# అరటికాయ మంచూరియా



**కావలిసినవి :**

అరటికాయలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక తొక్క తీసి, గుజ్జులా చేసుకోవాలి) మైదాపిండి - 4 టేబుల్ స్పేన్లు , కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్, గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్ గోధుమపిండి- 3 టేబుల్ స్పూన్లు, అల్లం - వెల్లుల్లి పేస్ట్-అర టీ స్పూన్ కారం - 1 టి స్పూన్, జీలకర్ర- అర టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు-టేబుల్ స్పూన్ పచ్చిమర్చి -1, కొత్తిమీర తురుము, కరివేపాకు-కొద్ది కొద్దిగా, ఉల్లికాడ ముక్కలు- కొద్దిగా, టొమాటో సాస్- 3 లేదా 4 టేబుల్ స్పూన్లు, చిల్లీసాస్- 2 టీ స్పూన్లు, సోయా సాస్- 1 టీ స్పూన్, నూనె - సరిపడా, ఉప్పు-తగినంత

**తయారీ విధానం :** ముందుగా ఒక బౌల్ తీసుకుని.. అందులో అరటికాయ గుజ్జు, మైదాపిండి, కార్న్‌పౌడర్, గోధుమపిండి, అల్లం-వెల్లుల్లి పేస్ట్, జీకర్రం, కారం వేసి బాగా కలపాలి. మరీ పొడిగా ఉంటే కాస్త నీళ్ల కలపొచ్చు. ఆ మిశ్రమాన్ని చిన్నిచిన్న ఉండలుగా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. తర్వాత మరో కళాయి తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ నూనె వేసుకుని.. ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించుకోవాలి. అందులో చిల్లీసాస్, టొమాటోసాస్, సోయాసాస్, కొత్తిమీర తురుము, కరివేపాకు వేసి కలపాలి. ముందుగా వేయించుకున్న మంచూరియాలను అందులో వేసి నిమిషం పాటు ఉంచాలి. తర్వాత ఒక బౌల్‌లోకి తీసుకుని ఉల్లికాడ ముక్కలతో గార్నిష్ చేసుకుని, సర్వ్ చేసుకోవాలి. ❑

# పవిత్ర మాసం



మన హిందూ సంస్కృతికి మరోపేరు పరమ పవిత్రమైన మాసం. ఈ కార్తీక మాసం. ఇది మహిళల పండుగ, శివ భక్తులు భక్తి శ్రద్ధలతో ఈ మాసంలో శివనామస్మరణతో శివారాధన చేస్తారు. శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు అత్యంత భక్తి భ్రద్ధలతో ఈ మాసంలో పరమ శివుణ్ణి పూజించడం ఆచారం. తెలుగు వారి పండుగ లలో కార్తీక మాసం ఒకటి 'ఓమ్ నమః శివాయ' అన్న శివనామం తో ప్రతీ శివాలయం అధ్యాత్మికతతో, శివరాధనతోనూ నిండిపోతుంది. ఈ మాసంలోనే మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు. శుభ కార్యములు ఏవైనా జరగాలంటే ఈ కార్తీక మాసం మనకు శ్రీకారం అని మహిళలు గ్రహించాలి. పెళ్లిళ్ల ఈ మాసంలోనే అధిక సంఖ్యలో జరుగుతాయి. అన్ని విధాలా మంచిదని కార్తీక శుభ ఫలములు చెబుతున్నాయి. శ్రీ మహాలక్ష్మి దేవిని పూజించిన యెడల ఈ మాసంలో మహిళలకు శుభదా యకం కాలగలదని పురాణాలు చెబుతున్నాయి. అందుకే తెలుగు వారింట ప్రతీ ఇంట్లో స్త్రీలు లక్ష్మి దేవిని భక్తి ప్రపత్తులతో ఆరాధిస్తారు. పూజిస్తారు. ఈ కార్తీక మాసం పవిత్రమైనది. ఈ పూజలు చేస్తే శ్రీలక్ష్మి నివాసం ఉంటుందని మహిళల విశ్వాసం. సకల శుభములు కలగాలంటే కార్తీక మాసంలో శ్రీ లక్ష్మిదేవిని పూజించాలి. మనకు ప్రతి నిత్యం అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించిన తల్లి శ్రీలక్ష్మి దేవి కరుణా కటాక్షములు పొందాలంటే నియమనిష్టలతో అమ్మ వారిని పూజించాలి. ఎక్కడ లక్ష్మిదేవి నివసిస్తుందో అక్కడ సకల సంపదలు సమకూరుతాయి. స్త్రీ సౌభాగ్య వికాసంఈ కార్తీక మాసం అని అందరూ గ్రహించాలి. పసుపు, కుంకుమ లతో ప్రతి నిత్యం కళకళలాడాలి తెలుగింటి వాకిళ్లు, మహిళలు అపర భక్తి శ్రద్ధలతో కొలిచిన వారికి కొంగు బంగారం శ్రీ లక్ష్మిదేవి కరుణా కటాక్షం అదే ఈ కార్తీక మాసం శుభసందేశం. స్కాందపురాణంలో పరమ శివున్ని ఈ మాసంలో పూజిందాలని కార్తీక మాసం శివ నామ స్మరణంతో ముక్తి ప్రదంకావాలని పండితులు కోరుతు న్నారు. అధ్మాత్మిక చింతన పరంగా అనేక పండుగలు ఈ మాసం నుండే ప్రారంభం అవుతాయి. మంగళ గౌరి వ్రతం. శ్రీ వరలక్ష్మి వ్రతం అనం తరం ఈ మాసం లోనే మిగతా పండుగ లు, నోములు చేస్తారు. మహిళలు భక్తి శ్రద్ధలతో చేసుకునే పండుగ మాసం ఈ కార్తీక మాసం అని చెప్పాలి. దీపం యొక్క పరమార్థం కార్తీక మాసంలోనే మనకు ప్రభోదపడు తుంది. కార్తీక దీపాలు నదిలో వదలడం ఈ మాసం ప్రత్యేకత పరమ శివునికి ప్రీతికరం కార్తీకం. ❑

ఆధ్యాత్మికం



బజార్‌ఘాట్ అగ్నిప్రమాదం సందర్భంగా ధైర్యంతో విధులు నిర్వహించిన ఫైర్‌మేన్ బివిఎన్ మూర్తికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఆ శాఖ డిజి నాగిరెడ్డి

## అగ్నిమాపక సిబ్బందికి అభినందనలు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** నాంపల్లిలోని బజార్‌ఘాట్‌లో ఈ నెల 13వ తేదీన జరిగిన భారీ అగ్ని ప్రమాదం సందర్భంగా ధైర్యంగా వ్యవహరించి మం టల్లో చిక్కుకున్న 17 మందిని కాపాడిన అగ్నిమాపక సిబ్బందిని ఆ శాఖ డిజి నాగిరెడ్డి అభినందించారు.

మంగళ వారం బిఆర్‌కె భవన్‌లోని తన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫైర్ సర్వీస్ డిజి నాగిరెడ్డి బజార్‌ఘాట్ అగ్ని ప్రమాదంలో ధైర్యంగా విధులు నిర్వహించిన వారిని సన్మానించి వారికి ప్రశంసాపత్రాలను, మెడల్స్‌ను అందజేశారు. ఇందులో బివిఎన్ మూర్తి అనే ఫైర్‌మేన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందరద్భంగా అగ్నిమాపక సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు.

ప్రమాదాలు జరిగిన సమయంలో ఆపదలో వున్న వారిని ఆదుకోవడంలో ఫైర్ సర్వీస్ విభాగం ఎల్లవేళలా ముందుగా వుండాలని నాగిరెడ్డి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సికిందరాబాద్ డిఎఫ్ఓ మధుసూదన్ రావు, ఏడిఎఫ్ఓ ధనుంజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు డిఎంకె బేషరతు మద్దతు

● హస్తానికి మద్దతు ఇస్తున్నట్లు అధికార ప్రకటన

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తమిళనాడు ముఖ్యమంత్రి ద్రవిడ మున్నేట్ర కజకం (డిఎంకె) అధినేత స్టాలిన్ తెలంగాణ ఎన్నికలపై దృష్టి పెట్టారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ద్రవిడ మున్నేట్ర కజకం (డిఎంకె) మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం తమిళులు పనిచేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ విడుదల చేసిన అధికార ప్రకటనలో కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు స్టాలిన్ రాజకీయవైఖరి ఊహించని షాక్ తగిలించింది. భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫ్రంట్ ఏర్పాటు చేసే విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తోను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలో సమావేశమైనారు. దేశంలో కాంగ్రెస్ బిజెపికి ప్రత్యామ్నాయంగా ప్రాంతీయపార్టీలతో తృతీయ ఫ్రంట్ నిర్మించాలనే సంకల్పంతో ముఖ్య మంత్రి చంద్రశేఖర్‌రావు జాతీయ ప్రాంతీయ పార్టీలతో చర్చలు సమావేశాలు నిర్వహించారు. గవర్నర్లతో పాలనపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమిళనాడు, తెలంగాణ రాష్ట్రప్రభుత్వాలు శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా ఇరురాష్ట్రప్రభుత్వ సంబంధాలు వుండేవి. జాతీయస్థాయిలో బిజెపి వ్యతిరేకపోరాటంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మద్దుతు కూడా కెసిఆర్ ఆ సందర్భంలో కోరినారు. దేశంలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పెదన్నపాత్రలలో ఇండియా కూటమి కట్టారు. డిఎంకె ప్రస్తుతం ఇండియా కూటమిలో భాగస్వామిగా వుంది. భారత రాష్ట్ర సమితి ఇండియా కూటమిలో కానీ, ఎన్‌డిఏ కూటమిలో కానీ లేదు. ఈ క్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తటస్థ వైఖరి అవలంభిస్తారని భావించారు. హైదరాబాద్‌లో దేశం నలుమూల నుంచి వచ్చి ఉపాధి పొందే వారు ఉంటారు. తమిళులు కూడా ఇక్కడ అత్యధికులు స్థిరపడినారు. తెలంగాణలో స్థిరపడిన తమిళ ప్రజలు ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా ఓటు వేయాని ద్రవిడ మున్నేట్ర కజకం అధినేత పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఆయన అధికార ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో తమిళులు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయలని హస్తం పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్న వేళ అధికారం చేజిక్కించుకునేందుకు ఆ పార్టీ ఏ ఒక్క అవకాశాన్ని వదులు కోవడానికి సిద్ధంగా లేదు. ఓవైపు ఏఐసిసి అగ్రనేతలు ప్రచారం చేస్తూ కార్యకర్తలలో ఉత్తేజం నింపుతున్నారు. ఈ క్రమంలోనే సిపిఐ, వైఎస్‌ఆర్‌టిపిలతో పొత్తును కాంగ్రెస్ పెట్టుకుంది. మరోవైపు ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె ఒక అడుగు ముందుకు వేసి కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపింది. స్టాలిన్ సాహసోపేతమైన నిర్ణయం వికటించి బిఆర్‌ఎస్ తెలంగాణలో గెలుపొందితే కృష్ణాజలాల తరలింపు విషయంలో చిక్కులు తప్పవు. తాగునీటి ఇబ్బందులు చెన్నై ఎదర్కొనే అవకాశం వుంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతన్నారు.

## రైతులను ఎందుకు విలన్లుగా చూపిస్తున్నారు?

### పంజాబ్‌ను ప్రశ్నించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 21:** దేశ రాజధాని ఢిల్లీ సహా ఉత్తరభారతంలో యేటా శీతాకాలంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని కట్టడి చేసేలా ఆదేశాలి వ్వలంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పంజాబ్‌లో పంట వ్యర్థాల కాల్చివేతకు సంబంధించి ఆ రాష్ట్రం ఇచ్చిన ఇనవేదికపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. రైతులను ఎందుకు విలన్లుగా చూపిస్తున్నారని పెదవి విరిచింది. ఇక్కడ ఎందుకు ప్రతిసారీ రైతలును విలన్లుగా చూపిస్తున్నారు. ఈ కోర్టులోమేం వాళ్లను విచారించడం లేదు. పంట వ్యర్థాలను కాల్చివేయడానికి రైతులకు పలు కారణాలు ఉండవచ్చు. యంత్రాలతో చేసే పంట వ్యర్థాల ప్రక్రియను మేరే ఎందుకు 100 శాతం ఉచితంగా చేపట్టడంలేదు. ఈ విషయంలో హర్యానా ప్రభుత్వం నుంచి సలహాలు తీసుకోండి. పంట వ్యర్థాలను కాల్చకుండా ఉండేందుకు రైతులకు ఆ ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోంది అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వానికి సూచించింది. దేశ రాజధాని ప్రాంతంలో వాయు కాలుష్య కట్టడికోసం ఢిల్లీ, దాని పొరుగు రాష్ట్రాలు కఠిన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. గత ఆరేళ్లతో పోలిస్తే ఈ నవంబరులో ఢిల్లీ మరింత కాలుష్య నగరంగా మారింది. సమస్య ఏంటో అందరికీ తెలుసు. దాన్ని అరికట్టే బాధ్యత మీదే అని కోర్టు వ్యాఖ్యానించింది. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాల కాల్చివేతల ఘటనపై నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, యూపి ప్రభుత్వాలకు కోర్టు ఆదేశాలిచ్చింది. అనంతరం ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబర్ 5వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా ఢిల్లీ, మేరఠ్ ఆర్‌ఆర్‌టిఎస్ నెట్‌వర్క్‌కు ఢిల్లీ ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యమవడంపై కోర్టు తీవ్రంగా ఆగ్రహించింది. మీరు మా ఉత్తర్వులను పాటించడంలేదు. ఇక మాకు మరో మార్గం లేదు. వారం రోజుల్లోగా ఢిల్లీ ప్రభుత్వం ఆనిధులను చెల్లించాలి. లేదంటే మీ ఆపార్టీ ప్రకటనల కోసం కేటాయించిన నిధుల్లో నుంచి ఆ డబ్బులు బదిలి చేస్తాం అని కోర్టు హెచ్చరించింది.



## చంద్రబాబుకు బెయిలుపై 'సుప్రీం'కు సిఐడి

**విజయవాడ, నవంబరు21, ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఏపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై సిఐడి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్‌మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సిఐడి సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభ కోణం కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. 52 రెండు రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆయనకు హైకోర్టు పూర్తిగా ఆరోగ్య కారణాలపై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఈ నెల28వరకు ఇచ్చింది. ఈ క్రమంలో ఆయనకు సోమవారం ఏపీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ ఇచ్చింది.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సందర్భంలో ఇచ్చిన షరతులు మాత్రం ఈ నెల28 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ నెల 29 తరువాత ఆయన రాజకీయ సమావే శాలు, ర్యాలీల్లో పాల్గొన వచ్చునని తెలిపింది. ఇందుకు చంద్రబాబు అనారోగ్య కారణాలను ఆయన తరపు న్యాయవాదులు లేవనెత్తిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలో హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.

**ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ 23కి వాయిదా**

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకల అభియోగాలు ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ఈనెల 23కి వాయిదా పడింది. రాజధాని రింగ్‌రోడ్డు(ఐఆర్‌ఆర్) కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై సిఐడి తీవ్ర అభియోగాలు చేసింది. దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈకేసులో వాదనలు విన్పించడానికి, కొన్ని డాక్యుమెంట్లు సమర్పించడానికి కొంత వ్యవధి కావాలని సిఐడి న్యాయవాదులు హైకోర్టును అభ్యర్థించారు. దీంతో హైకోర్టు కేసు విచారణను ఈ నెల23కి వాయిదా వేసింది. సిఐడి అభియోగించిన పలుకేసుల్లో నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ విధించింది. అనంతర పరిణామాల్లో ఆయనకు హైకోర్టు షరతులతోకూడిన మధ్యంతర బెయిల్‌ఇచ్చింది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన మాయలేడి

● రోల్డ్‌గోల్డ్ నగలతో తనఖా వ్యాపారులకు టోకరా



తనఖా వ్యాపారులకు టోకరా వేసిన మాయలేడి నుంచి జప్తు చేసిన అసలైన రోల్డ్‌గోల్డ్ నగలు, నగదు.

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** సినీ పక్కీలో బంగారు నగలను తనఖా పెట్టుకుని వడ్డీకి డబ్బులు ఇచ్చే వ్యాపారులను తెలివిగా రోల్డ్ గోల్డ్ నగలతో ఏమార్చి టోకరా వేస్తున్న మాయలేడిని దక్షిణ మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు, సంతోష్‌నగర్ సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సదరు కిలాడి లేడి నుంచి ఐదు లక్షల 80 వేల రూపా యల నగదుతో పాటు వ్యాపారులను ఏమార్చేందుకు వాడిన రోల్డ్ గోల్డ్ నగలను జప్తు చేశారు. వివరాలు ఇలావున్నాయి. పాతబస్తీలోని కాలాపత్తర్‌కు చెందిన రబియా బేగం అలియాస్ రబియా (45) ఓ గృహిణి. అయితే ఇదే సమయంలో బంగారు నగలను తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇచ్చే వ్యాపారు లను తెలివిగా టోకరా వేయడంలో సిద్ధహస్తురాలు. ఈ మహిళ ముందుగా రెండు నుంచి ఐదు తులాల అసలైన బంగారు గొలుసుతో పాతబస్తీలోని ఓ తాకట్టు దుకాణం వద్దకు వెళుతుంది. సాంప్రదాయ ముస్లిం మహిళ తరహాలో వెళ్లి తన అసలైన పేరును దాచి మరో పేరు చెబుతూ తనకు అత్యవసరంగా కొంత డబ్బులు కావాలని కోరుతుంది. బంగారు గొలుసు అసలైనది అవడంతో తాకట్టు దుకాణం యజమాని గొలుసులో సగం విలువ నగదును ఇచ్చేందుకు అంగీకరిస్తాడు. ఇదే సమయంలో ఆ మ హిళ దుకాణం యజమానిని మాటల్లో దించి వడ్డీ ఎంత అని అడుతుంది. దీనికి అతను రెండు రూపాయలు వడ్డీగా చెబుతాడు. అంత తనకు అక్కర్లేదని, రూపాయి న్నర అయితే పరవాలేదని ఈ మాయలేడి అంటుంది. దీనికి దుకాణం యజమాని కుదరదని చెప్పగానే అతనికి ఇచ్చిన అసలైన బంగారు గొలుసును తీసుకుని, తన హ్యాండ్ బ్యాగ్‌లో వేసుకుంటుంది ఈ మహిళ. దీని తరువాత ఐదు నిమిషాలు దుకాణంలోనే వుండి, సరే మీరనట్లుగానే రెండు రూపాయల వడ్డీకి రుణం తీసుకుంటు న్నాను, అని చెబుతూ తన హ్యాండ్ బ్యాగ్‌లో అసలైన బంగారు గొలుసుకు బదులు అలాంటిదే రోల్డ్ గోల్డ్ గొలుసును ఇస్తుంది. ఇంతకు ముందు చూసిన గొలుసే కదా... అని దుకాణం యజమాని ఆ గొలుసును మరోమారు చూడకుండా ఆ మాయలేడి కోరినంత డబ్బు ఇచ్చేస్తాడు. దీని తరువాత ఆ మాయలేడి పత్తా లేకుండా ఉదాయిస్తు ంది. ఇలా నగరంలోని శాలిబండ, చార్మినార్, డబీర్ పురా, చాంద్రాయణగుట్ట, సైఫాబాద్, మైలార్‌దేవుపల్లి, అంబర్‌పేట్, ఎల్‌బి నగర్, ఫలక్‌నుమా పోలీసు స్టేషన్‌లలో ఈ తరహా నేరాలకు పాల్పడింది. తాజాగా సంతోష్ నగర్ పరిధిలో బంగారం తాకట్టు దుకాణం యజమానిని ఇదే విధంగా మోసం చేసి రెండు లక్షల రూపాయలు కా జేసింది. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు రంగంలో దిగి మాయలేడి రబియాను అరెస్టు చేశారు. ఈ మహిళ 2006 నుంచి ఇలాంటి నేరాలు చేస్తోందని తేలింది. తాజాగా చార్మినార్, శాలిబండ, సంతోష్ నగర్‌లలో ఇటువంటి నేరాలకు పాల్పడి వ్యాపారుల నుంచి ఐదు లక్షల 80 వేల రూపాయల నగదు కాజేయగా వాటిని పోలీసులు జప్తు చేశారు. దీంతోపాటు ఆ మహిళ నుంచి రోల్డ్‌గోల్డ్ నగలు, ఒక సెల్‌ఫోన్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నేరగత్తెను తదుపరి విచారణ నిమిత్తం సంతోష్ నగర్ పోలీసులకు అప్పగించారు.

## ఎపి విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష

● హాజరైన ఎపి అధికారులు, ఎన్నికల కారణంగా గైర్హాజరైన తెలంగాణ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 21:** ఏపీ విభజన చట్టంలోని అంశాలు-అమలుపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారంనాడు ఢిల్లీలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం, విద్యా సంస్థల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, 13వ షెడ్యూల్ అనుసరించి ఆస్తుల విభజన తదితర అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ బల్లా నేతృత్వంలో ఏపీ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం చేశారు. విభజన చట్టం స్ఫూర్తిని పరిగణనలోకి తీసుకుని తోడ్పాటు అందివ్వాలని కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు కోరారు. మొత్తం 11 విద్య సంస్థల్లో ఇప్పటి వరకు శాశ్వత క్యాంపస్'లు సమకూర్చుకుని ప్రారంభమైన 6 విద్యా సంస్థలు... మరో 4 విద్యాసంస్థలకు 'తాత్కాలిక క్యాంపస్'లు... ఇంత వరకు మంజూరు కాని వ్యవసాయ విశ్వవిద్యాలయం... కేంద్రం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు తెలిపారు.

మౌలిక వసతుల కల్పనలో 8 అంశాలు పురోగతిపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించింది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పురోగతిలో ఉన్న రెండు అంశాలు... మౌలిక వసుతుల కల్పనలోని 8 అంశాల అమలుకు సంబంధించి, చట్టంలో పేర్కొన్న మేరకు 'పరిశీలించండి' అన్న పదాన్ని కాకుండా విభజన చట్టం స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఉన్నతాధికారులు కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి ఏపీ తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, ప్రేమచంద్రారెడ్డి, ఎస్ఎస్ రావత్ తదితరులు హాజరయ్యారు. ఎన్నికల కారణంగా తెలంగాణ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

## బాలీవుడ్ దర్శక, నిర్మాత ఏక్తాకపూర్‌కు ఎమ్మీ అవార్డు



**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రముఖ బాలీవుడ్ దర్శక, నిర్మాత ఏక్తా కపూర్‌కు ప్రతిష్టాత్మక ఎమ్మీ అవార్డు దక్కింది. ఆర్ట్ అండ్ టీవీ ఇండస్ట్రీలో చేసిన కృషికి గాను ఈ అరుదైన గౌరవం దక్కింది. 51వ అంతర్జాతీయ ఎమ్మీ అవార్డుల వేడుకలో సోమవారం రాత్రి న్యూయార్క్‌లో ఇంటర్నేషనల్ ఎమ్మీ డైరక్టరేట్ అవార్డును అందుకుంది. ఈ అవార్డు అందుకున్న మొట్ట మొదటి భారతీయ మహిళా దర్శకురాలు ఏక్తా కపూర్ కావడం విశేషం. ఫేమస్ రైటర్ దీపక్ చోప్రా చేతుల మీదుగా ఎమ్మీ అవార్డును అందుకుంటూ ఈ గర్వించదగ్గ ఎమ్మీ అవార్డు భారత్ కోసం అంటూ ఎమోషనల్ అయింది. అంతే కాకుండా ఏక్తా తనకు ఈ గుర్తింపు దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తూ నా హృదయంలో ఈ అవార్డుకు ప్రత్యేక స్థానముందని తెలిపింది. ఈ గుర్తింపు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. పర్సనల్ అండ్ వర్క్ లైఫ్‌లో ఇదెంతో కీలకమైన అంశం అని చెప్పారు. ఈ వేదికపై భారత్ దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంతో పాటు, గౌరవంగా ఉందని తెలిపారు. కాగా ఏక్తా కపూర్ టెలివిజన్ పరిశ్రమలో మార్కెట్ లీడర్‌షిప్‌తో పాటు, భారత్ అగ్రశ్రేణి ఎంటర్‌టైన్‌మెంట్‌లో షోస్ నిర్మిస్తున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌తో భారత్ వ్యాప్తంగా ఆడియన్స్‌ను సొంతం చేసుకున్నారు. టెలివిజన్ రంగంలో ఎంతో ఫేమస్ గల ఈ అవార్డును ఆస్కార్ అవార్డుతో పోలుస్తారు. ఇంతటి గొప్ప అవార్డును సాధించిన ఏక్తా కపూర్‌కు బాలీవుడ్, టాలీవుడ్ పరిశ్రమకు చెందిన ప్రముఖల నుండి అభినందనలు అందుతున్నాయి.

## ప్రధాని మోడీ 'చెడు శకునం'!

### అందుకే భారత్ ఓడిపోయింది
### క్రికెట్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు



**జైపూర్, నవంబరు 21:** జలోర్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో మాట్లాడిన రాహుల్‌గాంధీ ప్రధాని నరేంద్రమోడీ ఒక చెడు శకునం' అని అన్నారు. ప్రధాని మోడీ వెళ్లడం వల్లే ఆదివారం ఆస్ట్రేలియాతో జరిగిన 2023 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఓడిపోయిందని విమర్శించారు. ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ 'మన ఆటగాళ్లు దాదాపుగా ప్రపంచకప్ గెలుచుకున్నారు. కానీ చెడు శకునం వారిని ఓడిపోయేలా చేసింది అంటూ దుయ్యబట్టారు. నవంబర్ 25న రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ని అధికారం నుంచి దించాలని బిజెపి, మరోసారి అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పోటాపోటీ ప్రచారాలు నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధానంగా కులగణన హామీని ఇస్తుంటే బిజెపి రాజస్థాన్‌లో మహిళలపై అత్యాచారాలను అడ్డుకుం టామని, కాంగ్రెస్ అవినీతిని బయటపెడతామని ప్రజలను ఆకట్టుకు నేందుకు ప్రయత్నిస్తున్నాయి. డిసెంబర్ 3న ఫలితాలు వెలుబడనున్నాయి.

## రన్‌వే నుంచి అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం!



**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా నౌకాదళానికి చెందిన ఓ భారీ నిఘా విమానం రన్‌వేపైనుంచి అదుపు తప్పి ఏకంగా సముద్రంలోకి దూసు కెళ్లింది. ఈ ఘటన సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో హవాయిలోని మెరైన్ కోర్ బేస్‌లో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని ఆ కోర్ ప్రతినిధి ఓర్లాండో ప్రెజ్ ప్రకటించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కోస్టు గార్డు సిబ్బంది స్పందించడంతోఆ విమానంలోని సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. అక్కడే సముద్రంలో బోటింగ్ చేస్తున్నవారు ఈ విమానం నీటిపై తేలడం చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ విజిబిలిటీ తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా నౌకాదళంలో పి8ఎ పొసెడాన్ విమానం అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నది. ఇది సబ్‌మెరైన్‌లను గాలించి వాటిపై దాడి చేయగలదు. అంతేకాదు భారీగా ఇంటెలిజెన్స్‌ను కూడా ఈ విమానం సేకరించగలదు. టోర్పెడోలు, క్రూజ్ క్షిపణులను కూడా ఇది తీసుకెళ్లగలదు. ప్రమాదం జరిగిన సమయంలో విమానంలో ఎలాంటి ఆయుధాలు ఉన్నాయో వెల్లడించలేదు. ఈ విమానాన్ని నిర్వహించే పెట్రోల్ స్క్వాడ్రన్ కనోహె బే కేంద్రంగా పనిచేస్తుంది. మెరైన్ కోర్ ప్రధాన స్థావరం కూడా హవాయిలోనే ఉంది. ఇక ప్రపంచంలో పి8 విమానాలను ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, నార్వే, భారత్ సైన్యాలు కూడా వాడుతున్నాయి. 2009లో అమెరికాలో ఓ భారీ విమానం హడ్సన్ నది మధ్యలో నీటిపై దిగింది. కానీ, పైలట్ చాకచక్యంగా వ్యవహరించడంతో అప్పట్లో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

# తెలంగాణలో ఆత్మహత్యలు ఎక్కువ

### కర్ణాటక మంత్రి ప్రియాంకఖర్గే

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో నిరుద్యోగిత పెరగడం, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా వుండటంతో రోజురోజుకు పెరుగుతున్న జీవన వ్యయం భరించలేక ఆత్మహత్యలు అనేకం జరుగుతు న్నాయని కర్నాటక రాష్ట్రమంత్రి ప్రియాంకఖర్గే ఆవేదన చెందారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాటాడుతూ కర్ణాటక ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. కోటి 60లక్షల గృహస్తులు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగి స్తుండటంతో వారికి ఉచిత కరెంటు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఒక కోటి 92 కోట్ల మందికి అన్న భాగ్య యోజన లబ్ధి పొందుతున్నారు.

మహిళాశక్తి యోజన కింద రోజుకు ఉచితంగా 60లక్షలమంది ప్రయాణం చేస్తున్నారు. బిఆర్‌ఎస్ కాంగ్రెస్ మధ్య తేడా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రజలడబ్బులతో ప్రజలను అభివృద్ధి పరుస్తుంది. బిఆర్‌ఎస్ ప్రజల డబ్బుతో ఫామ్ హౌజ్ కట్టుకొని సుఖపడుతుందని అన్నారు.

ఇక్కడ ప్రజల సర్కార్ లేదు ఫామ్‌హౌజ్ సర్కార్ వుంది. ఇక్కడ అవినీతి సర్కార్ వుంది కాళేశ్వరం ప్రాజెక్టు అందుకే నాసిరకంగా కట్టడంతో కూలింది. పబ్లిక్ సర్వీసు కమీషన్‌లో అక్రమాలు జరుగుతున్నాయి.

**ఎన్‌ఆర్‌ఐలు కాంగ్రెస్‌కు మద్దతు**

విదేశాలలో వుండే ఎన్‌ఆర్‌ఐలు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారని ఎన్‌ఆర్‌ఐ సెల్ ఇన్‌చార్జి మద్దుల గాల్‌రెడ్డి తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ 32నియోజకవర్గాలలో ఎన్‌ఆర్‌ఐల ప్రభావం వుంటుందని తెలిపారు. గల్ఫ్‌బాధితులు కెసిఆర్ మీద గజ్వేల్‌లో కామారెడ్డిలో నామినేషన్ వేశారు, ఈసారి కాంగ్రెస్ ఇందిరమ్మరాజ్యం తెస్తుంది. 30తేది కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు అందరు పోలింగ్ స్టేషన్ రావాలని కోరారు.




# కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్‌తో తలపడుతున్న కాంగ్రెస్, బిజెపి

## ఉద్రిక్తతల మధ్య జోరుగా ప్రచారం

**కుత్బుల్లాపూర్ - ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం టిఆర్ఎస్, భారతీయ జనతాపార్టీల మధ్య తీవ్ర ఉత్కంఠ, ఉక్రోశాలకు వేదికగా కొనసాగుతోంది. సందులో సడేమియా అన్నట్లు కాంగ్రెస్ మాత్రం తనపని తాను గట్టిగానే చేస్తూ త్రిముఖపోటీకి సిద్ధమైంది. సుమారు ఏడు లక్షల ఓటర్లకు గాలం వేయడంలో ఇప్పటికే రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం పదనిసలకు దారితీస్తూ ఆందోళనలకు శ్రీకారం చుడుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రచారంలో ఒక ప్రవేట్ టివి నిర్వహించిన అభ్యర్థులతో ముఖాముఖి తాజా, మాజీ ఎంఎల్ఎల మధ్య ఘర్శన కార్యకర్తల్లో ఆందోళన చోటు చేసుకునేందుకు దారితీసింది. అయితే గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలు పాలక, ప్రతిపక్షాల మధ్య రాజకీయ రణరంగాన్ని తలపించే విధంగా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికలు మారాయి. గత ఎన్నికల్లో ఐదు లక్షల 16వేల 187ఓట్లు ఉండగా అనూహ్యంగా ఈ ఎన్నికలకు సుమారు లక్షన్నర ఓట్లు పెరిగి ఏకంగా ఏడు లక్షలకు చేరుకుంది. దీనితో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల సామాన్య ఓటరు నాడిపట్టడం కష్టంగా మారింది. 2009 మొట్టమొదటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి పోటీకి దిగి టికెట్ లభించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన కూన శ్రీశైలంగౌడ్ స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. ఇక కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ప్రస్తుత శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ 2014లో తెలుగుదేశం పార్టీ నుండి గెలుపొంది టిఆర్ఎస్‌లో చేరి తిరిగి, 2018లో తెలంగాణ రాష్ట్ర సమితి(టిఆర్ఎస్)నుండి గెలిచి ప్రస్తుతం మూడోసారి బిఆర్ఎస్ పార్టీనుండి బరిలో నిలుచుని హ్యాట్రిక్ దిశగా రంగంలోఉన్నారు. గత ఎన్నికల్లో సుమారు 40వేల ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీనుండి పోటీచేసి ఓటమిపాలైన కూన శ్రీశైలంగౌడ్ ప్రస్తుతం భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా కొలను హనుమంతరెడ్డి పేరును అధిష్టానం ప్రకటించడంతో స్థానికంగా పోటీ రసవత్తరంగా మారింది. ఇప్పటికే ఆయా పార్టీలు తమ బలం, బలగాలతో గెలుపుకోసం సన్నాహాలను ప్రారంభించాయి. గత రెండుపర్యాయాలు గెలిచిన టిఆర్ఎస్‌కు పోటాపోటీగా బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు తమసత్తా చాటేందుకుగాను ఎవరికివారు సన్నాహాలు ముమ్మరం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ మొట్టమెదటి ఎంఎల్ఏగా 2009 ఎన్నికల్లో స్థానికంగా కప్పుసాసర్ గుర్తుపై స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన కూన శ్రీశైలంగౌడ్ 29వేల మెజార్టీతో వివేకానందపై గెలుపొందారు. తిరిగి 2014 తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేసిన కె.పి.వివేకానంద గెలుపొందారు. 2018 ఎన్నికల్లో అధికార తెలంగాణ రాష్ట్రసమితి (టిఆర్ఎస్) నుండి పోటీచేసిన కె.పి.వివేకానంద సుమారు 40 మెజార్టీతో గెలుపొంది ప్రత్యర్థులను మట్టి కరిపించారు. ప్రస్తుత ఎన్నికలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఓటు అనే విధానానికి దగ్గరగా వుండటంతో ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీలనుండి గట్టిపోటీని ఎదుర్కొంటున్నారు. ఇదే తరుణంలో అటు కాంగ్రెస్, ఇటు భారతీయ జనతాపార్టీలు స్థానికంగా గట్టిపట్టు సాధించడంతో గెలుపు, ఓటమిలను కూడా నిర్ధేశించే స్థాయికి చేరటంతో పోటీ మూడు పార్టీలలోనూ సమాంతరంగా మారిందని ఓటర్లు భావిస్తున్నారు.





### త్రిముఖ పోటీ- విపక్షాలకు ధీటుగా తగ్గేదేలేదంటున్న పార్టీలు

కుత్బుల్లాపూర్ అసెంబ్లీ ఎన్నికల పోటీలో ప్రస్తుతం త్రిముఖ పోటీనెలకొంది. దీనికితోడు పలువురు స్వతంత్ర అభ్యర్థులుగా తమసత్తాచాటేందుకు రంగంలోకి దిగుతుండగా వారు సైతం తమ ఉనికిని చాటేందుకు గట్టిగానే యత్నిస్తున్నారు. అయితే కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం విషయానకి వస్తే స్థానికంగా టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గెలుపుపై గట్టిధీమాతోనే ఉన్నాయి. కుత్బుల్లాపూర్ ప్రస్తుత శాసనసభ్యులు కె.పి.వివేకానంద్, భారతీయ జనతాపార్టీ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌తో పాటు కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న కొలను హనుమంతరెడ్డిలు ఎవరికివారు గెలుపుపై ధీమాతో గట్టిప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే సుమారు ఒక లక్ష 80వేల కొత్తఓటర్లు నమోదుకావడంతో కొత్తఓటర్ల ప్రభావం కూడా అభ్యర్థుల గెలుపు, ఓటమిలపై ప్రభావం చూపకపోదని భావిస్తున్నారు.

### సెటిలర్ల ఓట్లపైనే అందరిధీమా..

నగర శివారు జీడిమెట్ల, ఖజీపల్లి, బొంతపల్లి, బాలానగర్‌తదితర పారిశ్రామిక వాడలకు అనుసంధానంగా వున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో సుమారు ఏడు లక్షల ఓటర్లు ఉన్నారు. అయితే స్థానికంగా ఇక్కడ స్థిరపడ్డావారితోపాటు తమతమ స్వంత ఊర్లకు వెళ్లినవారి ఓట్లు పైతం స్థానికంగా అలాగే ఉండటంతో ప్రభావం ఎన్నికలపై ఎన్నికలపై పడేప్రమాదం లేకపోలేదు. ప్రస్తుతం కుత్బుల్లాపూర్ అసెంబ్లీఎన్నికలపై కార్మికుల ప్రభావం కూడా గట్టిగానే ప్రమాదం కూడా లేకపోలేదు. స్థానికంగా సూపర్‌మాక్స్ బ్లేడ్ల కంపెనీ మూతపడి ఒకన్నిర ఏళ్లవుతుంది. కంపెనీ కార్మికులు ప్రతి రాజకీయ పార్టీని వేడుకొని వేడుకొని విసుగుచెంది ప్రస్తుత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోని దిగుతున్నారు. ఒకవేల కార్మికులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి దిగితే వారు మరో వంద నామినేషన్లను దాఖలుచేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఇలాంటి అతివాద ప్రమాదాన్ని నివారించేందుకు రాజకీయ పార్టీలు సరైనవిధంగా స్పందించి వారికి భరోసాఇచ్చి ఎన్నికల్లో పాల్గొనకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇప్పటికే టిఆర్ఎస్ పార్టీనుండి పోటీలో వున్న బిఆర్ఎస్ అభ్యర్థి కె.పి.వివేకానందకు మద్దతుగా రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని ఐడిపిఎల్, షాపూర్‌నగర్ చౌరస్తాలలో రోడ్‌షోలు నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొలను హనుమంతరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపర్చాలంటూ ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కె.ఎం.ప్రతాప్‌లు పర్యటించారు. భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ తన నామినేషన్ చివరిరోజే అత్యంత భారీ జనకార్యకర్తల సమూహంతో తన సత్తా చాటుకున్నారు. ఏదిఏమైనా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో త్రిముఖపోటీ నెలకొని నువ్వానేనా విధంగా తలపడుతుండగా వీరి భవిష్యత్‌ను మార్చడం కోసం ఏడు లక్షల ఓటర్లు ఈ నెల 30 కోసం ఎదురు చూస్తున్నారు.



# సభలు వేర్వేరు..సభికులు మాత్రం ఒక్కరే

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఎన్నికల పోలింగ్ సమీపిస్తుండటంతో పెద్ద ఎత్తున సభలు ఏర్పాటు చేస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్‌కు జాతీయ స్థాయి నాయకులు వస్తున్నారు. బిఆర్ఎస్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్‌రావులు సుడి గాలి పర్యటనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రోజుకు మూడు నుంచి నాలుగు సభలకు హాజరు అవుతున్నారు. కేటిఆర్, హరీష్‌రావులు కూడా నలుగైదు సమావేశాలు, సభలకు హాజరు అవుతున్నారు, బిజెపి, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిలు రోడ్‌షోలు,సభలకు హాజరు అవుతున్నారు. ఏ సభ చూసినా, రోడ్ షోను పరిశీలించిన జనాలకు తక్కువ రావడం లేదు. సభలకు 50 వేల నుంచి లక్ష మంది వరకు హాజరు అవుతున్నారు. రోడ్‌షోలకు 5 నుంచి పది వేల మంది వరకు హాజరు అవుతున్నారు. అన్ని సభలు, రోడ్‌షోలు విజయవంతం అవుతున్నాయి. ఎక్కడ చూసినా జనాలు తండోపతండాలుగా వస్తున్నారు. ఇంతమంది సభలకు ఎలా హాజరు అవుతున్నారన్న అనుమానాలు కలుగుతున్నాయి. కార్యకర్తలు ఉత్సాహంగానే సభలకు హాజరు అవుతున్నా జనసమీకరణకు మాత్రం డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోంది. రోజువారీ కూలీలు, దినసరి వేతన జీవులు, నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రస్తుతం సభలకు హాజరు అవుతున్నారు. రోజువారీ కూలీలకు వెళితే రోజంతా కష్టపడితే 4 వందల నుంచి 6 వందల రూపాయల వరకు కూలీ లభిస్తుంది. అది కూడా వారాంతంలో శనివారంనాడు యజమాని లెక్కపెట్టిఇస్తాడు. అయితే రాజకీయ సభలలో ఇచ్చే మొత్తాలు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. ఒక సభకు హాజరైతే 3 నుంచి 5 వందల రూపాయలు, బిర్యానీ లభిస్తోంది. దీనితో ఒకటికి రెండు, మూడు సభలకు హాజరుకావడానికి అడ్డా కూలీలు కొందరు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 12 గంటల లోపు ఒక సభకు, 2 నుంచి 6 గంటల మధ్య మరో సభకు, వీలైతే సాయంత్రం, రాత్రి సమయంలో రోడ్ షోలకు హాజరు అవుతున్నారు. సభలో హాజరై చప్పట్లు కొడితే చాలు కూలీ ముట్టినట్లే, రెండు సభలకు గాను ఏడు నుంచి 8 వందలు, రోడ్ షోకు మరో రెండు వందలు, రాత్రి ఆలస్యమైతే క్వార్టర్ బాటిల్ లభిస్తోంది. దీనితో అడ్డాకూలీలు రోజంతా బిజీబిజీగా గడుపుతున్నారు. వీరిని తరలించేందుకు వాహనాలు కూడా సిద్ధం చేస్తూ ఉండటంతో వారికి రవాణా ఖర్చులు కూడా మిగిలి పోతున్నాయి. ఒకే కాంట్రాక్టర్ రాజకీయ నాయకులతో గుత్తగా రెండు మూడు మీటింగ్‌కు జనాలను సప్లై చేయడానికి ఒప్పందాలు పెట్టుకుంటున్నాడు. సదరు కాంట్రాక్టర్‌తో టచ్‌లో ఉంటే చాలు అన్నీ ఆయనే చూసుకుంటాడు రాత్రి కాగానే మొత్తం డబ్బు లెక్కపెట్టి ఇచ్చేస్తున్నాడు. సుమారు వారం పది రోజులుగా అడ్డాపై కూలీల దినసరి చర్య ఈ విధంగా గడుస్తోంది. కాయకష్టం చేసి అలసిపోయే ఇబ్బంది లేకుండా డబ్బులు వస్తుండటంతో కూలీలతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా హాజరు అవుతున్నారు. భార్యాభర్తలు, వారి బంధువులు ఉత్సాహంగా ఈ సభలకు హాజరు అవుతున్నారు. మహిళలు కూడా రావడంతో రాజకీయ నాయకులు అడిగినంత సొమ్ము చెల్లిస్తున్నారు. ఒక సభకు వెళ్లిన లారీ అటు తిరిగి ఇటు తిరిగి మరో రాజకీయ సభ ప్రాంగణం వద్ద కనిపిస్తోంది. సభ ముగింపు దశలో ఉండగానే అడ్డా కూలీలు పరుగులు పెడుతూ తమ లారీ వద్దకు చేరుకుంటున్నారు. వెంటనే అక్కడి నుంచి మరో రాజకీయ సభలో హాజరు కావడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. మరోవారం రోజులపాటు పని ఉండటంతో కూలీలు ఆనందంతోఉన్నారు. ఈవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30నుంచి 50వేల మంది కూలీలకు రాజకీయఉపాధి లభిస్తోంది. కడుపునిండా భోజనం లభించడం, రాత్రి కాగానే క్వార్టర్ మద్యం బాటిల్ లభించడంతో కూలీల కుటుంబాలు ఫుల్ ఖుషీగా ఉన్నాయి. ఎన్నికల ప్రచారం పూర్తయ్యేలోగా ఎంతో కొంత వెను కేసుకోవాలన్న తపనతో కూలీలు, కార్మికులు పరుగులు పెడుతున్నారు. ఎక్కువ మంది జనాలు హాజరైతే సభలు విజయవంతం అయి తమకు ప్రజల్లో మైలేజీ వస్తుందని అభ్యర్థులు ఆనందంతో ఉన్నారు. మరోపక్క తాము హాజరైన సభలకు భారీ సంఖ్యలో జనసమీకరణ చేయడంలో అభ్యర్థి ఉత్సాహంగా, క్రమశిక్షణతో మెలిగాడని రాష్ట్ర, జాతీయ నాయకులు అభ్యర్థి భుజం తట్టి ఉత్సాహాన్ని నింపుతున్నారు.

## డబ్బుల కోసం రెండు, మూడు సభలకు హాజరు

# సిద్దిపేట రూటే సెపరేటు!

## తిరుగులేని పట్టు కొనసాగిస్తున్న హరీష్‌రావు

## కాంగ్రెస్, బిజెపి, బిఎస్‌పి మూడు కొత్తముఖాలు యువకులే

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

రాజకీయ చిత్రంలో సిద్దిపేట రూటే సపరేటు. ఎప్పుడైనా ఒకే పార్టీకి కంచుకోటగా నిలుస్తూ ఇతర పార్టీలకు కనీస అవకాశం ఇవ్వకుండా ప్రత్యేకతను చాటుతోంది. నాటి కాంగ్రెస్ నుండి నేటి బిఆర్ఎస్ వరకు అన్ని సిద్దిపేట నియోజకవర్గానికి ప్రత్యేకతలే. కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట తర్వాత 1985 నుండి 15 యేండ్లకు పైగా టిడిపికి కంచుకోటగా మారింది. తర్వాత 2001లో కెసిఆర్ టిఆర్ఎస్‌ను స్థాపించి పార్టీని ప్రకటించడంతో సిద్దిపేట టిఆర్ఎస్ కోటాలో చేరిపోయింది. సిద్దిపేట తెలంగాణ పురిటి గడ్డగా మారి తెలంగాణా సాధన కోసం గత ఉమ్మడి పది జిల్లాలకు దిశానిర్దేశంగా చేసింది. ఈ నేపథ్యంలో ఒకే పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట ఇతర ప్రధాన పార్టీలను ఖంగుతినిపిస్తు వస్తుంది. ఏ ఎన్నికలు జరిగినా ఆయా పార్టీలకు కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చేస్తూ వస్తుంది. టిఆర్ఎస్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు జరిగిన ఎన్నికల్లో సిద్దిపేట ప్రజలు తెలంగాణ వాదానికే పట్టం కడుతూ భారీ మెజార్టీని అందిస్తూ వస్తున్నారు. 2001లో జరిగిన ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్ బరిలోకి దిగగా, టిడిపి నుంచి అప్పటి మార్కెట్ కమిటీ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి వంగ హన్మంతరెడ్డి తలపడ్డారు. ఈ ఎన్నికల్లో కెసిఆర్ 82,632 ఓట్లు సాధించి ప్రత్యర్థుల డిపాజిట్లను నియోజకవర్గంలో మొదటి సారిగా గల్లంతు చేశారు. తిరిగి 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పొత్తులో భాగంగా టిఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్, టిడిపి నుంచి జిల్లా శ్రీనివాస్ బరిలో నిలిచారు. ఈఎన్నికల్లో కెసిఆర్ 74,287 ఓట్లు సాధించి మరో మారు



టిడిపి అభ్యర్థి డిపాజిట్ గల్లంతు చేశారు. 2004 కెసిఆర్ సిద్దిపేట అసెంబ్లీతో పాటు కరీంనగర్ ఎంపిగా పోటీ చేసి రెండు చోట్ల విజయం సాధించడంతో ఆయన సిద్దిపేట అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేయడంతో తిరిగి ఉప ఎన్నిక జరిగింది. అక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నికలో మొదటి సారిగా యువజన సర్వీసులశాఖ మంత్రి హోదాలో తన్నీరు హరీష్‌రావు టిఆర్ఎస్ నుంచి బరిలోకి దిగగా టిడిపి నుంచి అప్పటి మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి చెరుకు ముత్యంరెడ్డి మొదటి సారి బరిలోకి దిగిన హరీష్‌రావుకు గట్టిపోటీ నిచ్చారు. హరీష్‌రావు, ముత్యంరెడ్డిపై మొదటి సారి గెలుపొందారు. అనంతరం 2008, 2009, 2010, 2014, 2018లో జరిగిన ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావు బరిలోకి దిగి తిరుగులేని విజయం సాధిస్తు వచ్చారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సైతం సిద్దిపేట ప్రజలు హరీష్‌రావుకు 93,350 రికార్డు మెజార్టీని అందించారు. 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావు తిరిగి లక్ష 18 వేల పైచిలుకు మెజార్టీ సాధించి ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేశారు. లక్షా50వేల మెజార్టీయేలక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర, దేశ చరిత్రలో మెజార్టీ రికార్డును స్వంతం చేసుకోవడానికి మంత్రి తన్నీరు హరీష్‌రావు గత కొద్ది రోజులుగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. నవంబరు 30 జరగనున్న సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 2, 28, 523 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 1,12934 మంది ఓటర్లు ఉండగా, స్త్రీలు 1, 15 520 మంది ఓటర్లు ఉన్నారు. ఇతరులు 69 మంది ఓటర్లు ఉన్నారు. సర్వీసు ఓటర్లు 107 మంది ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో బిఅర్ఎస్ నుంచి మంత్రి తన్నీరు హరీష్ తిరిగి ఏడో సారి బరిలోకి దిగారు. లక్ష 50 వేల మెజార్టీయే లక్ష్యంగా మంత్రి హరీష్‌రావు దిశా నిర్దేశంలో బిఅర్ఎస్ శ్రేణులు ముందుకు సాగుతున్నారు.

### మూడు కొత్త ముఖాలే

ప్రస్తుతం జరుగుతున్న సాధార ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావు ఏడోసారి బిఅర్ఎస్‌అభ్యర్థిగా బరిలోకి దిగుతుండగా కాంగ్రెస్ పూజల హరికృష్ణ, బిజెపి దూది శ్రీకాంత్‌రెడ్డి, బిఎస్‌పి గాదగోని చక్రధర్‌గౌడ్‌లు మొదటి సారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అభివృద్ధిలో రాష్ట్రాని, దేశానికి ఆదర్శంగా నిలిపిన మంత్రి హరీష్‌రావు 2018 లో వచ్చిన మెజార్టీకి ఏమాత్రం తగ్గకుండా లక్షా50 వేల మెజార్టీని సాధించి తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో రికార్డు సృష్టించాలని అరాట పడుతున్నట్లు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో మెజార్టీ మాత్రం తగ్గకుండా చూసుకోవడానికి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. బిఅర్ఎస్ ధీటుగా ఇటు కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ, బిజెపి అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డిలు తామేమి తక్కువ కాదన్న రీతిలో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. అలాగే బిఎస్‌పి అభ్యర్థి గాదగోని చక్రధర్‌గౌడ్ సైతం ప్రచారానికి పదును పెట్టి ముందుకు సాగుతున్నారు.

# దేవరకద్రలో గెలుపెవరిది?

## పోటీ బీఆర్ఎస్- కాంగ్రెస్ మధ్యేనా!

## ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన హస్తం నేతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో - ప్రభాతవార్త**

ఉమ్మడి మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో దేవరకద్ర 2009లో ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటైంది. ఇప్పటికీ మూడు సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 2009లో ప్రధానంగా టీడీపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉన్నా, కాంగ్రెస్ అభ్యర్థి స్వర్ణసుధాకర్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి సీతాదయాకర్‌రెడ్డి 19036 ఓట్ల మెజార్టీతో గెలు పొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రజారాజ్యంపార్టీ అభ్యర్థిగా జేపీఎన్‌సీఈ రవికుమార్ పోటీ చేసి మూడు, నాలుగో స్థానాల్లో నిలిచారు. ఇదిలా ఉండగా 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీన్ మొత్తం మారింది. తెలంగాణ వాదం బలంగా ఉండడం తో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి బరిలో నిలిచి 66354 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి డోకూరు పవన్ కుమార్‌రెడ్డిపై గెలుపొందారు. 2018లోనూ అభివృద్ధి, సంక్షేమ నినాదంతో ముందుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆల 96,130 ఓట్లతో పొంది కాంగ్రెస్ అభ్యర్థిపై 35248 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. అయితే అనంతరం డోకూరు పవన్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరడం గమనార్హం. 2009 లో 66.68 శాతం ఓట్లు పోలవ్వగా, 2014లో 71.40 శాతం, 2018లో 85.11 శాతం ఓట్లు పోలయ్యాయి. దేవరకద్ర నియోజకవర్గంలో బీసీ వర్గాల ప్రాబల్యం అధికంగా ఉంటుంది. అయినా కూడా మొదటి నుంచి రెడ్డి సామాజిక వర్గాల నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతు న్నారు. మొదటగా 2009లో టీడీపీ అభ్యర్థి సీతా దయకర్‌రెడ్డి గెలువగా 2014, 2018లో ఆల వెంకటేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే మరోసారి గెలిచి తన సత్తా చాటిహ్యాట్రిక్ సాధించేందుకు ముందుకు సాగుతున్నారు.



రాష్ట్రంలోనే అత్యధికంగా చెక్ డ్యాంలు కట్టిన నేతగా ఆలకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. అయితే కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) గత రెండేండ్లుగా నియోజకవర్గంలో యాక్టివ్‌గా ఉంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యకలాపాలు, యువగర్జనలు, నిర్వహిస్తూ మైలేజ్ సంపాదించారు. పార్టీ కార్యక్రమాలతోపాటు, కమిటీలు వేస్తూ క్యాడర్‌ను బలోపేతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా జి మధుసూదన్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో పార్టీలో ముందు నుంచి ఉన్న కొందరు నాయకులు వ్యతిరేఖిస్తున్నారు. దేవరకద్ర నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశించిన వ్యక్తుల్లో బీసీ నేతగా ఎదిగిన కాటం ప్రదీప్ గౌడ్, కొండా ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు. టికెట్ జి మధుసూదన్‌రెడ్డికి కేటాయించడంతో కొండా ప్రశాంత్ రెడ్డి బీజేపీలో చేరి భారతీయ జనతాపార్టీ తరఫున టికెట్ సంపాదిం చారు. కాటం ప్రదీప్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరారు. అసమ్మతిరాగం వినిపిస్తుండడంతో కాంగ్రెస్ గెలుపోటములపై ఏమాత్రం ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సి ఉంది.

### భౌగోళిక అంశాలు..

నియోజక వర్గంలో ప్రజలు అత్యధికంగా వ్యవసాయంపైనే ఆధార పడ్డారు. కోయిల్ సాగర్, సరళాసాగర్, శంకరసముద్రం, ఏనుకుంట రిజర్వాయర్‌తో పాటు పాలమూరు రంగారుడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూత్పూర్ మండలం కర్వెనలో కురుమూర్తిరాయ రిజర్వాయర్ ప్రాజెక్టులు ఉన్నాయి. చిన్నచింత కుంట మండలంలో పేదల తిరుపతిగా భావించే కురుమూర్తి ఆలయం, అడ్డాకుల మండలం కందూరు రామలింగేశ్వర ఆలయం కాశీ కల్పవృక్షాలకు ప్రత్యేకం.

### బలాబలగాలు..



బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి గట్టి పోటీఇచ్చే నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీ మధుసూదన్‌రెడ్డి ఉంటారు. బీజేపీఅభ్యర్థిగా కొండా ప్రశాంత్ రెడ్డి బరిలో ఉండగా తన క్యాడర్‌తో ప్రచారంలో యాక్టివ్‌గా ఉన్నారు. అయితే ప్రధానంగా పోటీ మాత్రం కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ మధ్యనే ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో కాంగ్రెస్‌లో ఉన్న పవన్‌కుమార్ 2018ఎన్నికల్లో పోటీ చేసి రెండో స్థానంలో నిలిచారు. అయితే అనంతరం బీజేపీలో చేరారు. అయితే బీజేపీ నుంచి తాను టికెట్ ఆశించకపోవడంతో ఆ అవకాశం పార్టీలో చేరిన ప్రశాంత్‌రెడ్డికి దక్కింది, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటాపోటీగా ఉన్నా రాష్ట్రం వ్యాప్తంగా కాంగ్రెస్ వేవ్ ఉండడం, బీఆర్ఎస్‌పై కొంత వ్యతిరేఖత ఉండడం ఆలకు కొంత ఇబ్బందిగా మారనున్నాయి. జీఎంఆర్ కూడా ఆలకు పోటీగా ధీటుగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రజల నుంచి అదేస్థాయిలో రెస్పాన్స్ రావడంతో చాలా ధీమాగా ప్రచారం నిర్వహిస్తున్నారు. దేవరకద్ర నియోజక వర్గంలో 8 మండలాలు, రెండు మున్సిపాలిటీలు ఉన్నాయి. దేవకరద్ర, చిన్నచింత కుంట, భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్త కోట, మదనా పురం, కౌకుంట్ల మండలాలు కాగా కొత్తకోట, భూత్పూర్ మున్సి పాలి టీలు, 141 పంచాయితీలు ఉన్నాయి, ఈ నియోజక వర్గంలో 285 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పారదర్శకంగా పోలింగ్‌కు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**మొత్తం ఓటర్లు** 228084
**మహిళలు** 114556
**పురుషులు** 113528

# అభ్యర్థులను వెంటాడుతున్న సోషల్ మీడియా

## తప్పించుకు తిరుగుతున్న నేతలు

**హైదరాబాద్ - ప్రభాతవార్త నెట్‌వర్క్**

ఈసారి ఎన్నికల్లో సోషల్ మీడియా ప్రతినిధులు హంగామా ఎక్కువగా ఉంది. యూట్యూబ్, వెబ్ పేపర్ల నిర్వాహకులు, రిపోర్టర్లు రాజకీయ నేతలను, అభ్యర్థులను వెంటాడుతున్నారు. ప్రకటనలు, ఇతరాత్ర ఖర్చుల కోసం అభ్యర్థుల వద్దకు వెళ్లడంతో సమస్యలు ఎదురౌతున్నాయి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు వార్తలు ఇవ్వడంలో పరిమితులు, నిబంధనలు ఉంటాయి. యూట్యూబ్, వెబ్ పేపర్లకు కొంత స్వేచ్ఛ ఉంటుంది. దీనితో వీరు ఏమైనా రాయగలరు. ఏదైనా చిత్రీకరించి అప్‌లోడ్ చేయగలరు. అభ్యర్థులు కాని, రాజకీయ నాయకులు కాని పట్టించుకోకపోతే వారికి వ్యతిరేకంగా వార్తలు తయారు చేసి వైరల్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నారు. అందుకే చాలా మంది అభ్యర్థులు ముందు సోషల్ మీడియాను వశం చేసుకున్న తరువాతే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను దగ్గరకు రానిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో ఒక అభ్యర్థి డబ్బులు ఇస్తున్నారన్న సమాచారం అందడంతో ఆయన వద్ద సుమారు 250 మంది వెళ్లి కలిసారు. తన రాజకీయ జీవితంలో ఎన్నడూ తారసపడని పేపర్లు, య్యూటూబ్ ఛానల్స్ ప్రతినిధులు కనిపించడంతో ఖంగు తిన్న అభ్యర్థి మరుసటి రోజు రావాలని వారిని వేడుకున్నాడు. రెండవ రోజు వచ్చిన తరువాత ఒక్కొక్కరికి పది నుంచి 20 వేల రూపాయలు చేతిలో పెట్టి సంతృప్తి పరిచాడు. సోషల్ మీడియా ప్రతినిధులు సంతృప్తి చెందకపోతే తమ పరువును బజారుకు ఈడ్చే ప్రమాదం ఉందని వారు భయపడుతున్నారు. ప్రముఖ ఛానల్స్, పత్రికల విషయంలో అభ్యర్థులు నిరాసక్తత చూపుతున్నారు. ఈ రిపోర్టర్లు ఏకపక్ష వార్తలు రాసే పరిస్థితులు ఉండవు. రాసినా వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. యాజమాన్యాలు కూడా ఇలాంటి వార్తలు రాయడానికి సహకరించరు. అయితే కొన్ని పేపర్ల రిపోర్టర్లు ప్రకటనల కోసం అభ్యర్థులను కలుస్తున్నారు. వారితో కొందరు ప్రజాప్రతినిధులు కలిసేందుకు కూడా సుముఖంగా లేరు. నగర శివారులో మంత్రిగా పనిచేస్తూ కోట్లాది రూపాయలు ఆర్జించిన అభ్యర్థి కూడా కనీస స్థాయిలో ప్రకటనలు ఇవ్వడానికి ఇష్టపడటం లేదు, వీరి పరిస్థితి ఇలా ఉంటే సోషల్ మీడియాకు కొంత ప్రోత్సాహకరంగానే ఉంటోంది. పైగా సదరు అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే అప్పటికప్పుడు యూట్యూబ్‌లోను. వెబ్ పేజీలోను అప్‌లోడ్ చేయడం ఆయా నియోజకవర్గాల్లో వైరల్ చేయడంతో అభ్యర్థులు కూడా ఆనందంగానే ఉన్నారు. అయితే సోషల్ మీడియాలో ముప్పు కూడా ఉందని భయపడుతున్నారు. ఫలాన అభ్యర్థికి ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని ఒక దశలో చెప్పిన సోషల్ మీడియా ఏమాత్రం తేడా జరిగినా అంతకంటే వ్యతిరేకంగా ప్రజలు ఛీ కొడుతున్నారని వార్తలు ఇస్తున్నారు. దీనితో అభ్యర్థులు, రాజకీయ నేతలు మింగలేక, కక్కలేక ఇబ్బంది పడుతున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి యూట్యూబ్ ఛానల్స్, వెబ్ పత్రికల సంఖ్య గణనీయంగా పెరిగింది. పైగా వీరి పేర్లు ప్రముఖ ఛానెల్స్‌కు, పత్రికల పేర్లకు దగ్గరంగా ఉంటున్నాయి. దీనితో ప్రముఖ మీడియా సంస్థ వార్త ప్రసారం చేసిందా లేక సోషల్ మీడియానా అన్నది కూడా ప్రజలకు అర్థం కావడం లేదు. మొత్తం మీద ఈసారి సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉంది.

## దక్షిణాఫ్రికా గడ్డపై
# అండర్ 19 వరల్డ్ కప్
### జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ మ్యాచ్‌లు
### శ్రీలంక జట్టుపై సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దు
### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికా గడ్డపై నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. ఈ మ్యాచ్‌లో జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ జరుగనున్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ-20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ శ్రీలంక క్రికెట్ బోర్డుకు షాక్ ఇస్తూ అండర్-19 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిసిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అహ్మదాబాద్‌లో సమావేశమైంది. 2024 అండర్-19 ప్రపంచ కప్ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లుపై ఈ సమావేశంలో చర్చించింది. ఒమన్, యునైటెడ్ ఎమిరేట్ అరబ్‌లో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికా వైపునకు అందరూ మొగ్గు చూపారు. కాగా శ్రీలంక క్రికెట్ బోర్డులో నెలకొన్న విబేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా ఈ నెల 10న లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చిచెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక శ్రీలంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుందని లంక క్రికెట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఓ ప్రకటనలో తెలిపాడు. కాగా సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్ 2023లో నిరాశపరచిన శ్రీలంక, ఇక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో శ్రీలంక జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుండి వైదొలిగాక, కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో శ్రీలంక వెనుకబడింది. పైగా భారత్ చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. మంత్రి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మీ ఏకంగా బోర్డునే రద్దుచేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను కోరాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అండర్ వరల్డ్ కప్ 19 టోర్నీ వేదికను శ్రీలంక నుండి మార్చడమే కాకుండా, క్రికెట్ జట్టుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దని తీర్మానం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## టి20 భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్
### ఆస్ట్రేలియా జట్టు సారథిగా మాథ్యూ వేడ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమిస్తూ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించింది. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా ఇటీవల వరల్డ్ కప్ స్క్వాడ్ నుండి సూర్యకుమార్‌తో పాటు, ప్రిసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్‌ను తీసుకుంది. వరల్డ్ కప్ ట్రోర్నీలో ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు మూడు మ్యాచ్‌ల వరకూ విశ్రాంతినిచ్చింది. డిసెంబరు 3వ తేదీన రాయ్‌పుర్‌లో జరిగే మ్యాచల్‌లో వైస్ కెప్టెన్‌గా అయ్యర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్ మ్యాచ్‌ల్లో భారత్ ఆటగాళ్ల జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివ్ దూబే, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్ ఉన్నట్లు భారత్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అలాగే టీ 20 సిరీస్‌లో పాల్గొనే ఆసిస్ జట్టును కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో 15 మందిని ఎంపిక చేసింది. కెప్టెన్‌గా కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించగా, జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, జంపాలు ఉన్నారు. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, మిచెల్ మార్ష్, కెమెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌కు బోర్డు విశ్రాంతినిచ్చింది. మొత్తంగా ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ వేడ్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినీస్, జాష్ ఇంగ్లీస్, జాసన్ బెరన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, సిన్ అబాట్, తన్వీర్ సంఘా, స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లీస్ ఉన్నారు.





## భారత్ క్రికెటర్ సిరాజ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి ఓదార్పు
### గెలుపు ఓటములు సహజమన్న నిర్మలా సీతారామన్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయిన భారత్ జట్టు ఆటగాళ్లు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ భారత్ ఓటమిని తట్టుకోలేక మ్యాచ్ జరిగిన అహ్మదాబాద్ గ్రౌండ్‌లోనే చిన్న పిల్లాడిలా ఏడ్చాడు. కప్ చేజార్చుకున్న అనంతరం భారత్ జట్టు స్టార్ క్రికెటర్లు తమ ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో సిరాజ్ హైదరాబాద్ చేరుకునే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌కు ధైర్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. మ్యాచ్‌ల్లో గెలుపు ఓటములు సహజమని ఓదార్చారు. టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనపబరిచిన భారత్ జట్టును సీతారామన్ అభినందించారు. కాగా ప్రపంచ కప్ 2023 ఎడిషన్‌లో భారత్‌కు ప్రారంభ ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు. వరల్డ్ క్రికెట్ టోర్నీలో సిరాజ్ ఆడిన 11 మ్యాచ్‌లలో 33.50 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకపై 16 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి వరల్డ్ కప్‌లో తన అత్యుత్త బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలతో కలిసి సమర్థవంతంగా ప్రత్యర్థి జట్లను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ రోజున పరాజయం చెందిన వెంటనే అక్కడే ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం డ్రెసింగ్ రూమ్‌కు వెళ్లి ఆటగాళ్లకు ధైర్యం చెప్పారు.

## వచ్చే నెల 2 నుండి ప్రొ కబడ్డీ మ్యాచ్‌లు
### మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ మరో రెండు వారాల్లో ప్రారంభం కానుంది. ఈ టోర్నీ డిసెంబరు 2 నుండి ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. అహ్మదాబాద్‌లోని అరేనా బై ట్రాన్స్‌స్టాడియాలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రొ కబడ్డీ సీజన్ 10 డిసెంబరు 2 నుండి మొదలై 2024 ఫిబ్రవరి 21 వరకూ కొనసాగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరుగుతాయి. అన్ని జట్లు ఒక్కో నగరంలో 6 రోజుల పాటు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఆ తర్వాత మరో నగరానికి షిఫ్ట్ అవుతాయి. కాగా సీజన్ ప్రారంభం 6 రోజులూ అహ్మదాబాద్‌లో మ్యాచ్ జట్లు తలపడతాయి. తదుపరి బెంగుళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఈ సీజనుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. అయితే ఈ సారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి జరగవు.

రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత ఒక రోజు విశ్రాంతి ఉంటుంది. అదే సమయంలో అన్ని జట్లు ఒక నగరం నుండి మరొక నగరానికి మారతాయి. కబడ్డీ ప్రేమికులు ప్రొ కబడ్డీ మ్యాచ్‌లను ఆయా నగరాల్లోని స్టేడియంలకు వెళ్లి వీక్షించడమే కాకుండా టీవీల్లో ప్రత్యక్షంగా ప్రసారమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాక్ బౌలింగ్ కోచ్‌లుగా ఉమర్, అజ్మల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో బాబర్ అజాం సేన దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు చేపట్టింది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తప్పుకోడం, మరో ఏడు నెలల్లోటీ 20 వరల్డ్ కప్ ఉన్నందున అతడి స్థానంలో తమ దేశానికే చెందిన ఉమర్ గుల్, సయాద్ అజ్మల్‌ను కోచ్‌లుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బౌలింగ్ కోచ్‌ల నియామక వివరాలను ఒక ప్రకటనలో తెలిపింది.

గుల్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌కు, అజ్మల్ స్పిన్ యూనిట్‌కు కోచింగ్ ఇవ్వనున్నాడు. పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. డిసెంబరు తొలి వారంలో షాన్ మసూద్ సారథ్యంలోని పాక్ బృందం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ టూర్ కోసం 18 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. అక్కడ ఒక వామప్ మ్యాచ్‌తో కలిపి పాక్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా ఉమర్ గుల్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్‌కు గుల్ కోచ్‌గా ఉన్నాడు. గుల్ తన 13 ఏండ్ల కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో 427 వికెట్లు పడగొట్టాడు. మాజీ వరల్డ్ నంబర్ బౌలర్ అయిన అజ్మల్ పాక్ తరపున 35 టెస్టులు, 113 వన్డేలు, 64 టీ20లు ఆడాడు. మొత్తంగా 447 వికెట్లు తీశాడు. అజ్మల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుకు కోచ్‌గా సేవలందించాడు.

## చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ పోటీలు మొదలయ్యాయి. జపాన్ ఓపెన్ సూపర్ 500 రెండో రౌండ్‌లో ఓడిన ప్రణయ్ మంగళవారం ప్రారంభమైన ఈ చైనా మాస్టర్స్ ఈవెంట్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.


వచ్చే 2024 ఏప్రిల్ 28 నాటికి టాప్ 16లో చోటు సంపాదించి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని పోరాడుతున్న లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్‌లు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇక ఈ టోర్నమెంట్‌లో వివిధ దేశాలకు చెందిన మొత్తం 64 మంది సింగిల్స్ ప్లేయర్లు తో పాటు, 96 డబుల్స్ జట్లు పోటీ పడుతున్నాయి. భారతదేశం నుండి 5 గురు సింగిల్స్ ప్లేయర్లు, 2 డబుల్ జట్లు ఎంపికయ్యాయి. భారత్ తరపున సింగిల్స్ షట్లర్‌లలో ఆకర్షి కశ్యప్, లక్ష్య సేన్, కిదాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్, ప్రియాంషు రజావత్ ఉన్నారు.

అయితే మహిళ సింగిల్స్‌లో భారత్ నుండి చైనా మాస్టర్స్‌లో పోటీపడుతున్న ఏకైక భారతీయురాలు ఆకర్షి కశ్యప్ కావడం విశేషం. అదేవిధంగా మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, అలాగే మహిళల డబుల్స్‌లో రుతపమ, శ్వేతపర్ణ పాండస్‌లు భారత్ డబుల్స్ జోడీలుగా ఆడనున్నారు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 275.62 పాయింట్లు పెరిగి 65,930.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.35 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ షేరు ఇంట్రాడేలో 14 శాతానికి పైగా పెరిగి రూ.364.40 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 12.48 శాతం పెరిగి రూ.361.35 వద్ద నిలిచింది. రూ.500 కోట్ల సమీకరణకు ఇటీవల కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి స్టాక్ ర్యాలీ అవుతూ వస్తోంది. గత వారం రోజుల్లో కంపెనీ షేరు 27 శాతం పెరిగింది. టైటాన్ కంపెనీ షేరు మంగళవారం సరికొత్త గరిష్టానికి చేరింది. మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌ను అందుకున్న రెండో టాటా గ్రూప్ కంపెనీగా




నిలిచింది. చివరికి ఈ షేరు 1.27 శాతం పెరిగి రూ.3,380 వద్ద ముగిసింది.

## రూపీ చెల్లింపులపై రష్యా కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, నవంబరు 21:** అంతర్జాతీయ విపణిలో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ రూపాయిని నిలపాలని మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ దేశాలతో లోకల్ కరెన్సీ ద్వారా బిజినెస్ చేసేందుకు చకచకా పావులు కదుపుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభన దీనికి మరింత ఆజ్యం పోశాయి. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. అయితే చెల్లింపు సమస్యలు వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు బ్యాంకులు మరియు ఎగుమతి దారుల నుంచి అదనపు ప్రయత్నాలు అవసరమని భావిస్తున్నట్లు చెప్పారు. వోస్ట్రో ట్రేడ్ సెటిల్‌మెంట్ మెకానిజం సరిగా పనిచేయలేదని పేర్కొన్నారు. ఎంసిసిఐ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ సందర్భంగా ఓ ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. పేమెంట్స్ విధానాల్లో ఇబ్బందుల పరిష్కారానికి ఫైన్-ట్యూనింగ్ అవసరమని అంగీకరించారు. బ్యాంకులు కూడా ఇందుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, చెల్లింపు విధానం క్రమబద్ధీకరించబడిన తర్వాత వాణిజ్య వృద్ధి ఊహించిన మేర ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఇ రంగంలో మరింత సహకారం కోసం చూస్తున్నట్లు చెప్పారు. ఇంధనం, రక్షణ, అంతరిక్షం. లాజిస్టిక్స్, విద్య, రైల్వేలు, మరియు ఆతిథ్య రంగాలపై ఆసక్తిని కనబరిచారు. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 49బిలియన్‌డాలర్లకు చేరగా, ఇండియాకు రష్యా నాలుగవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది.



## అనిల్ అంబానీ వ్యాపారాలతో ఎల్ఐసి, ఇపిఎఫ్ఒకు భారీ నష్టం

**ముంబై, నవంబరు 21:** అంబానీ సోదరుల్లో ఒకరైన అనిల్ వ్యాపారాలు ఒకదాని తర్వాత మరొకటి దివాలా తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన మరొక కంపెనీ చేతులు మారుతోంది. దివాలా పరిష్కార ప్రక్రియ కింద ఇది జరిగింది. అనిల్ అంబానీకి చెందిన ఫైనాన్స్ కంపెనీ రిలయన్స్ కేపిటల్. దీనిని హిందుజా గ్రూప్ దివాలా ప్రక్రియలో బిడ్డింగ్ ద్వారా దక్కించుకుంది. దీనికి తాజాగా రిజర్వ్ బ్యాంకు నుంచి అవసరమైన అనుమతి కూడా లభించిన విషయం విదితమే. ఈక్రమంలో రిలయన్స్ కేపిటల్ బోర్డులో హిందుజా గ్రూప్‌కు చెందిన ఐదుగురు ప్రతినిధులను డైరెక్టర్లుగా చేర్చే ప్రణాళికను సెంట్రల్ బ్యాంకు ఆమోదించింది. ఏప్రిల్‌లో జరిగిన రెండో రౌండన వేలంలో రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా గ్రూప్ అత్యధికంగా రూ.9,650 కోట్లకు బిడ్ దాఖలు చేసి విజయవంతమైంది. ఈ లెక్కన దాదాపు రుణదాతలు రూ.10వేల కోట్ల వరకు తిరిగి పొందేందుకు వీలు ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీకి గతంలో రుణాలు ఇచ్చిన బ్యాంకులు మిగిలిన మొత్తాన్ని నష్టపోవాల్సిందే. ఈ జాబితాలో దేశీయ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసితో పాటు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ కూడా ఉన్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే, రిలయన్స్ కేపిటల్‌కు రుణాలు అందించిన బ్యాంకులు, ఇతర రుణదాతలు వారు ఇచ్చిన మొత్తం సొమ్ములో కేవలం 43శాతం మాత్రమే తిరిగి పొందే అవకాశం ఉందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ వద్ద కేవలం రూ.400 కోట్ల నగదు నిల్వలు మాత్రమే ఉన్నాయి. సెప్టెంబరు 2021లో రిలయన్స్ కేపిటల్ తన వాటాదారులకు కంపెనీకి రూ.40 వేల కోట్ల కంటే ఎక్కువ రుణాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడించింది. రూ.23,666 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లను అడ్మినిస్ట్రేటర్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఎల్ఐసి అప్పు రూ.3,400 కోట్లు, ఇపిఎఫ్ఒ అప్పు రూ.2,500 కోట్లుగా ఉన్నాయి. వీటిలో ఎల్ఐసికి రూ.1,460 కోట్లు, ఇపిఎఫ్ఒకు రూ.1,075 కోట్లు తిరిగి రావొచ్చని అంచనా.




## పిఎస్‌యు బ్యాంకులకు ఆర్థిక శాఖ అలెర్ట్

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా, చైనా వంటి అగ్రదేశాల బ్యాంకింగ్ రంగం అతలాకుతలం అయిన వేళ, భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా రాణించింది. అయితే అడపాదడపా సంభవించే కొన్ని అనూహ్య పరిణామాలు, బ్యాంకుల పట్ల సామాన్యులకు ఉన్న నమ్మకం పోయేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే ఒకటి ఇటీవల యూకో బ్యాంకు ద్వారా అనుభవం అయింది. కోల్‌కతా బేస్డ్ యూకో బ్యాంకులో ఇటీవల ఓ భారీ పొరపాటు దొర్లింది. దాదాపు 820 కోట్ల విలువైన తప్పిదమిది. ఐఎంపిఎస్ ద్వారా అనేక మంది ఖాతాదారుల అకౌంట్లకు అనుకోకుండా నగదు జమైంది. వెంటనే స్పందించిన బ్యాంకు యాజమాన్యం ఎఫ్ఐఆర్ దాఖలు చేసి రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. దీనితో పాటు సిబిఐ దర్యాప్తును కూడా కోరింది. తప్పుగా జమ అయిన మొత్తంలో దాదాపు 649 కోట్లను బ్యాంకు విజయవంతంగా తిరిగి తెచ్చుకోగలిగింది. మిగిలిన 171 కోట్లను రికవరీ చేయాల్సి ఉంది. దీంతో ఐఎంపిఎస్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే నెఫ్ట్ సహా ఇతర లావాదేవీలు సాధారణంగానే పనిచేస్తున్నట్లు ప్రకటించింది. ఇది మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల జరిగి ఉండవచ్చని అందరూ భావిస్తున్నారు.




## ఆమ్‌వే ఇండియాపై ఇడి దాడులు

**ముంబై, నవంబరు 21:** దేశంలో డైరెక్ట్ సెల్లింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది ఆమ్‌వే ఇండియా సంస్థ. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఆమ్‌వేపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది. ఏకంగా రూ.4,050 కోట్ల మనీలాండరింగ్ కేసులో కంపెనీపై హైదరాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు దాఖలైంది. కంపెనీ డైరెక్టర్లపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ప్రస్తుతం ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఆమ్‌వే ఇండియా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను అక్రమంగా ప్రచారం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపిస్తోంది. ఇదొక పిరమిడ్ స్కీమ్ అని విచారణలో తేలింది. దీనిలో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఇడి గుర్తించింది. వివిధ వస్తువుల విక్రయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, దీని కోసం అధిక కమిషన్లను ఎరగా చూపుతున్నారని చాలా ఫిర్యాదులు వచ్చాయి. సభ్యులు పెరిగే కొద్ది పొందే కమిషన్ పెరుగుతుంది. ఈ స్కీమ్ ద్వాఆర ఆమ్‌వే అక్రమంగా రూ.4,050.21 కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. పైగా స్కీమ్ ద్వారా వచ్చిన మొత్తంలో సగానికిపైగా అంటే రూ.2,859 కోట్లను విదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లకు పంచిపెట్టినట్లు ఇడి గుర్తించింది. దీంతో కంపెనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రాడార్ పరిధిలోకి వచ్చింది. దీంతో కంపెనీకి చెందిన రూ.757.77 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ కేసు 2011లోనిదని, దర్యాప్తు అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 25యేళ్ల కిందట భారతదేశంలో కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 2,500 మంది ఉద్యోగులు, 5.5 లక్షల మందికిపైగా పంపిణీదారులను కలిగి ఉంది.




## బైజూస్‌కు ఇడి నోటీసులు!

**ముంబై, నవంబరు 21:** ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ వార్తలను బైజూస్ ఖండించింది. మీడియాలో వస్తున్న కథనాలను తోసిపుచ్చుతున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘనపై ఇడి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఒక కథనం ప్రకారం, 2011 నుంచి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో రూ.28వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఇడి వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడులు రపంలో ఇతర దేశాలకు రూ.9,.754 కోట్లను బైజూస్ తరలించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద ఈ యేడాది ఏప్రిల్‌లో బెంగళూరులోని బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్, బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మూడు ప్రదేశాల్లో సోదాలు జరిగాయి. దీంతో రవీంద్రన్‌కు, థింక్ అండ్ లెర్న్‌కు ఇడి నోటీసులు జారీ కావడం విశేషం. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్‌నాథ్ 2011లో ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రాములను అందించేవారు. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకున్న ఈ యాప్, కొవిడ్ సమయంలో మరింత పాపులర్ అయింది. డిజిటల్ ఆన్‌లైన్ క్లాసులకు అడ్డాగా మారింది. అయితే కొవిడ్ తగ్గుముఖం పట్టిన అనంతరం ఆన్‌లైన్ విద్యకు డిమాండ్ తగ్గడం, భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు, ఆర్థిక కష్టాలు, కోర్టు కేసులు వంటి ఒడుదుడుకులను బైజూస్ ఎదుర్కొంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.